శ్రీరస్తు.

శ్రీమద్వృషాద్ర్యక్షువతంసాత్మయ కరుణాకటాక్ష వీక్షణ సంలబ్ధహృద్యానవద్యపద్యగద్యాత్మక బంధుర ప్రబంధ రచనాధుర్యుండగు శేషనాధార్యవర్య విరచిత

శ్రీమత్పర్వతమాహాత్మ్యము

ఇది

సాధనచతుష్టయసంపత్తిగల ముముక్షువుల కత్యంతోపయుక్తమగునని యెంచి కాంచీమండలములో జేరిన యవళూరుశ్రోత్రియగ్రామనివాసుండును అమ్మనమంచి వంశకలశాంభోధి జైవాతృండును శ్రీవత్సగోత్రుండును ఆపస్తంభ సూత్రుండును సుబ్రహ్మణ్యార్య సుపుత్రుండునునగు.

రామచంద్రయ్యగారు

ధనవినియోగ పూర్వకముగాఁ బ్రేరేపింపఁ
దత్సహాయంబున

చెదలవాడ * సుందరరామశాస్త్రులచే

సరిచూడఁబడి

శారదాంబావిలాస ముద్రాక్షరశాలయందు
ముద్రింపించి ప్రకటింపంబడియె.

చెన్నపట్టణం

విరోధి సం.

శ్రీరస్తు.

ద్వాదశపదశార్దూలవృత్తమాలిక.

శ్రీమచ్ఛంకరభక్తశేఖరుఁడు కాంచీమండలస్థావనీ। నాఁ
మశ్రోత్రియ పూనిఁవాసుఁడు హృదానంద్రైక సాంబ్రాజ్యసు।
త్రాముండమ్మనమంచి వంశజుఁడు సుబ్రహ్మణ్యాధీవర్యాగ।భాఁనం
డాంబుధి రోహిణీప్రియుఁడు శ్రీవత్సషిఁగోత్రోదయుం।డామో
దస్థిరపుణ్యకర్మఁనిరతుండంభోజకుం జేందువా। ణీమందారసు
రద్రుమవిష్ణుపది డిండీరస్ఫురత్సద్యశః। శ్రీమాన్యుం డతిశాంతమా
నసికుఁడౌ శ్రీరామచంద్రాఖ్యుఁడు। ద్దామప్రోజ్వలశాలివాహ
నశకాబ్దంబుల్ ప్రవర్తకాష్టభూ। నామోక్తంబగుసంఖ్యలన్నడువ
నానాగణ్యపుణ్యాప్రద శ్రీమచ్ఛ్రీగిరిసత్పురాణమును ముద్రిం
పించి సంప్రీతితో। భూమిన్ గోవిదులౌ ననంగఁ బ్రచురం
బుఁ జేసెం దత్కావ్యమా। సోమార్కస్థితమై ప్రసిద్ధియగు
తన్ శోభాయమానంబుగన్॥ *

శ్రీ ర స్తు.

ప్రకటన.

శ్రీమదుమారమణ విమలచరణారవింద నిష్యందమకరంద బిందుపాన తుందిలేం దిందిరాయమాన మానసులగు భక్తాగ్రగణ్యులకు ప్రశ్నన నేవిన్నవించునది యెట్టులనిన- శ్రీమదఖండాద్వితీయ నిర్గుణనిర్వికార నిరతిశయాప్రమేయ నిరంజనప్రత్యగభిన్న పూర్ణసత్య జ్ఞానానంత స్వరూప పరమాత్మా రోపితాత్మ శక్తివలన పంచభూతాత్మిక త్రిగుణాన్విత దృష్టప్రపంచంబు సృష్టంబయ్యె- నది- జరాయుజాండజ స్వేదజోద్భిజ్జంబుల నజతుర్విధంబుల బరిణమించె. నవియు - స్థావరములన- జంగమములన- రెండు తెఱంగులం జెలంగె- నందుజంగమప్రపంచంబు- కీటకాద్యనంత జంతుసంతానంబుల నవతరించిసంతాపంబు నొందుచుండ- (దుర్లభో మానుషో దేహః) అను వచనప్రకార మనేకజన్మార్జితాగణ్య పుణ్య పుంజ పరిపాకంబువలన- మానుషశరీరం బలవడు- నద్దానియందనాద్యజ్ఞానవశంబున ననర్గళాపవర్గమార్గంబుగన నేరక కాలక్రమంబునగు లాలచక్రంబువలె- దిరుగు పశుభ్రాతృపుత్రమిత్ర కళత్ర క్షేత్రాద్యపారసంసారపారావారంబు నందగులువడితీరంబుజేరు దారియెఱుంగక తత్పోషణంబుకొఱకు యాచ్ఞా వాణిజ్య సేవకాద్యధమవృత్తులంగీకరించి- యదియె పరమసుఖంబుగా నెంచుచు నంతిమంబున నంతకశాసనంబున ననంతదురంత చింతాసమన్విత- స్వాంతులగుచు కుంభీపాకాసి పత్రదారు యంత్ర మహారౌరవాదినరకంబులనుభవించి క్రిమ్మఱ దండధరానుమతంబున పురాకృత కర్మసహాయంబుచే వసుంధరయందుదయించుచు నుందురు- ఇట్టిచో ననుభవంబులగు బాల్యకౌమారాది దశావిశేషంబులు వాక్రుచ్చనాతరంబె- జీవులకిట్టి జన్మంబులిన్నియుని రౌన్నుటకు బన్నగాధిపునకైన వశంబగునా॥ ఈవిషయమెల్ల ర

యోనుల్లంబులకు నెల్లం బేకగా జన్మంబులకునెల్ల నుత్తమజన్మయగు మానుషజన్మంబెత్తినందుకు స్వోదరపూరణమునకై - యేయేకార్యంబు లాచరింపుచుండినను - (దేహికి - దేహావసానపర్యంతంబు నారాయణచరణారవిందసేవనంబు కర్తవ్యంబు) అను భాగవత వాక్యప్రకారము సత్సహవాసమును - గురుబ్రాహ్మణవిశ్వాసంబును - దేవతాభక్తియు - సర్వకాలంబుల గలిగియుండవలయు - నట్టిభక్తిం జేసి జ్ఞానంబును జ్ఞానమునం బట్టి వైరాగ్యంబును - వైరాగ్యమువలన ముక్తియును లభించును - ఇటుల శ్రమించినవారు పునరావృత్తిరహిత సాయుజ్యసుఖంబు లనుభవించుటకు సందియంబులేదు - కావున నిట్టిజీవన్ముక్తికి ప్రధానసాధనంబగుభక్తి సదా యవలంబించి సమస్త పుణ్యతీర్థావగాహంబును - సమస్తదేవతాదర్శనంబును - భగవద్విలాస లాలితకథాకల్పిత పురాణశ్రవణంబును గావింపవలయు - కాశీ - గయా ప్రయాగావంతి ద్వారక హరిద్వార గోకర్ణ విరూపాక్ష - శ్రీశైలాహోబిల తిరుమల కంచి శ్రీరంగ మధుర రామేశ్వరాది పుణ్యక్షేత్రంబు లక్కడక్కడ లెక్కకుమిక్కుటమై - పెక్కులుగలవు - ఇవన్నియు హరిహరమయంబులై సాక్షాన్మోక్షదాయకంబులై యుండినను - దర్శనమాత్ర విచ్ఛేదనపాపజాలంబును - శ్రీమద్భ్రమరాంబాసమేత మల్లికార్జున విహారానుకూలంబును - నగు శ్రీశైలంబు వీనికన్నిటికన్న మిన్నయైయున్నది - అయినను - నిమ్నోన్నత శైలమధ్యప్రదేశమార్గ సంసర్గంబును - వరాహఖడ్గవ్యాఘ్రభల్లుకాద్యనేక దుష్టమృగావశిష్టంబును - నిర్మానుష్యప్రదేశంబును - చోర సమాకీర్ణంబును నగుటను - సమస్తవస్తు సంభారంబులు - ప్రశస్తంబుగా లభింపమిని - యాత్రార్థులకు నత్యంతకష్టసాధ్యంబై మాఘచైత్రమాసములయందు బరంపరాజరుగుచుండు నుత్సవసమయములందు తక్కక దక్కినకాలంబుల నమ్మంకటి చక్కటికేగుటకు శక్యంబుగాక యున్నదిగాని - యందలిదేవతా తీర్థసందోహంబుల మందముక్తిప్రదాయకంబులై యున్నవి - ఇందుకు ప్రమాణమే తత్పురాణమందు (శ్రీశైలస్య సమం క్షేత్రం నభూతో నభవిష్యతి । శ్రీపర్వతసమం క్షేత్రం

హో స్త్రీహత్యాభ్రూణ తేనరః । బ్రహ్మహత్యాసమంపాపం సంప్రాప్నోతిన సంశయః । కేదారస్యోదకంపీత్వా వారణస్యాం మృత స్తథా । శ్రీశైలే శిఖరందృష్ట్వా పునర్జన్మనవిద్యతే) ఇదిగాక = యునాదికాలంబున శిలాదుండను మహాముని యనేకసంవత్సరంబు లిందుధరునిఁగూర్చి తపంబాచరించిన నతనికి నీశుండు ప్రత్యక్షంబై యతనికోరికప్రకారము పర్వతినందీశ్వరులను పుత్రులనొసంగెనందు నందీశ్వరుం డత్యంతతపంబున నభవు మెప్పించి యమ్మహానీయునకు వాహనంబై ప్రమథగణములలో నొకండుగా నియమింపఁబడియె నతండు తపంబాచరించిన స్థలంబు నందిమండలమనఁ బేర్కొనఁబడియె- బదంపడి పర్వతుండు సహా శివునిగురించి ఘోరతపంబుఁ గావించిన మెచ్చి తత్క్షణంబున ఫాలాక్షుండు ప్రత్యక్షంబై వానియభీష్టప్రకారము కైలాసాది మహాచలసంసర్గంబు నిర్గమించి భర్గుఁడందు పర్వతాగ్రంబున నావిర్భవించె- నట్లుదయించిన లింగంబు పర్వతలింగమనఁ బ్రఖ్యాతినొందె మహాదేవసంయుక్తంబగు నప్పర్వతదర్శనంబుచేసిన మానవులు పునర్జన్మరహితులయ్యెదరు- అట్లు పర్వతునివలన వరంబుకోరబడియె- అనంతరమందు వసుమతియను మునికన్నియ యున్నగంబున విరించినిగురించితపంబుఁ గావించిననతండుసాక్షాత్కరించివరంబులడుగుమనిన నాయమ-వసుమతియను నామంబుపరిహరించిశుభకర నామంబొందుదయచేయుమనిన వల్లెయనివాణీశుండు-శ్రీయను నామంబొసంగియదృశ్యుండయ్యెనది మొదలామె-శ్రీదేవియను పేరఁ బరఁగి పర్వతలింగంబును బూజింపుచుండె నట్టిశ్రీదేవి తపంబునల్పిన స్థలంబుగావున నాశైలంబు శ్రీశైలమనవొప్పె నాసమీపమందుండు పట్టణమందు వసించి ప్రజాపాలనంబుసేయుచున్న చంద్రగుప్త మహారాజువలన నందాలయంబు నిర్మింపఁబడియె - నతనిపుత్రికయగు చంద్రవతియను కన్నియ - ఆలింగమునుగూర్చి తపంబొనరించి ననకరుడనున్న మల్లికాకుసుమసమన్వితంబగు కుండమందు ఖండేందుధరుడు ప్రసన్నుఁడై- మల్లికాస్రజంబులు తలయందుధరించిన నప్పటినుండి మల్లికార్జునుడను నామంబీశునకు బ్రసిద్ధంబయ్యె- న త్తీర్థంబులు

ల్పికాఖండమునందొప్పు- నీవృత్తాంత మీస్థలపురాణమందు బరిశీలించిన స
విస్తారంబుగ దెలియసగు- మఱియు- శ్రీశైలాది శేషాచలపర్యంతము- అ
చ్చటచ్చట ననేకతీర్థములు పార్థివములు కలిగియున్నియు- సాక్షాచ్ఛి
వమయములై పుణ్యప్రదములై యున్నవి. దీనికి దక్షిణద్వారము పినాకి
నీనదీతీర సిద్ధవటమనియు- పశ్చిమద్వార తుంగభద్రానదీతీరాలపూర
మనియు- ఉత్తరద్వారము కృష్ణానదీతీరైలేశ్వరమనియు- ప్రాగ్ద్వారము గుం
డికానదీతీర త్రిపురాంతకమనియు- పురాణప్రసిద్ధమై యున్నది. శ్రీశైల
ప్రదక్షిణము చేయ సమకట్టు పుణ్యాత్ములు యీచతుర్ద్వారముద్రిత
మధ్యక్షేత్రముల సందర్శింపుచు తీర్థంబులగ్రోలుచు- దిరుగవలసినట్లు
ప్రదక్షిణాధ్యాయమునందు జెప్పంబడినది- నింతవిస్తీర్ణముగలిగిన మ
హాస్థలంబెందును గానము॥ ఇందుకు బురాణమందు- (త్రింశద్యోజనవి
స్తీర్ణం త్రింశద్యోజనమాయతం। పర్వతంయోజనోత్సేధం విద్ధిసర్వత్ర
పార్వతి। శతకోటిసహస్రైస్తు లింగైస్సర్వత్రశోభితం। శతకోటిసహ
స్రైశ్చ దేవరూపైర్విరాజితం। అనేకదిశసంకీర్ణం నదీకోటిసమాకు
లం। చతుర్ద్వారసమాయుక్తం సర్వోపధవిరాజితం। దివ్యౌషధైశ్చ
వైషఘ్యైదనేకైఃపరిశోభితం। నానాస్వర్ణశిలాభిశ్చ జ్వలంతీభిర్విచిత్ర
తం) అని యిటులలోకప్రసిద్ధమై సద్యోముక్తి ఫలకారణంబై యున్న
యీక్షేత్రమును సందర్శింపవచ్చి- ఇక్ష్వాకు- శ్రీరామ- ధర్మరాజ-వి
క్రమార్కాది మహారాజులు- ఆయాయుగంబులయందు వారివారికిదో
చినపగిది గోపురప్రాకారాదికంబులు నిర్మింపించిరి- ఇటీవల- అనవే
మారెడ్డిగారు- తదాలయప్రాకారాదులపై బంగారుసీరుపోయించిరి-పి
దపకృష్ణదేవరాయులు- గోనబుద్ధారెడ్డి- అక్కన్నమాదన్నగార్లవల్ల
కొన్నికొన్ని పనులుచేయించబడియె- చందులాలాగారు సోపానములు
సహా కట్టించిరి- ముందొకసారి యిందుధనమున్నది గ్రహింపవలయును
అని తుకరాసచివుడను నొకదుర్మార్గుడు తనపరివారయుతముగా వ
చ్చి ఆలయములో త్రవ్వింపుచుండిన నందుదపంబుచేయుచుండు నొకకవి
గ్రోడి- విషమాక్షరప్రయోగముచేసి (మునుపొకకేల రావణుడు మో

దమునం రజతాద్రిహేమాద్రి వంశ। తనె హారుడప్పుడే తనపదంబునదాన్రి ముదంబుదంచెగా । ధనమయగారి తుకర్నసచివాయాల శ్రీగిరి గద్దపాలక్! గనబుద్ధివిప్ర సర్వమును గైకొనదీకివుదాతడోపడే॥) అనుపద్యము చెప్పినవాడు మడసెనట- తక్కినవారు భయపడపారిరట- ఇప్పటికి సుమారు 30 సంవత్సరములక్రిందట- అరబ్బీలువచ్చి యచ్చట ద్రవ్యమున్నది చేకొనవలయునని కొన్నికొన్నిస్థలములకు చెరుపుకలుగజేసిరిగాని తన్మహాత్మ్యమువలన వారియభిమతము నెరవేరదయ్యె- ఇమ్మహాస్థలమునకు ధర్మాధికారము శ్రీమచ్ఛంకరాచార్యస్వామివారిదై యున్నది - ఆకూడ వుత్సవాదికార్యములుజరుపుటకుగాను వారివల్ల గొందఱుకంట్రాక్టుపొంది స్వార్జితముచేయుటయేగానియక్కడజరుగులోపాలోపములు బాగుపాచరైరి- ఇప్పడాయధికారము - శ్రీమదచ్యుతస్వామివారుపొంది యక్కడఁ వచ్చుద్రవ్యములో కొద్దిగా పనులుచేయించుచున్నారు। ఇట్టి పురాతనపుణ్యస్థల మహిమలు పార్వతీదేవికి బరమేశ్వరుడుచెప్పెనంత సనత్కుమారుండనుమునివిని వేదవ్యాసుల కుపదేశించె నమ్మహానీయుండష్టాదశపురాణములు రచించుచు దీనినిసహారచియించిరి ఇది స్కాందపురాణాంతర్గతమై శ్రీశైలఖండమని పేర్కొనబడి అరువదినాలుగధ్యాయములుకలదైయున్నది- ఇట్టివేదవ్యాసప్రోక్తమై- పఠనశ్రవణమాత్ర నిశ్శ్రేయసప్రాప్తిహేతువైయున్న ప్రబంధంబు- ముద్రాక్షరాంకితము కాకుండుటంబట్టి. యెల్లరకువెల్లడికాదయ్యె. ఇదివారికి లభించినదికాదు. ఈపర్వతప్రాంత గ్రామములయందు. కొన్నిచోట్ల తాళపత్రలిఖితమై బహుగోప్యముగానుంచబడినదిగాని. అంతటను లేదు. అట్టి గ్రంథము నేనొకట్టియార్జించి లేఖకప్రమాదాది దోషంబులులేకుండ బరిష్కరింపించి ముద్రింపించుచున్నాడను. అచ్చుముగియుటతోడనే ప్రచురింపఁబడును. దానిని యథాయుక్తముగా బరిశీలించి పఠన గావించిన దన్మహిమలు గరతలామలకముగాగలవు. ఇదిముద్రింపించుటకుగాను నావల్ల వ్యయపడిన ద్రవ్యమునకు సరిపడేక్రయముతోడే యివ్వబడునుగానవలయువారలు కార్యమూలముగా నాకువ్రాసి తెప్పించుకొనవలయును.

ఇదిగాక మాఖకృష్ణచతుర్దశీశివరాత్రికి తత్సేవాపరతంత్రులై వచ్చుబ్రాహ్మణాదిజనంబులు పోవునప్పుడు వచ్చునప్పుడు మార్గమధ్య

మందుద్రవ్యలోపముచేతఁ బ్రాహ్మణలోపముచేతఁ ద్రికరణలోపముచేత బధాయాసముచేతనన్నపానాదికములకుమిక్కిలికష్టించుచున్నందున నట్టిస్థళమందుతీర్థికసౌఖ్యముకొరకు నేనారోజులలో సత్రమొకటియేర్పరిచిండి అన్నపానములు చక్కగాజరిపించునటుల గొంతయేర్పాటుచేసియుంటిని-యీశ్వరకృపవల్ల నారంభించినదిమొదలింతపర్యంతమది నిర్విఘ్నముగా నెరవేరుచున్నది.అయినను-యిమ్మహత్కార్యము బహుకాలముజరుగునటుల జేయుటకును-స్వామియాలయమందుఁ బ్రస్తుతము నష్టపడినపనినికొంతవరకుబాగుపరచుటకును-నాకుసంకల్పముకలిగియుండినను స్వల్పజీవస్థుఁడను బహుకుటుంబీకుఁడను-అయినందున దగినద్రవ్యోపపత్తి లేకయున్నది- కాబట్టి యీపత్రికను చిత్తగించిన సత్పురుషులందరు పుణ్యసాధకమైన యీకార్యమును శిరసావహించివారివారికి నీశ్వరప్రేరణయయినమట్టుకు మానసోత్సాహముగా సహాయముచేసి యీయ ఫలమును బొందవలయునని ప్రార్థించెదను.

ఈస్థళమందు త్రికరణశుద్ధిగా యాచించద్విజభోజనముజేసిన నా ఫలమనంతమై యుంచున్నది. సందియములేదు॥ పురాణమందు॥

(వటబీజవదుత్కృష్ట మనంతఫలదాయకం। ప్రయాగేభోజయేద్యస్తు లక్షసంఖ్యాద్విజోత్తమాన్। గ్రాసేనైకేనతత్పుణ్యం శ్రీగిరౌలభతేనరః। వారాణస్యాంయదాప్నోతి ద్విలక్షబ్రహ్మభోజనం। గ్రాసేనైకేనదత్తేన శ్రీగిరౌతత్ఫలంలభేత్ । గంగాయాంసప్తలక్షాణాం బ్రాహ్మణానాంచభోజనాత్। యత్ఫలంతదవాప్నోతి శ్రీశైలేగ్రాసమాత్రతః। ప్రయాగేలక్షభోజ్యంస్యాత్సమంకాశ్యాద్విలక్షకం। గయాయాంసప్తలక్షంచ గ్రాసమేకంతుశ్రీగిరౌ । తత్రయస్త్యజేద్దేహం అంత్యజాతిస ర్లోత్తమః। స్మరంచేతసిసర్వేశం భక్త్యాశ్రీమల్లికార్జునం॥)

ఇత్యాదిప్రమాణములు చక్కగాగమనించగోరెదను.

ఇట్లు-తమవిధేయుడు.

అమ్మనమంచి రామచంద్రయ్యా.

కంభంతాలూకా గుమాస్తా.

సమాప్తము.

విషయసూచిక.

ప్రథమాశ్వాసము.

పుటసంఖ్య

గ్రంథప్రశంస. ౩

కవితాప్రశంస. ౪

కృతిపతివర్ణనము. ౫

షష్ఠ్యంతములు. ,,

కథాసంగ్రహము. ౬

సనత్కుమారునియొద్దకు వేదవ్యాసుండువచ్చుట. ౭

వ్యాసుండు సనత్కుమారునిఁ బుణ్యక్షేత్రంబులఁ జెప్పుమని యడుగుట. ౮

శ్రీపర్వతక్షేత్రంబుత్కృష్టమని సనత్కుమారుండు చెప్పుట. ౧౦

ఆశ్వాసాంతము. ౧౩

—(*) ద్వితీయాశ్వాసము. (*)—

శ్రీశైలంబునం గల మాహాత్మ్యంబులఁ జెప్పుట. ౧౪

కైలాసంబున నీశ్వరుండు కొలువుదీరియుండుట. ౧౫

శ్రీనగంబున శివుండు నిల్చుకారణమును పార్వతి యడుగుట. ౧౬

శిలాదమౌని తపంబు చేయుట. ౧౭

శిలాదునకు నీశ్వరుండు ప్రత్యక్షంబగుట. ౧౮

శిలాదుండు భవుని మెప్పించి పర్వతనందీశ్వరులఁ బుత్రులఁ గాఁ బడయుట. ౨౧

నందీశ్వరుండు హరునిఁ గూర్చి తపంబు చేయుట. ,,

ప్రత్యక్షంబైన యీశ్వరుని నందీశ్వరుండు స్తుతించుట. ౨౩

శివుండు నందీశ్వరుని వాహనంబుగాఁ గొనుట. ౨౫

పర్వతుం డత్యుగ్ర తపంబు సల్పుట. ,,

సాక్షాత్కరించిన శంభునిఁ బర్వతుండు స్తుతించుట. ౨౭

మహాదేవుండు పర్వతుని భక్తికి మెచ్చి యతనియం దావిర్భవించుట. ౨౮

హరిబ్రహ్మాదులు పర్వతలింగంబును బరివేష్టించి కొలుచుట. ౩౨

విషయసూచిక.

పుటసంఖ్య.

ఋషీశ్వరులు పర్వతుని శ్లాఘించుట. ౩౩

ఆశ్వాసాంతము. ౩౪

—(*) తృతీయాశ్వాసము. (*)—

పర్వతశిఖరాష్టకతీర్థతన్నామతత్ఫలంబులం దెల్పుట. ౩౬

కార్తికాదిమాసంబునందు శ్రీగిరికిఁ జనిన కలుగుఫలములు. ౩౮

శ్రీశైలతీర్థమాహాత్మ్యంబులు సనత్కుమారుండు కృష్ణద్వైపాయనునకుఁ దెల్పుట. ౪౦

సర్వేశ పుష్కర నదులమహిమ. ౪౩

శ్రీగిరిచతుర్ద్వారనిర్ణయము అందలి దేవతాతీర్థములమహిమము. ౪౬

ఆశ్వాసాంతము. ౪౮

—(*) చతుర్థాశ్వాసము. (*)— ౫౦

చంద్రవతి పర్వతేశ్వరుం బ్రస్తుతించుట. ౫౩

చంద్రవతీకన్య పూఁదోఁట కరుగుట. ౫౬

వసంతఋతువర్ణనము. ,,

చంద్రవతీకన్య సఖులుం దానును శివపూజార్థము పూలుగోయుట. ౫౮

చంద్రవతి తీర్థంబులు దర్శించుచు వానిం బ్రశంసించుట. ౬౦

చంద్రవతి పర్వతలింగంబుఁ బూజించుట. ౬౧

చంద్రవతి పర్వతేశ్వరుని స్తుతించుట. ,,

చంద్రవతి పర్వతేశ్వరుని యెదుట గానముచేయుట. ౬౩

చంద్రవతికిఁ బర్వతేశ్వరుండు బ్రత్యక్షమగుట. ౬౫

చంద్రవతి ప్రార్థనంబునఁ బర్వతేశ్వరుండు మల్లికార్జునలింగ నామంబుఁ దాల్చుట. ౬౬

—(*) పంచమాశ్వాసము. (*)—

శ్రీపర్వతంబునందలి మూడువృక్షంబులమహిమ నభివర్ణించుట. ౬౮

సాధకుండు మోహినియను గజంబునుజూచుట. ౬౯

	పుటసంఖ్య.
సాధకుండు భైరవునిం జూచుట.	౪౦
సాధకుండు తపస్వినిం జూచుట.	,,
సాధకునకు తపస్వి బిలవృత్తాంతంబులం జెప్పుట.	౪౧
క్షత్రవీర వనప్రశంస.	౪౨
ఈశ్వరుని కరవీరుండు స్తుతించుట.	,,
తపస్వి తన్ను చెట్టుగా జేసి పుష్పములుగోయించి పూజగైకొమ్మని కోరుట.	౪౫
తృణబిందు సరోవర ప్రశంస.	,,
శంకరిపట్టణనామప్రశంస.	,,
వృషభ బిలవృత్తాంతము.	౪౮
తాళవృక్షప్రశంస.	౪౯
భాలబిలప్రశంస.	౫౧
ఖేచరబిలప్రశంస.	౫౪
భైరవబిలప్రశంస.	౫౩
—(*) షష్ఠమాశ్వాసము. (*)—	
చేళికాబిలవృత్తాంతము.	౫౯
కదళీవనప్రశంస.	౬౦
ప్రసిద్ధ కదళీవన వృత్తాంతము.	౬౩
పద్మవతీబిలప్రశంస.	౬౫

విషయసూచిక సమాప్తము.

శ్రీ ర స్తు.

శ్రీశైల మల్లికార్జునస్వామినే నమః.

అవిఘ్నమస్తు.

శ్రీ మ త్ప ర్వ త పు రా ణ ము * ప ద్య కా వ్య ము.

శా॥ శ్రీమత్పర్వతరాజరాజ్యపదవీసింహాసనస్థుఁ జగ|ద్ధాత్రీమద్గ్రామణి మల్లికార్జును బహాంగవ్యాప్తి లోకక్రియా| సామర్థ్యుం దుహితాద్రిజాకుచతటీసందీప్తకాశ్మీరసాం|ద్రామోదాన్వితవామభాగు శివు నారాధింతు డెందంబునన్॥ (శా) లాలిత్యంబు ననంతకోటిమదనాలంకార ధిక్కారమై| ప్రాలేయాద్రిజకున్ ముదం బొసఁగఁగాఁ బాలాళి గంగానదీ|ఖేలోత్తుంగతరంగసంగతజలక్రీడాకళాడంబర| శ్రీలన్ జెంది సుఖించు దేవుఁ గొలుతున్ శ్రీపర్వతాధీశ్వరున్॥ (శా) హస్తాలంకృతప న్నగేశ్వరసుధాహారావళీమస్తక| న్యస్తవ్యస్తకిరీటకోటినివహన్యంచత్పదాంభోరుహున్| విస్తారాంబుజసంభవాండనిబహావిభాజనగర్భావహున్|శస్త్రాకారు సమస్తలోకగురు శ్రీశైలేశ్వరున్ గొల్చెదన్॥ (శా) అల్లో నేరెడుపండువోలె నరచే నత్యుగ్రకాకోలమున్| బోల్లాసంబున నిల్పి క్రుక్కఁగాని విస్ఫూర్జత్ప్రతాపంబుతో| ముల్లోకంబుల నేలుచున్న విభునిన్ మస్తేందుచూడామణిన్|దల్లిందండ్రియునై జగంబునకు నుద్యన్మూర్తిఁ గీర్తించెదన్॥ (ఉ) తత్తఱపాటుతో నిరులు దద్దయు నాన్పఁగఁ జాలు కన్నును|వ్వెత్తున వెల్లు మూఁకలకు విందులు పెట్టెడు కన్నుఁ దమ్మియున్| మొత్తమిన త్తలచ్చికిని మున్నగఁ బుట్టిన ముద్దుపట్టి యౌ|నెత్తిలఁ జూచు కన్ను గల యొక్కెడి వేలుపుఁ గొల్తు నిచ్చలున్॥ (మ) శుభవాజుల్ సకిలింపఁ బ్రాఁజదువులై శోభిల్లఁగాఁ జేరి పై|రభసక్రీడఁ బసిండి సింగిణి కళల్ రంజిల్లఁగాఁ గౌస్తుభ. ప్రభల న్మించనచేయు న

దను. (నడచి మీఁదు చూచి) అహో! శరత్కాలపుటెండ ఎంత తీక్ష్ణముగా నున్నది. ఎట్లన, ఇవ్విధమున నానాశోకములచే క్రాఁగుచున్న నాకును కడువేంద్రముగా తెలియ నగుచున్నది. [అని నిష్క్రమించును.

తే. తలఁగి ఘనబంధనంబును దరణి యితఁడు
కన్నెను గ్రహించి పయితులం జెన్నుమీఱి
ఆత్మధామంబు వెండియు నధిగమించి
తేజరిల్లెడుఁ గడు వత్సరాజుపగిది. ౫.

శుద్ధవిష్కంభము ముగిసినది.

తద్భక్తిసం । భావజ్ఞానసుధానుభావరతుఁగా భావింపు మల్లీశ్వరా॥ (మ) శివచారిత్రము బీజ మంకురము నీసేవావివేకంబు స । త్కవితా శ్రేణులు పల్లవంబులు సమాఖ్యావాగ్విశేషముల్ పుష్పముల్ । భవదీయ స్తవముల్ ఫలావలులు తద్భావజ్ఞులే కీరముల్ । భువి మత్కావ్యమహీరుహంబునకు శ్రీభూభృత్సుతాధీశ్వరా॥ (మ) భవదీయ స్తవ మెట్టు లెప్పటుగు మత్ప్రాగల్భ్య మెట్లంచు నే । వివశత్వంబున శంక నొందుదును సంవిద్భక్తి బోధించి యా । త్సవభావంబున శంక మాన్చి మృదులస్ఫారార్థవాగ్వైఖరీ । నవపద్యవ్రజ పుష్పమాలికల నిన్నర్పింతు మల్లీశ్వరా॥ (సీసము) వర్ణింపఁగంటి దుర్వచనమార్గము దాఁటి కమనీయశివకథాకథనమహిమఁ । బ్రణుతింపఁ గంటి దుర్భవమహాభయము గెల్చి శ్రీకంధిశిధరశిఖరమహిమ । గణుతింపఁ గంటి దుష్కలుష పంకము పోవ నంబికాధవు నుపాఖ్యానమహిమ । వినుతింపఁ గంటి వివేకపద్ధతిఁ గాంచి భూధరేశ్వరమూర్తి పుణ్యమహిమఁ । జాల ధన్యుండ నైతి సంశయము లేదు । భక్తిపుంగవు శ్రీగిరిఁ బ్రస్తుతింపఁ । గంటి శ్రీమల్లికార్జునకరుణ నాకు । సంభవించెను జన్మంబు సఫల మయ్యె॥ (క) శివజన్ముఁడ శివగోత్రుఁడ । శివలింగధ్యానపరుఁడ శీలవ్రతుఁడఁ । శివపూజాపరతంత్రుఁడ । శివయోగసుధానుభవుఁడ శేషాహ్వాయుఁడన్॥ (మ) ప్రణుతశ్రీగిరినాథలబ్ధకవితాప్రజ్ఞాకలాభిజ్ఞుఁడన్ । గణభుగ్గ్రంథమతప్రయోగవిలుఠద్గాథార్థవేత్తృక్లస । త్ఫణి

—(*) గ్రంథప్రశంస. (*)—

భాషాయుతభక్తికాదృఢపద్యప్రౌఢసమాసోచిత । ప్రతిపత్తిస్ఫుటశబ్దశాస్త్రనివహప్రావీణ్యపారీణుఁడన్॥ (ఉ) శ్రీగిరినాథు సన్మహిమఁ జెప్ప నశక్యము బ్రహ్మకైన భూ । భాగములోని మానవులు ప్రస్తుతిసేయఁగ నెట్లు నేతురా । సాగరవిభ్రమోన్నతులు చర్చలు చేసినఁ జెప్పనేర్తునే । సాగరమంతె కాక యొక సారి తటాకముఁబోల్పఁ గూడునే॥ (క) లలిత శ్రీగిరిమహిమల । చెలువము లోక

నోర నొకఁడు చెప్పంగలఁడే । యల రెండు వేల జిహ్వలు । గలి
గిన శేషునకు నెన్నఁగఁడు దుర్లభముల్॥ (శా) ముఖ్యార్థోచిత
సూక్తులన్ మెఱయ్యుమీ మోదించి వాణీ సదా। సౌఖ్యశ్రీనిధి మల్లికా
ర్జునగురుస్వామిన్ బ్రశంసించెదన్ । బ్రఖ్యాతోజ్జ్వలమస్తకాగ్రకుట
జప్రోద్యోతితస్వర్నదీ । సఖ్యశ్వేతకళాకలాప శశభృత్సమ్యగ్జటా జూ
టునిన్॥ (వ) అని ప్రబంధకల్పనారంభకలనాయత్తచిత్తుండనై॥ (క)

—(*) కవితాప్రశంస. (*)—

నిగుడునవరసములును ద । ద్విగుణంబగు వర్ణనములు దీపింపఁగఁద।
ద్విగుణాలంకృతులును ద । ద్విగుణములగు నర్థభావవిధములు గలు
గన్॥ (క) తెనుఁగైన నేమి కవితా । జనితాలంకారచిత్రసంగతప
దవ । ర్ణనవచనరచనచతురత।వినయోగ్యంబైన కృతియు విందురు మ
హాత్ములే॥ (మ) దోషయుతంబు నెంతయును దొడ్డది యైనను నిందితం
బు ని । ర్దోషము కొంచెమైన జగదున్నతిఁ బొందుఁ గళంకహీనస।
ద్వేషశశాంకఖండమును విశ్వవిభుండు కిరీటకోటిపై । భూషణలీలఁ దా
ల్చె నలపూర్ణశశాంకు ధరింపఁ గోరునే॥ (క) భూషణలీలల దేశ
వి । భాషలుతత్తత్ప్రదేశభాషణము లగున్ । భూషించు వస్త్రము
ట్లను । భాషితమై సంస్కృతంబు బహుదేశములన్॥ (చ) జనని స
మస్తభాషలకు సంస్కృతభాష ధరాతలంబునన్ । ఘనలలితార్థ
గౌరవవికాసి తెనుంగభిరమ్య మంతకున్ । గనుఁగొనఁ జాతబీజము
నకంటెను గోమలపత్రపుష్పశో । భనవపల్లవాభినవ బాలరసాల
ము సొంపు నింపదే॥ (ఉ) జల్లియు నక్రమంబునపశబ్దము వైరి
పదంబు జడ్డునున్ । బొల్లయు ద్రాబకంటకముఁ బూరకముల్ వి
రసంబు జోలిగా। నల్లిక లల్లు కబ్బములు నాదర ణీయమె వాక్యచాతు
రీ। సల్లలితార్థసృష్టి గల సత్కృతి సేవ్యముఁ బొందు కైవడిన్॥(మ)
సరసాలంకరణోపమానకవితాసంధిక్రియాచాతురీ। భరితప్రౌఢి రచిం
చు సత్కవి జగత్ప్రఖ్యాతి వర్తింపఁగా। గరిమం జేలుచు దుస్సహా

ననిపుణుల్ గర్వింతు రల్పజ్ఞులై । హరి యుండఁగ హరినామభేకతతుల
య్యార్ధిం బ్రలాపింపవే॥ (ఉ) మేదురచాతురీమృదుల మంత్రవిచిత్రకవిత్వ
తత్వస । మ్మోదరసజ్ఞతానురతి మాధుఁ డెఱుంగును ప్రాజ్ఞు డైన
దిక్ప్రమదటియాకులు నెసఁగు మేష మెఱుంగునె యిక్షుఖండికా।స్వా
దరసానుభావమును సారమదేభ మెఱుంగు సంగతిన్॥ (ఉ) వారిజగ
ర్భుఁ బత్ని పదవారిజసన్మధుమాధురీధురీ। స్ఫారకవిత్వతత్వమును బ్రా
జ్ఞుని కైవడిఁ గూళ మెచ్చునే। సారపయోధిరీతి సరసత్వవికస్వరచంద్ర
చంద్రికా । పారమయూఖ రేఖలకుఁ బైకొని యుబ్బునె యూపకూప
ములన్॥ (ఉ) దూషణ మేల చేయ నల ధూర్తుఁల నిష్ఠురవక్రదుర్వచో।
దూషితసజ్జనుల్ వినుఁడు ధూర్తజనికాయము మీకు నాత్మసం।తోషయ
శోవిశేషజగదున్నతహేతువు గాదె ధాత్రిపై। నూసరదీర్ఘికల్ గలు

—(*) కృతిపతివర్ణనము. (*)—

గ నున్నతిఁ బొందవె చారుదీర్ఘికల్॥ (సీ) ఏదేవదేవుని యిచ్చలో వి
హరించు వారిజాసనుఁ డశ్వవాహనుండు । వలగొని యేదేవు వస్త్రం
బు భాండార మింటి కాపుండుదు గింద్రముఖ్యు। లేమహాదేవు మహాత్మ
భూషాలికిఁ బాతాళభువనంబు బహుళపేటి।భాసిల్లు నేదేవతాస్వార్థ
భాముని కనమదుగ్ధాంభోధి యస్త్రశాల । యట్టి దేవుని సర్వేశు నఘు
నివతిరా। లలితశుభమూర్తిఁ గరుణాకళాప్రమూర్తి । శక్రనుతకీర్తి
శ్రీలింగచక్రవర్తిఁ । బర్వతాధీశు మత్కృతిప్రభు నుతింతు॥ (వ) అని
ప్రబంధం బాంధ్రభాషానుబంధంబుగా నారొనర్పం బూనిన శ్రీపర్వ
తపురాణాధీశ్వరునభివర్ణించెద॥

షష్ఠ్యంతములు.

శివునకుఁ బంకజగర్భా। ద్యవధీశున కఖిలదేవతావంద్యునకున్।భవు
నకు హిమగిరిపుత్రీ। ధవునకుఁ గైవల్యరాజ్యచింతామణికిన్॥

శంసితమునిహృదయసరో। హంసమునకు శివున కంధకాసురమదవి।
ధ్వంసునకు శీతభానుక।తంసున కచలాధినాధతనయేశునకున్॥ ౫॥

ఉత్తుంగమతిసమ్మానునకు। మస్తకమాణిక్యకిరణమాలామకుటునకు। న్యస్తా
మరసింధురూపునకు। ప్రస్తుతరణబంధునకును బలమేశునకున్॥ ౩॥

శశాంకాలంకృతఫణికిని। వర్ణాచలకార్ముకునకును వామాంగునకున్।
స్వర్ణాంగనిభాంగునకును। గణాధీశునకు శైలపతిభవనునకున్॥ ౪॥

కంఠగర్వాణమరుద్గణ। పంకేరుహసంభవునకుఁ బ్రఖ్యాతమహా। హుం
కారాహతమద। పంకాహతపతికి శైలపతిభవనునకున్॥ ౫॥

గీర్వాణవినుతపదునకు। పర్వాచీనప్రభాయతాకారునకున్। ఖర్వేత
రచామీకర। పర్వతనిలయునకు శైలపతిభవనునకున్॥ ౬॥

శీలాన్వితభక్తమనో। నాళీకాసనునకు కఠినాళీశునకున్। లాలాసుర
మదహరునకుఁ। బాలితదివిజునకు శైలపతిభవనునకున్॥ ౭॥

కంఠీరవాఖ్యవిక్రమ। కుంఠనునకు కుంభిదైత్యకోపాటోపా। కుంఠప్ర
తాపహరునకుఁ। కంఠేకాళునకుఁ బ్రమథగణపాలునకున్॥ ౮॥

(*) కథాసంగ్రహము. (*)

(వచనము) అంకితంబుగా నాయొనర్పం బూనిన శ్రీశైలమా
హాత్మ్యంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన శిలాదుండను మునీంద్రుండు పు
త్రార్థియై తపంబు చేయుటయు నమ్మునీంద్రుని తపంబునకు మెచ్చి శ్రీ
మహాదేవుండు నందీశ్వరుం శ్రీపర్వతునిం బుత్రులుగా ననుగ్రహింపుట
యును నందీశ్వరుండు తపంబు చేసి పరమేశ్వరుని మెప్పించి ప్రమథాధిప
త్యంబును ఈశ్వరునకు నిజవాహనత్వంబునుం బడయుటయును బర్వ
తమునీంద్రుండును తపంబు చేసి పరమేశ్వరు మెప్పించి ముజ్జగంబులం గల
పుణ్యతీర్థంబులు పుణ్యపర్వతంబులుం దన మీఁద మూర్తిమంతంబులై
యుండను వరంబును సకలదేవతాసహితుండై పరమేశ్వరుండు పర్వత
లింగరూపంబునఁ దన శిరంబున సదాసన్నిహితుండై యుండ వరంబు
ను వేఁడిన నమ్మహాదేవుండు ననుగ్రహింపుటయును వసుమతి యను ము
నిపుత్రి యీ పర్వతంబునఁ దపంబు చేసి శ్రీనామంబు వడసి సీమాలంఘన
వ్రతంబున నందు వాసంబు వడయుటం జేసి శ్రీపర్వతంబను నామంబు

కలుగుటయును చంద్రగుప్తుం డను భూమీశ్వరుండు దనపుత్త్రికైన చం
ద్రావతిం జూచి మోహించిన నతని యంతరంగం బెఱింగి తొలంగి తాను
చంద్రవతీకన్య సఖులుం దానును శ్రీపర్వతంబున కరిగి పర్వతలింగంబును
మల్లికాపుష్పంబులం బూజించి గానవిద్యావిలాసంబున హృదయంబుఁ
గరఁగింప మెచ్చి యమ్మహాదేవుండు వరంబు వేడుమనినఁ దాఁ బూజిం
చిన యర్జునవర్ణంబైన మల్లికాదామంబు పేర మల్లికార్జుననా
మం బవధరింపవలయు నని వరంబు వేడిన నమ్మహాదేవుండును మల్లి
కార్జునలింగనామం బవధరించుటయును శ్రీశైలంబునందుఁ గల గం
గాదితీర్థంబుల మాహాత్మ్యంబులును శక్తిశివలింగస్థానంబుల యందలి
శివలింగపూజాఫలదర్శనమాహాత్మ్యంబును అష్టశిఖరంబుల ప్రశంస
యు శ్రీశైలచతుర్ద్వారంబులం గల శక్తిశివలింగస్థానంబులును అం
దుల తీర్థవిశేషంబులును శ్రీశైలంబున కరుగు మార్గఫలంబులును అం
దుల శివలింగతీర్థమహాత్మ్యంబులును తత్సాధకఫలవిశేషంబులుం జె
ప్పిన ముప్పదిరెండు నధ్యాయంబు లందును పండ్రెండువేలన్నూఱు
గ్రంథంబును సనత్కుమారుండు వేదవ్యాసునకుం జెప్పిన శ్రీపర్వత
మాహాత్మ్యం బాంధ్రభాష నేనొనర్పం బూనిన కథావిధానం బెట్టిదనిన
(మ) పరమస్కాందపురాణసంహితలలోఁ బంచాదశాఖ్యానముల్ । వ
రుసల్ జూచుచు నందు శ్రీగిరిమహాత్మ్యం బైహికాముష్మిక । స్ఫురణా
నందకరంబు భవ్య మనుచున్ బుణ్యప్రబంధంబు నే । విరచింతున్ బద
బంధబంధురకళావిభ్రాజమానాక్షరిన్ ॥ (శా) గంగాతీరపవిత్రసైకత
చమత్కారంబు గాఁ బ్రస్తుతోత్తుంగంబై వటబిల్వపిప్పలతరుచ్ఛాయాప
రిశ్లాఘ్యమై । తంత్రక్రియామంత్రపూతమగు భారద్వాజవాసింప్రపో
త్సంగస్థానమునందు బ్రహ్మసుతుఁడు తాన్సహంబు సంధిల్లఁగన్ ॥ (సీ) త
రుణైన మాలూరతరువాటికాంతార సైకతవేదికాస్థలులయందు । గర
గానదీతటైకాంతభూములయందుఁ జిత్రసింహాసనాసీనుఁడగుచు । సహ
థిప్రశ్లాఘితాలబాహ్యపుణ్యగోష్ఠీవినోదంబు కొనలు సాఁగ । శివపురా

నాగమసింధువీచికలలో లాలితోత్సవలీల నోలలాడి। సకలమునివరశ్రేణికాసహితుఁ డగుచు। మహిమ దీపింప వైధాత్ర యానివరుఁడు। మృదులభాషల సంలోకహృదయుఁ డగుచు। వివిధవేదాంతసూత్రములు విస్తరింప॥ (సీ) తైత్తిరీయశాఖంబు మండూకశాక్లేయసామాయణీయాదిశాఖలందు। వాతాంతపేయంబు వైనేయశౌనకశ్యాపాయనీయాదిశాఖలందు। గోపాలవారాహ కగాణసురాణీయచరకకాత్యాయనశాఖలందు। వైధేయముద్గలవారాసురాణావిశాలీయభాష్కలశాఖలందుఁ। దమపశాఖాదిసూక్తప్రధానపఠనఁ। బరఁగి వేదాంతసూక్తములుపన్యసింప। ఖండనాఖండనోద్దండగరిమమెఱసి। వేదభాష్యంబుఁ జెప్పుచు విధిసుతుండు॥(వ) ఇట్లధివసించిన సనత్కుమారునాశ్రమంబున

—(*) సనత్కుమారునియొద్దకు వేదవ్యాసుండువచ్చుట. (*)—

కుం గృష్ణద్వైపాయనుండు శిష్యపరివృతుండై యేగుదెంచి॥(సీసము) పరిస్తుతాలంకారభసితత్రిపుండ్రముల్ ఫాలభాగంబులఁ బ్రజ్వరిల్ల। రుచిరమంత్రపూతరుద్రాక్షమాలికానివహంబు మేనుల నిండఁదాల్చి। భాస్వజ్జటాజూటపటలీభరంబు లయ్యవటుస్థలంబుల నత్తమిల్లఁ। గటితటంబుల నీరుకావిదోవతు లూన్చి సజ్జలశివలింగసమితిఁ దాల్చి। ముదముఁ దేజంబు మెఱయంగ మునిజనంబు। లుభయపార్శ్వంబులనువిశేషోక్తులందు। జీవపరమాత్మతైక్యకసిద్ధమైన। తత్త్వమస్యాదిసూక్తలందఱు పఠించి॥ (ఉ) కిన్నరకామినీసురతకేళిపరిశ్రమవారిఁ దోఁగి యుత్పన్నతమల్లికావకుళయూధవధూజనమంజరీవ్రజా। భిన్నకుచంబు లంటి మునిబృందము మీఁద సుమాళి మెప్పఁగాఁ। గ్రొన్ననవిల్తు సేనకెఱఁగోలుగ నేగె సమీర మింపుగన్॥(వ) అంతటఁ గిటికరటిఘటాకఠోరఘీంకారనాదంబులును వాతప్రమీదాత్యూహనిష్ఠురపటిష్ఠధ్వానకోలాహలంబులును ఘూర్ణ్వాఘూటనిర్ఘాటకహాకహారావకలకలంబులును భల్లూకనివహఘోరఘుర్గోపఘుమఘుమధ్వానంబులును బుంస్కోకిలవ్యూహముల కంఠకాకుహారకుహూంకారంబులును ఘూర్ణిలుచు దిక్కులదుంగంబు

లఁ బ్రతిధ్వానంబులీన నానాద్రుమలతా కీర్ణంబులైన దివ్యాటవి నేతెంచె నంత॥ (శా) శాకోటార్జునమాతులుంగఫలినీజంబీరజంబూవనీ। మాకందారుకదంబనింబకదళీ మల్లీమతల్లీలతా। నేకానోకహపల్లవాంకురతలోన్మీలత్ప్రసూనోద్గమా। నీకశ్రీకశిలాటుకోతరుఫలోన్నిద్రాటవిం జూచుచున్॥ (క) కలకంఠకంఠకందళ। కలహంసకకలభఖడ్గకారండమహా। కలవింకకంకకాసర। కలరవములకలకలంబుగలకానమున్॥ (క) మల్లిమతల్లీసుమనో। వల్లీ వేల్లితకుడుంగవగోచరగహ్వ। ద్ఝిల్లీరవయుతపక్షిణ। పల్లీవాచంయమేంద్ర భవ్యస్థలులన్॥ (వ) కనుంగొనుచు నేతేరమందట॥ (మ) కనియెన్ వ్యాసుఁడు వాగ్విలాసుఁడు సమగ్రప్రీతి మందాకినిన్। ఘనపాఠీనధునీలుఠత్కమఠనక్రాసక్తినిన్ నిత్యాభో। లన దేవేంద్రపురాంగనాకుచతటాలంకారకస్తూరిచం। దనలుంటాకినిం జక్రవాకిని విశుద్ధవ్యాసయశశ్శ్లోకినిన్॥ (క) మందాకినీతటీన్యర। విందవికాసప్రసూనవిహరణమరుదానందరసకందళితక। మఠాదిప్రభురాజు సౌఖ్యమతి నేతెంచెన్॥ (వ) అట్లేగుదెంచి యమ్మందాకినీ జలంబులఁ గృతస్నానుండై కృష్ణద్వైపాయనుండు నిజశిష్యపరివృతుండై యేగుదెంచిన సనత్కుమారుండును బ్రత్యుత్థానంబుఁ జేసి యుచితాసనంబున నాసీనుం గావించి యర్ఘ్యపాద్యాదివిధులొనరించి యతిథిసత్కారంబులన్ బరితృప్తుం జేసి కొంతప్రొద్దు సముచితాలాపసుఖాంభోధి వీచీ నిమగ్నసంతోషాయత్త చిత్తులై యుండ నాగమనప్రయోజనం బ

—(*) వ్యాసుండు సనత్కుమారునిఁ బుణ్యక్షేత్రంబులఁ దెల్పుమని యడుగుట (*)—

డిగిన బ్రహ్మపుత్రుసనకుఁ బరాశరతనూభవుం డిట్లనియె॥ (సీ) ప్రవహించె నెచ్చోట బాలనవుత్రేశ శేఖరుండమరేంద్ర సేవితుండు। సంధిల్లు నెచ్చోట సార్వకాలంబును భూలోకమునఁ గల్గు పుణ్యనదులు। దానతపఃకర్మధర్మంబు లెచ్చోట విపులపుణ్యంబులావిర్భవించుఁ। జరియింతు రెచ్చోట సాన్నిధ్యులై హరి బ్రహ్మాది దేవతాప్రముఖులెల్ల। ననఘమౌ లోకముల కె

కుఱుచైనపుణ్య వసుధ నెయ్యాగి తెలియంగ వలయునాకుఁ| బుణ్యకథలె
ల్లి నెఱిఁగిన ప్రౌఢవివు| ఆనతీవలె నాకుసంయమివరేణ్యా॥ అనవుడు॥ (క)
నీవడిగినయీ సుకథనము| శైవాగమ వేదశాస్త్రసమ్మతము జగ| త్పావన
కరమగుశుభమును| గావించునుభోగ మోక్షకారణ మనఘా॥ (క) ఒ
కతఁడి నెవ్వఁడు జిహ్వను| బ్రకటించును శివునినుతులు పరమేశకథా| విక
సితమనోంబుజాతుఁడు| సకలగుణాఢ్యుండు దేవసముఁడు మహాత్మా॥
(సీ) ఈపురాణశ్రోతహృదయంబు సదయంబు పంచాక్షరీసబ్రహ్మ జి
హ్వ| కాయంబు పుణ్యైకకాయంబు నాతని వదనంబుసదనంబు వరదున
కును| కర్ణంబు లీశ్వరాకీర్ణంబు లతులితభక్తితాత్పర్యసపర్యచర్య| చ
రణంబు లతిశుభాచరణంబులై యొప్పుఁ గరములు శోభనాకరములగును|
నరుఁడు ప్రియభక్తి నీపురాణంబు వినిన| నెసఁగు భోగంబు మోక్షంబు నొం
దునందు| నని మహాదేవుఁ డంబిక కానతిచ్చె| సరణిఁ జెప్పెను నాకు సజ్జల

—(*) శ్రీపర్వతక్షేత్రంబుత్కృష్టమని సనత్కుమారుండు చెప్పుట. (*)—

జభవుఁడు॥ అది యెట్టిదనిన॥ (సీ) పాతాళగంగాకబంధవీచిచ్ఛటా
ఘూర్ణితబ్రహ్మాండగోలకంబు| విశ్వవిశ్వంభరావిర్భావనిర్భరమండన
శ్రీకర్ణకుండలంబు| భాస్వత్త్రయీంధన పాషాణవాలుకాజ్యోతిస్తటిత్ప్ర
భాశోభితంబు| దీపితత్రిభువనతీర్థముక్తాఫల ప్రోద్భూతకారణ భువన
రాశి| పారదామృతకుండికాస్పర్శవేది| సర్వసంజీవనీమహౌషధవితా
న| పుణ్యపావనకాననాద్భుతమహత్వ| ఫలదమహిమోన్నతంబు శ్రీ
పర్వతంబు॥ (సీ) శిఖరంబుఁ జూచినఁ జేరుఁ గైవల్యంబు పురమహత్వం
బును బొగడవశమె| గిరిశిరోభాగంబు గిరిజేశ్వరుని మూర్తి పురిలింగ
మహిమలు పొగడవశమె| గిరిలుబ్ధకులు ముక్తిపురవరాధీశులు పురి
వీరభక్తులఁ బొగడవశమె| గిరిజీవకోటులు గీర్వాణనివహంబు పురిజీవకో
టులఁ బొగడ వశమె| ప్రథితపృథుపాపసంహారప్రభంకపాత్ర| గండ
పాషాణవాలుకాఖండవహ్ని| సలిలపవమాన మృగపవిస్తంభనాది|
ఫలదమహిమోన్నతంబు శ్రీపర్వతంబు॥ (వ) కుంభసంభవునిచేతఁ జర్చిం

పంబడిన వింధ్యాద్రిదర్పం బెంత గోవిందునిచేత నెత్తంబడిన మందరం బు సుందరం బెంత రావణాసురోత్పాటితంబైన కైలాసంబు విలాసం బెంత భూధరధౌరేయతమాని కార్ముకంబైన మేరువు బరువెంత జలజాప్తమరీచికలకుం గాక యసలు హసించు హిమవత్పర్వతంబు గర్వంబెంత నిర్భరంబైన గర్భంబున నావిర్భవించిన మిత్రతేజం బడంగించు నస్తాచలంబు శస్తం బెంత చందనసందోహంబుఁ దఱిఁ దఱిన వృక్షంబుల నొల్లని మలయభూధరంబు మహత్త్వం బెంత రాఘవచాపంబునం బాసిన గంధమాదనంబు సాధనం బెంత సంతతభూభువనపారీణత నున్న గోత్రంబుల చరిత్రం బెంత యొక్కొక్క శైలంబున కొక్కొక్క మహత్త్వంబు నెక్కొనుం గాక పెక్కు లన్నవేక్షంబు కామ్యార్థభోగమోక్షసుఖాభివృద్ధులు సిద్ధించు భుక్తిముక్తులతోఁ వ మోక్షంబులు చేవ తపసుల యెల్లి తీర్థంబుల వెల్లి యెల్లలకెల్లనై యెల్లకార్యంబు లుల్లసిల్లు శ్రీనగేంద్రంబునకు సదృశంబు లగు నగంబులు గలవె॥ (ఉ) గాయకభూరుహవ్రజమ్ము ప్రకరోరగపక్షియూథముల్। గాయకభూధరంబులును గాయకగుల్మలతావితానముల్। గాయకఖడ్గకుంజరనికాయములున్ విలసిల్లునిత్యము । న్బాయక శ్రీనగంబు పయః ప్రస్ఫురణోద్ధతగంజనంబునన్॥ (ఉ) ఖేచరభూమిభృత్ప్రచయకీరమ్ము గోరగగుల్మసంఘముల్। ఖేచరజంబుకాదులు మృగహరిగండకజంతుయూథముల్ । ఖేచరధారుణీజములు ఖేచరపుణ్యమృగవ్రజంబులున్। ఖేచరరీతి నెప్పుడును గ్రీడవహించును శ్రీనగంబునన్॥ (గీ) రూఢి యొప్పార నెక్కి యేరూపమైన । దలఁపఁ దద్రూపముగఁ జేయుఁ దరుచయంబు । స్థిరముగాఁగోరికసిద్ధింపఁజేయునట్టి । సిద్ధకళలును వర్ధిల్లుశ్రీనగంబు ॥ (సీ) ఎన్ని కల్పాదుల నెందఱుపేంద్రులు నెన్నికల్పాదుల నెంద ఱజులు । ఎన్నికల్పాదుల నెందఱుదేవేంద్రు లెన్నికల్పాదుల నెంద ఱమరు । లెన్నికల్పాదుల నెందఱుదైత్యేశు లెన్నికల్పాదుల నెంద ఱనఘు । లెన్నికల్పాదుల నెందఱుమునినాథు

లెన్నికల్పాదుల నెంద ఱార్య । లన్ని యుగములయందును హ
రుఁ డదియ । సోమములయందుఁ బార్వతీనాథు నిలిపి । ప్రథిత
కామ్యార్థసిద్ధులు వడయు కతనఁ । బరమపావనంగలింగ శ్రీపర్వ
తుండు॥ (సీ) పాతాళగంగాప్రపాతపాతోత్తుంగకల్లోలఘుమఘుమా
ఘర్ఘరవము । ముక్తితాటంకిణీముఖదర్పణోద్భాసి శిఖరాగ్రచకచక
శ్రీధరంబు । గదలిరసాతలగహ్వరాభ్రంకషస్థాళీశిలాధగద్ధగితకాంతి।
శాతకుంభాగారచంచన్మణిచ్ఛటాస్థగితనూతనధావళధళ్యరుచులుఁ । గలి
గి కమలాప్తచంద్రనక్షత్రతాళ । రసరసాయనబహుసుధారసనిపా
న । దివ్యసంజీవనీకళాదీప్యమాన । బహుళ పుణ్యోన్నతంబు శ్రీప
ర్వతంబు॥ (క) తారాదులు బెరయఁగదా । కారంబులు పరుసవే
ది కనకముఁ జేయుఁ । దారాధిపాంకు శ్రీగిరిఁ । జేరిన జీవులను బు
ణ్యజీవులఁ జేయుఁ॥ (సీ) సంతతఫలితవృక్షశ్రేణి కాద త్తబిక్షాశనవ్ర
తబృందములును । ఛిన్నమాళిలతాశిఖరాగ్రనవశివోద్ధతపున స్సంధా
నతరువనంబుఁ । పాషాణగుహాలునభ్రంకషగ్రావముల్ క్షణమాత్రఫ
లనమచ్చారుతరులు । దీపితస్పర్శవేదిశల్యకరణులు శ్లేష్మసంధానసంజీ
వక్షళ్లు । లింగవాహిని నివహంబు లింగగిరులు । భూతికుండవ్రజం
బు విభూతినదము । నద్భుతోపేతబహుపావనాశ్రమములుఁ । గలి
గి విలసిల్లు శ్రీగిరికంధరమున॥ (ఉ) భానుఁడు పుట్టఁ బుట్టుచును భా
నునితోడను గూడి వీడుచుఁ । భానుఁడు గ్రుంకఁ గ్రుంకుచును భాను
నితోడను గూడి నిత్యముఁ । బూనెడు భానుతాళవనభూరుహముల్
రవణిల్లునెంతయుఁ । శ్రీనగభూమినూతనవిశేషముల న్గడు నద్భుతం
బులై॥ (వ) ఇవ్విధంబునఁ జంద్రతాళంబులును రసరసాయనసిద్ధకళ
లును మృగదైత్యమృత్యువిషోరగముహాలాహలనిసేనాగ్ని ఖడ్గపరనోద
కరోగప్రత్యర్థి పవిస్తంభకళలును బరకాయప్రవేశదివ్యౌషధంబులును
మొదలైనదృష్టసిద్ధవాంఛాపరులకు దృష్టసిద్ధులు సిద్ధించు నెండియు నప్ప
ర్వతేంద్రంబున మహాద్భుతపుణ్యవిశేషంబు లనంతంబులుం గలవనినవిని

వేదవ్యాసుండు తరువాతి కథావిధానం బెట్టిదని యడిగిన నమ్మునీం
ద్రునకు సనత్కుమారుం డిట్లనియె॥

—(*) ఆశ్వాసాంతము. (*)—

(క) తావకసేవకభిల్లక। దావికదళవరదభక్తతత్పరపరిష। ద్భావు
కహిమకరవిచికిల। పావనజూటీకుసుంగపర్వతలింగా॥ (శా)సాయం
కాలనటత్తటిత్ప్రతినిధిచ్ఛాయాజటాస్వర్ధునీ। తోయాస్ఫాలనవిస్ఫురల్ల
హరికాతుంతుర్వసంఘర్షణా। స్ఫాయచ్చంద్రసుధోపజీవితపరించశ్రీక
రోటీముఖామ్నాయస్తోత్రకథాఘటీభ్రమణసమ్యక్తాండవాడంబరా॥
(మాలిని)తరళమదనరూపా ధఃకృతోద్యత్ప్రతాపా। సరసదివిజవర్గా
స్థాపనాచార్యశౌర్యా।విరసదనుజనాశా విశ్వబృందారకేశా। నిరతధన
దమిత్రా నిత్యకళ్యాణగాత్రా॥

గద్య॥ ఇదిశ్రీమల్లికార్జునకృపాలబ్ధ మేదురాష్టభాషా
విశిష్ట శివయోగగుణవర్య శేషనాథార్యప్రణీతంబైన
పర్వతపురాణంబునందుఁ బ్రథమాశ్వాసము.
శ్రీమద్భ్రమరాంబాసహిత మల్లికార్జు
నార్పణమస్తు.

శ్రీరస్తు.

శ్రీశైలమల్లికార్జునస్వామినేనమః.

శ్రీపర్వతపురాణము - ద్వితీయాశ్వాసము.

(క) శ్రీశైలపుణ్యమహిమము। లాశైలతనూజవినుచు నానంద సుధా। రాశిరసకేళిఁ దేలుచు। నీశానునిఁజూచి త్రిభువనేశ్వరి పలికెన్॥ వచనము॥ దేవా తరువాతికథావిధానం బెట్టిదనిన నమ్మహాదేవుం డంబికాదేవి కానతిచ్చిన తెఱంగువినుమని సాత్యవతేయునకు సనత్కుమారుం డిట్లనియె॥ ... ... *

శ్రీశైలంబునంగల మాహాత్మ్యంబులఁ దెల్పుట.

(మ) సరిమే శ్రీగిరి కేగిరుల్ సుఖకరస్వశ్రీకరాంభోరుహ।స్ఫురదాలంకృతచామరానిలమిళత్పుణ్యాశ్మ భోగక్రియా। పరిహాసీకృతశక్తిముక్తివనితాభాస్వన్మణిశ్రేణులన్। గరుణన్నిచ్చలు నిచ్చుదానమహిమల్ కైవల్యసత్రంబునన్॥ (ఉ) మాలితమానిపుష్పక సమాజవహిత్రపరంపరల్ శుభా। స్థానికభక్తరత్నముల సంగతశృంగతరంగరాజిప్రా। చీన విశాలఫేనముల శ్రీకుధరేతరసీమ వేలలన్ । శ్రీనగరాజమూర్తిఁ విలసిల్లును దుగ్ధపయోధికైవడిన్॥ (మ) పురుషార్థంబులు పాదముల్ శుభము తత్పుచ్ఛంబు తచ్ఛృంగముల్ । గిరిశృంగంబులు రోమరాజి తరువుల్ గ్రీవుల్ దిదృక్షాపరుల్। వరపుణ్యంబులు దుగ్ధధారలు చతుర్ద్వారస్థలింగంబులు। ధ్రువవక్షోజములీనగంబు నుతులొందున్ గామధేనుక్రియన్॥(మ) పరితఃక్ష్మాధరసంఘముల్ విటపముల్ పాతాళగంగాదిసుందరతీర్థావళి గుచ్ఛరాజి శివశక్త్యాదుల్ ఫలస్తోమముల్।పరిషత్పంచజనుల్ తదుత్తమఫలప్రత్యగ్రకీరౌఘముల్। సరిమే శ్రీనగకల్పవృక్షమునకున్ సర్వంసహాశైలముల్॥(శా) కుంభత్క్ష్మాధరగహ్వరప్రతిరవాత్యుద్రాభ్రనిర్ఘోషముల్।

సంభావాది దివ్యాపసర్గఫలవిస్తారంబువర్షంబులుఱ। శుంభత్తాప్యమహీ
రుహస్థిరస్ఫుటజ్యోతి స్తటిద్వల్లికా। రంభంబుల్ విలసిల్లు పవఱతమహా
భ్రిం బొప్పు విభ్రాజిల్లై॥ (క) ఎక్కడఁ జూచిన సురనదు। లెక్క
డఁ జూచినను శంభుహేమగృహంబుల్। ఎక్కడఁ జూచినఁ దీర్ఘఱము।
లెక్కడ శ్రీనగము సాటియే వేఱగముల్॥ (వ) అట్టి పర్వతంబున॥
(సీ) భసితంబు భూమిభృత్ప్రాంతదేశంబునఁ దరుచైన రుద్రాక్షత
తులు గడచి। ధవళితస్ఫటికాద్రితరువనస్థాయులై సల్లాపశైలముల్
సంతరించి। సల్లాపభూమిరుహచ్ఛాయ లుల్లంఘించి గాయకపర్వతో
త్కరము దాఁటి। గాయకవృక్షోపకంఠభూముల నిల్చి నాట్యాచలం
బుల నటన సలిపి। నాట్యభూరుహగుల్మవానరఫణీంద్ర। బహులతా
నేకమృగసింహపక్షిసమితిఁ। జూచి క్రీడింపు చుందురు సుఖము లొం
ది। సాధకోత్తము లెవ్వుడు శ్రీశైలమునను॥ (వ) అనిన విని సాత్య
వతేయుం డిట్టి మహత్త్వంబు పర్వతునకుఁ గలుగ జెట్లుసిన మహాదే
వుండు పార్వతీదేవి కొసఁగిచ్చిన విధంబుఁ జెప్పిద నాకెఱింపు మని
సనత్కుమారుం డిట్లనియె॥ (సీ) సురధేనుగోష్ఠసంశుద్ధగోమాంధప్ర
సిద్ధపావనకనచ్ఛ్రేణికలను। తత్తత్ప్రదేశవిస్తరసుధాదీర్ఘికాసోపా

—(*) కైలాసంబున నీశ్వరుండు కొలువుదీరియుండుట. (*)—

తమాణిక్యసోపానములను। స్ఫుర్ద్వేదిగావబంధబంధురహర్మ్యఱభవ
నశోభితసాలభంజికలను। చారుచామీకరస్థాపిత నవరత్నకుట్టిమప్రా
కారగోపురముల। నమరు విద్రుమభద్రదారుద్రాక్షవృక్షు। పరిచితోన్న
ద్రికల్పద్రుభవనమధ్య। కిన్నరామరయువతిజేగీయమాన। లలితమ
హిమోన్నతంబు కైలాసనగము॥ (మ) అమరేంద్రాదివిశాలవైభవ
పరీహాసంబు సంజీవనీ। ద్రుమలీలావనకేకివాసము సురస్త్రీమాప్సరః
కిన్నరీ। ప్రమదాధ్యాసముఁ దత్స[illegible]వాసము।
స్ప్రిమదోల్లాసముఁ గల్పభూరుహమనోద్భాసంబుఁ గైలాసముఁ॥ (ము)
నిజవాసంబుగ నున్న విశ్వవిభుఁ డానిశ్వాసితామ్నాయుఁ డ। గ్గజరా

ట్స్మణపటీకటీరుః డసదృక్షైరవల్యాలక్ష్మీప్రదుం। డజవైకుంఠసురేం
ద్రముఖ్యాదనుపుత్రాధీశసంసేవ్యుఁడై। త్రిజగద్వంద్యుఁడు పెద్దకొల్వు
న మహాతేజంబుతో నున్నెడన్॥ (క) చండీశ్వరుఁడు నుతింపఁ బ్ర।
చండుఁడు భృంగియును హాస్యచతురతఁ జూపన్। మెండుగ నచ్చర
లేమలు। నిండు రసస్థితులతోడ నృత్యము సేయన్॥ (క) పటుగ
తులఁబలుకు బాబాపుటములఁ బాడుచును హరిణపుటములు దాటన్।జ
టులగతిఁ గ్రీడసలుపుచు। నిటలాక్షునిఁ గొలుచుగుహుఁడు నికటమునం
దున్॥ (ఉ) నిండిన కుంజబొజ్జకళ సిగ్గులు దేరఁ గుఠారధారయున్।
దుండముతుండటన్ మెఱుపు నూలొఱన నేనుఁగు మోముదమ్మితో।మెం
డుగ నెలఱవారువము మీఁదను రౌతుదనంబుఁ జూపుచున్। గొండయ
నుంగు టల్లునికిఁ గుంజరవక్త్రుఁడు ముద్దు సల్పగన్॥ (క) భద్రాత్మ
భద్రవీరక। భద్రమహాకాళవీరభద్రాధీశుల్। భద్రాసనంబు డగ్గరి।భ
ద్రాధరుఁ గొల్తు రుభయపార్శ్వములందున్॥ (సీ) ఒకవంకఁ గింకరు
లుద్దండవేదండదైత్యజయాదిగీతములు వాడ।నొకచోటఁ గుంభకుంభో
దరకుంభజశ్రీనికుంభాదులు చేరిపొగడ। నొకవంక హరిపంకజోద్భవ
ప్రాచీనబర్హిఃముఖాదులు బలిసికొల్వ। నొకవంకనిశ్శంక యుక్తని
రాతంక నిషంగశంకాదులు నిండియుండ। నగ్రభాగంబునను వేత్రహ
స్తుఁ డగుచు। బలిసి నందీశ్వరుఁడు సురాభటులు మాన్పఁ।బ్రమథు లి
రువంకలను బరాబరులు సేయ।హరుఁడు పేరోలగంబున్న యవసరము
న॥ (గీ) గిరిశునకు మ్రొక్కి యెదురఁ గేంగేలు మొగిచి।విశ్వనాథున
కిట్లని విన్నవించె। నరుణపల్లవపాణి నీలాళివేణి। సకలకల్యాణి శుకవా

—* శ్రీనగంబున శివుండునిల్చుకారణమును బార్వతియడుగుట. *—

ణి శంభు రాణి॥ (వ) దేవా యీనువనంబునందు శైలోత్తమశ్రేణు
లు హిమవత్పర్వతంబును హేమకూటంబును నీలమేఘనిభంబైన నీలప
ర్వతంబును రజతప్రభా భాసితంబైన శ్వేతశైలంబును శృంగత్రయం
బుతుం గలిగి సకలదేవభవనంబైన శృంగనగంబును జ్వలనప్రభంగల

కుంజరగిరియును బాలసూర్యప్రభంగల హేమాచలంబును భిన్నాంజ
నప్రభం గల గంధమాదనంబును మరకతప్రభాభాసురంబైన మాల్యవం
తంబును సర్వరత్నమయంబై పద్మరాగనిభంబైన యుదయమహీధరం
బును మలయభూధరంబును జంబూనదనిభంబైన తుషారధరంబును
శంఖకుందేందునిభంబైన కైలాసశిఖరియును వర్ధమానగోత్రంబును
రౌప్యధాతుయుక్తంబైన రౌప్యవంతంబును హరిచందనవర్ణంబైన
హరినీలశిలోచ్చయంబును మృణాళసన్నిభంబైన వైరోచనాద్రియు ర
త్నప్రవాళభాసురంబైన శతపర్వతంబును కుంకుమవర్ణంబైన కింశుక
ధరిత్రీధరంబును స్ఫటికనిభంబైన విద్యుత్పర్వతంబును నీలోత్పలశ్యా
మంబైన పుష్పగిరియును మొదలైన సర్వసర్వంసహాసంరంభణ నా
నాద్భుతంబులం గల కుంభినీధరంబుల నెల్ల నతిక్రమించి శ్రీశైలం బ
శాశ్వతక్రీడావినోదస్థానంబుఁ గావించుకొని యున్నవాఁడ విందుల మా
హాత్మ్యం బెట్టిది యానతీయవలయు ననిన నమ్మహాదేవుం డమ్మహాదేవి
కిట్లనియె॥

—(*) శిలాదమౌని తపంబు చేయుట. (*)—

(క) ఆదియుగాదుల కట ము।న్నాదిమతాపసవరేణ్యుఁ డైన శిలా
దుం।డాదియుఁ దుదియును సరిగా। మోదంబునఁ దపము సల్పె మును
లనుతింపన్॥(క)బృందారకు లరుదందఁగ। నిందుకిరణములను వాసరేం
ద్రప్రభలన్। డెందమునఁ గ్రోలి తాలిమి।గుందక వర్షములు పదు
కోట్లు సల్పెన్॥(వ)మఱియును॥(క)శతకోటివత్సరంబులు। ప్రతిదిన
ము కిరంత శిలయె భక్షించి సదా।గతి తత్త్వయోగవశమునఁ।జతురుం
డై నిలిచె మౌని సంఘము పొగడన్॥(చ)పవులను నార్వురం గుదియఁ
బట్టి జయించి పదద్వయంబునన్।మరిగిచరించునట్టి పవమానము జోఁక
కుఁ దెచ్చి వానిచేఁ।దిరముగఁ జాపయుంతిని విధేయవశంబున మెలఁకొ
ప్పియా।వరుసన వచ్చి నెన్నడిమి వాఁకిలిఁ గాంచియు నందు కాఁటన్॥

(గీ) పవనుఁ గుంభించి మఱియు నప్పవనగమన। మహిమ వశమున యో-
గాగ్ని మండఁజేసి। దివిజు ముట్టింప వారని దీపమైనఁ। గరము మోవఁగ
లోని చీఁకటియు మాన్చె॥(వ) ఒడికముగాఁగ నెన్నడిమి యగ్గులు మా
నిపి శంభు మూర్తికిఁ। విడిదళక్షై దళద్వయనవీనపయోజము నిల్పి యుం
డుపై। హృదుఁ గని సౌఖ్యమంది మది మించిన పశ్చిమనాడిచేత మై వడిఁ
గరగించెఁ జిద్గగనవాటికయందుఁ బ్రమోదచంద్రునిఁ॥(క) కరఁగించె
నమృతధారలు। తొరగించె సుధానుభావతృప్తి నెలపఁగ। బెరిగించెను
సంతోషము। మురగించెను శంభుఁ దనదు మానససీథిఁ॥(వ) మఱియు బ్ర
హ్మాండంబులం గల చిహ్నంబు లన్నియుం దన పిండంబునం గనుంగొను
చు భూజలాగ్నివాయువ్యోమభూతంబులను బర్వతసాగరద్వీపనదీయు
తనువనగ్రాహ్యసవహంబులను నాత్మభవనంబునందుఁ గానంబడ సవ్య
భాగంబున నిడానాడి చంద్రుండు షోడశకళాసహితుండై యుండు
దక్షిణభాగంబునఁ బింగళనాడి సూర్యుండు ద్వాదశకళాసహితుం
డై యుండు సూర్యేందువర్తనంబులం గాలంబు వర్తించు నందు పరి·
భాగంబున ననలతత్త్వంబును నధోభాగంబున జలతత్త్వంబును మఱియు న
రువది నిశ్వాసంబు లొక్క గడియయందునొక్కొక్క వేళ సూర్యుం
డును జంద్రుండును వర్తించు నైదు గడియలు గూడ లగ్నం బవి పం
డ్రెండు నొక్క దివసం బందులకు నిరువదియొక్క వేయిన్నార్నూఱు
స్వరంబు లంటె దినపక్షమాసఋతువ్రులు నడచు దినవారనక్షత్రయోగ
కరణగ్రహణపురోగమకాలచక్రస్వరచక్రంబు లనేకప్రకారంబులఁ జం
ద్రసూర్యపక్షంబులు చంద్రసూర్యవీధులును జంద్రసూర్యయామంబులు
చంద్రసూర్యఘుటికలు చంద్రసూర్యగ్రహంబులై నాడికామార్గంబులు
వర్తిల్లు నందు విషామృతస్వరఫలంబులవలన హానివృద్ధులు లాభాలాభం
బులు మానావమానంబులు హృదయపద్మోపకంఠదీప్తాష్టదళజీవహంస
సంధానఫలంబులు నాత్మోదయం బందఁ గాంచుచుండు॥(ఉ) ఆచపలేత
రాత్మఁ దమృతానుభవంబునఁ దృప్తిఁ బొందితా। లోచనిలోని చూ

వులును లోని విరక్తియు లోని చింతయుఁ । లోచని తత్త్వసాఖ్యనిధిలో
నఁ జరింపుచు బాహ్యచేష్టలఁ । జూచి పరిత్యజించును త్రిశూలిఁ దలంచి
జపంబు సేయుచుఁ ॥ (క) పంచాక్షరి జపియింప సమంచితపరవశత న
క్షమాలిక చేనా । కించుక యంతరపడని శ్చంచలుఁడై కన్ను మోడ్చి
సంయమి యున్నఁ ॥ (సీ) అందంద నిద్రించు నద్రి చండంబున వన్న
పానాదులు నస్వరమున । నిండార వతిఁ ఱంప వెన్నడు త్రోవయందుం
డి చిణీశబ్ద ముద్భవించి । చిణిచిణి యని మ్రోయుఁ జెలఁగి శంఖాంభో
ధి తంత్రికానాదమర్దళముల నినాద । భేరీనిస్స్వానసంభృత వేణుతాళాది
ఘంటానినాదమేఘస్వనములు । మెఱసి దశవిధముల మ్రోయంగ నా
క్రందఁ । దొమ్మిదింట మాని తోరమైన । నాద ముల్లసిల్ల నాదప్రియుం
డగు । నాగధరున కర్పణంబు చేసి ॥ (క) ఈవిధమునఁ జరియింపఁగ ।
నావిభునకు మనసు లీన మయ్యెను నయినఁ । తేవయ్యెను కర్మము
లటు । గావున సంకల్పమును వికల్పము నుడిగెఁ ॥ (వ) ఇట్లు మహాదే
వుని గూర్చి భక్తి నిస్తాగరిష్ఠుండై తపంబు సేయుచున్నంత ॥

—(*) శిలాదునకు నీశ్వరుండు ప్రత్యక్షంబగుట. (*)—

(సీ) మొలకచుక్కలరాజు మొల్లపువ్వును బోలె మించిన మౌళిఁ గీలిం
చినాఁడు । పొడలకెంజాయలఁ బులిరక్కసునితోలుఁ గటిమీఁద దిండుగాఁ
గట్టినాఁడు । విశదరత్నప్రభల్ వెదచల్లు శేషాహి గొడుగుపావాలుగాఁ
దొడిగినాఁడు । వడఁకుగుబ్బలిరాచవారికన్నెను మేన నచ్చినగతినుండ ని
చ్చినాఁడు । కలికిచూపులఁ బచ్చవిల్తునిఁ జూచి । భూతి నెరపూఁత గా
మేనఁ బూసినాఁడు । అట్టి దేవుండు సకలకళ్యాణమూర్తి । యాశిలాదు
నియెదురఁ బ్రత్యక్షమయ్యె ॥ వచనము ॥ ఇట్లు జగదారాధ్యుండైన యీ
శ్వరుండు ప్రత్యక్షంబైన నమ్మునీశ్వరుండు సాష్టాంగదండప్రణామంబు
చేసి పులకవయకంచుకితశరీరుండును నానందకందళిత హృదయారవిం
దుండును ముకుళితకరకమలుండును నగుచు నిట్లని స్తుతియించె ॥ దండక

మ॥ శ్రీశిరుకైలాససింహాసనాధీశ నాకేశముఖ్యామరస్తోమమస్తస్థలీ
హేమకోటీరవిస్ఫార మాణిక్యరింఛోళిపాళీ మయూఖాగ్ర కింజల్కిత
శ్రీపదాంభోజ సత్కీర్తికర్పూర సంవాసితాంభోజ గర్భాండభాండా
మహోద్దండశుండాలదైతేయఖేలాతమః ఖండమార్తాండ దోర్దండ
హేమాద్రికోదండ చండేశ్వరస్తుత్య నిత్యానిరాతంకనిశ్శంక నిర్ద్వంద్వ
నిస్సంగనిర్లేప నిర్మాయికా నిష్కళంకాకిరీహాసిరాకారసాకార పా
దాంబుజాలంకృతాశీర్వచాధీశ రాజత్తులాకోటి రత్నావళీ క్షుద్రఘం
టార్వనిర్ధ్వానితద్వాస్సర శ్రేణికాకందరా సుందరావాస లావణ్యరేఖా
కళాదభ్రిరుద్రాంగనాబాహువల్లీమతల్లీ పరిష్కారకదీశ్యమానేంద్ర
రత్నావళీధాళధళ్యక్వణచ్చామరోద్ధూత వాతప్రచారాలకా శోభ
నాకారకంజాత సంజాతకోటీకరోటీ సనాకల్పజూటాటవి చంద్రచం
ద్రాతపాస్ఫార నానందఖేలాదిరాజచ్చకోరా మహోదారదంభేతర
జ్ఞానశుంభత్సమాధాన విశ్వంభరాంభోజ సంభూతజంభాసురారాతి
కుంభీనసాధీశ కుంభోధరాగస్త్యకుంభీంద్రవక్త్రాది విస్రంభభక్తక్రియా
రంభసంసేవ్య హాలాహలాభీలకీలాపరీహాసలాలా సురాట్పక్షఖేలావిశా
ల్యుగ్రమాలాయుధజ్వాలజాలామహాకాళపశ్యల్లలాటా విచిత్సింధుజూ
టాకళాజూటపాటీర కల్పద్రుపాణిగ్రహశ్రీకవాటీ ధాత్రీసమాటీ కన
స్పర్శధూటీమహాకల్పఘూటీ కరాంభోజ విన్యాసవృత్తానునాదాసదా
మోదలభ్రప్రసగాహీర శుభ్రాంబుజక్షీర భిభ్రత్కలాశారదభ్రాభ్ర
మూరాజదభ్రోరగాదీశ విభ్రాజమానేందుమందారబృందారకాధార
నీహారకాసారకీర్తిక్రపామూర్తి భిల్లాంగనాబిల్వవల్లీ దళప్రేమభిల్లాసు
రస్వాంతపల్లాసురేంద్రాది వల్లీజయోల్లాసమల్లీ ప్రసూనాంగవల్లీ స
దారాధ్యసల్లీలభక్తాత్మ హల్లీసకాయోగిహృల్లీ నసంబంధ దంతావళీ
త్వక్కటత్రాకుబేరాప్తమిత్రా సమాఖ్యాచరిత్రాలలాటాగ్నినేత్రా మ
హాగ్వ్యాకళత్రా పవిత్రాంగదేవాగణవ్రాతగీర్వాణభూజా నుతశ్రీవిరా
జాజగద్గీతతేజా జితశ్రీతనూజా కృపాపారవారా శుభవ్యాళహారా

సమస్తోపచారా సమగ్రోపహారా సముద్యద్విహారా శుభాకార అక్షీణ కారుణ్యవీక్షా సురద్విట్విపక్షా సదాభక్తపక్షా జగజ్జాలరక్షా కళాసృష్టిద

—(*) (శిలాదుఁడు భవుని మెప్పించి, పర్వతనం దీశ్వరులఁ బుత్రులఁగాఁ బడయుట.) (*)—

క్షా తమఃపాశమోక్షా మరుత్కల్పవృక్షా విరూపాక్ష ఈశా శివవ్యోమకేశా తమద్దేవతేశా మహాంహఃప్రణాశా విశాలప్రకాశా నగేంద్రాత్మజేశా మహేశా గిరీశా నమస్తే నమస్తే నమస్తే నమః॥ (వ) అని స్తుతియించి యిట్లని విన్నవించె॥ (క) కులదీపకుఁ డుదయించినఁ। గులమునకు ప్రకాశంబు దెచ్చు గోత్రము మనుపన్। గులనాపకుఁ డుదయించినఁ। గులమున కపకీర్తి దెచ్చుఁ గుజనులు చెడఁగన్॥ (క) నీపాదభక్తియుక్తుల। నోపరమేశ్వర కృపాబ్ధి నొసఁగుము సుతులన్। నీపాదభక్తియుండును। ఏపాటిగొ అంతెయైన నెవరమొల్లన్॥ (వ) ఇట్లు కులదీపకులు శివధర్మపరాయణులునైన కొడుకులఁ గరుణింపుమని వరంబు వేఁడిన నమ్మహాదేవుండును దనధర్మాంశంబునఁ బర్వతనందీశ్వరులను బుత్రుల నయోనిసంభవులంగా ననుగ్రహించి యంతర్ధానంబు సేయ నమ్మునీంద్రుండును దనధర్మపత్నిచేతికి నక్కుమారుల నిచ్చి సంతోషామృతాంబుధి నోలలాడుచు ననుదినప్రవర్ధమానాంగులుగాఁ బోషింపుచుండి రంత॥ (క) శివధర్మవర్తనంబుల। శివయోగధ్యానభక్తిఁ జేతఃప్రీతిన్। శివమంత్రపఠనరతు

—(*) నందీశ్వరుండు హరునిఁ గూర్చి తపంబు చేయుట. (*)—

లను। శివుఁ బూజింపుదురు మానిశము వేడ్కన్। (క) అంతట నందీశ్వరుఁడు ని। రంతరసద్భావనాంతరంగస్థితిశు। ద్ధాంతఃకరణుండై శి। వు। మంతనమునఁ దపము చేసె మౌనులు పొగడన్॥ (క) అష్టాంగయోగభక్తిని। శిష్టాచారప్రసిద్ధసిద్ధాంతకథా। దిష్టజ్ఞానామృతసం। తుష్టిప్రమదంబుఁ బొంది ధూర్జటిఁ బొగడెన్॥ (క) నిరుపమనిత్యనిరంజన। నిరవయవాదిస్వరూప నిత్యానందా। నిరుపాధితత్వనిర్మల। నిరవధినిర్లేపరూ

పనిఖిలాధీశా॥ (శా) సాధ్యుండై నిను సేయ వచ్చినమరుఙ్ సాధింపక
త్యంతమున్। మధ్యస్థుండగు దృష్టిచేతనతనిఙ్ మాడింపఁగా నేర్చియో। గి
ర్యేతుప్రతిభాకటాక్షమునకున్ గీర్వాణులున్ నిల్తురే। విద్యాదుల్ భవ
దున్నతుల్ పొగడఁ బ్రావీణ్యక్రియాయుక్తులే॥ (చ) అహాగహామున్
బికంబులునుఁ జలుఁ గోల్వఁగను బ్బిమారుఁడా। తహాతహా దీరనించు విలుఁడా
యఁగ బాణముఁ గూర్చి కోయిలల్। కహాకహానాదముల్ చెలఁగఁ గ్రన్ననచే
సియనంగుఁడయ్యెఁ బో। యహాహా భవత్ప్రతాపములనల్పులకున్ దెలి
యంగ శక్యమే॥ (ఉ) దేవ భవత్పదాబ్జయుగ దీపితభక్తియకోరు దెందమ
మున్ వారిరిఁ గోర్కులు న్నొసఁగువాకోలు పున్నది యాక్షయిస్సితు। త్తావని
రోయుచుండుఁ బరితోషము నొందెడు నిట్టి వాంఛకున్। భావము సిం
డ నీదు పదభక్తియ నాకు ననుగ్రహింపవే॥ (ఉ) పంకజగర్భవంద్య
శివ భక్తగణప్రియ విన్నపంబు నా। వంకఁ గృపాసుధాదృష్టి పరివ
ర్తితతుష్టి యొనర్చి నన్ను నీ। వింక గణాళిలోన నొక లెక్కనుగా
దయఁ బ్రోవుమయ్య యని। శ్శంక వృషాంక కింకరవశంకర శంకర శాం
కరీప్రియా॥ (క) చతురంతరయోగములన్। జతురామ్నాయాగమోక్త
ప్రస్తుతులందున్। జతురాననవంద్యుని సతి। చతురప్రియులందుఁ గొలు
చు జనులు నుతింపన్॥ (క) పంచమబీజాక్షరములఁ। బంచప్రణవముల
మూల పంచాక్షరిచేఁ। బంచబ్రహ్మములందును। బంచస్తవములను బూ
న్చుఁ బంచశరారిన్॥ (క) షడ్విధభక్తిస్థితి నరి। షడ్వర్గంబులను గె
లిచి షట్స్థలవిదుఁడై। షడ్విధములైన యధ్వలు। షడ్విధపద్మముల
దాఁటి శంభునిఁ గాంచున్॥ (క) సప్తద్వయలోకాధిపు। సప్తాశ్వహి
మాంశనేత్రసారసుజలభూ। సప్తార్చి మఖ క్షమా తిని। సప్తముఖా
ధీశసఖుని శంభునిఁ దలఁచున్॥ (క) అష్టాంగభక్తిరతుఁడై। యష్టవిధార్చ
నములందు నతికుశలుండై। యష్టద్వయోపచారము। లష్టతనుప్రభున కొసఁ
గు నచలితభక్తిన్॥ మఱియును॥ (ఉ) అంధకగంధసింధురమదాంధజలంధ
రదానవచ్ఛటా। బంధధురంధర ప్రమథబాంధవ పంకజబంధువంద్య సా।

గంధికగంధిగేహాయుత కంధరావిర్భూతకుటుంబవాటికసుమాంకకీటభక్తజన బంధుర శ్రీగిరికంధరాలయా॥ (శా) గంగాతోయరుహాగతభ్రమరికల్ కణోత్పలామోదసం।సంగప్రేమ వహింప నభ్రితటినీ చంద్రావనా మాటికా।రంగోపక్రమకీర్ణమంతనకధారంభంబు లంచల్లి నక్ । శృంగారాంగి భవాని వేడు తగవ్రల్ చింతింతు గౌరీశ్వరా॥ అని మఱియును॥ (సీ) తరుణేందుధరుబృహ దారణ్యకబృహజ్జాబాలోపనిషద్వాక్స్తుతులఁ దలఁచు । సన్నుతించును శివసంకల్పసూక్తుల శ్రీరుద్రసూక్తుల శివుని మహిమ।రతిపతిధ్వంసు నారాయణబ్రహ్మోపనిషదుక్తులను నహర్నిశముఁ బొగడుఁ। గైవల్యజాబాలకాలాగ్నిరుద్రోపనిషదర్థముల నీశుని యతిందలఁచు।వేదపాద స్తవంబుల విశ్వనాథు । సన్నుతించుచు సేవించు సంభ్రమమున।నచలితంబును దుష్కరమైన తపము । సలుపఁ బ్రత్యక్షమై నిల్చె శంభుఁడంత॥ (సీ) సిగ్గులుఖండించుఁ జిగురుకైదువ సామి దట్టడికానిఁ బోఁదట్టినాఁడు । వడిగలయాయంచ వారువంబుల రౌతు బండిరోప్పెడుపనిఁ బంచివాఁడు।కడలిరాయనికినిగల యల్లుఁదిలకంబు వింటికినమ్ముగా వించినాఁడు । రంతుగా విహరించు రాకాసిపల్లెలు సవఖలంబుగఁ జల్లులాడినాఁడు । జగతి కిష్టార్థములు వెదచల్లినాఁడు । కంఠకోణంబు విషమసికాళిమంబు।మెఱుపు కస్తూరికారేఖ యొఱపువాఁడు। అభ

—(*) ప్రత్యక్షంబైనయీశ్వరునినందీశ్వరుండు స్తుతించుట. (*)—

వుఁడనుకంపమెచ్చి ప్రత్యక్షమయ్యె॥ అంత॥ (క) ప్రముదాశ్రుబిందువులుముఖ । కమలంబున దొప్పఁదోఁగఁగా నందీశుం । డమరగణపరివృతుండగు।శమనారాతికిని జకిఁజాఁగిలి మ్రొక్కెన్॥ (గీ) అట్లు ప్రణమిల్లి మఱియు సాష్టాంగమెఱఁగి । నిలచి కెంగేలుఁగీలించి నిటలమునను। సుఖమునొందుచుఁ బులకకంచుకిత దేహుఁ। డగుచుఁ బరమేశునిట్లని యభినుతించె॥ నిరోష్ఠ్యగద్య॥ జయజయ సకలకల్యాణరత్నరత్నాకరా। సకలనిర్జరనికరశరణ్యా। శ్రీశైలహాటకాచలకైలాస కంధరసదనసంతత

సంచారా! జలజాసన సహస్రాక్ష ధనంజయ దండధర నిశాట సదాగ
తి ధనదాధి నిఖిల నిర్జర శిరఃకిరీట రత్న చకచక చాంచల్య స్థగితచ
రణసరసిజా । కీలిఘనసార గంధిత నిఖిలాజాండ కరండా । య
ఖండిత కరదండ శైలకాండాసనా । ఖండశశాంకశేఖరా। అండజనా
యకాలంకారితగండస్థలా।కనకకంకణఝణఝణా తాండవనటనటచ్చం
చరీకాంగనా హస్త పల్లవ కాలింగితశరీర। దరహాసచంద్రికాసాధిత। స
కలకల్యాణసంచయసంచితా। నిఖిలఖచరకిన్నరనిర్జరాధినాయకా। శ్రీ
శైలనాయకా। సనకసనందనాదిసంయమీంద్రనిశ్చలచిత్తసరసిజకర్ణికా
స్థానకనకాసనాసీన। నీలజలదచంచరీకా। శక్రరత్న రాజరాజితహాలా
హాలకంధరా।నిర్జితజలంధరా।కటిస్థానసన్నతానంతకాంచీరత్నకింకిణీ
నాదనాదిత। నిఖిలాచలకంధరాంతరాళ। సంధ్యాకాండనటనాట్యా
లంకార। లాలితరత్నకటఘటితచరణతాళనదళిత। ధరాతలనిటలతటక
టాక్షేక్షణక్షణికనగరదైతేయ । అక్షీణనక్షత్రరాజగ్రహరాజనయ
న।అక్షరాక్షయాద్రీంద్రకన్యకాదత్తదక్షిణేతరదేహ । ఘటికాచలనాజ
స్రసహస్రనిస్సాణ । శంఖకాహళకాంస్యఝర్ఝరఝల్లరీఝరాఝాన
ఘుఘుంరికాఘంటఘణఘణనాదనినదిత । నిఖిలధారాధరకంధరదశశత
శిరస్సనిచయదళిత। నిశితజలజశిశిరఖరకరసంకాశ । హారాలంకారితక
ల్యాణశరీర। నిజచరణాగ్రకరఘట్టఘట్టితకరినాంధకాదినిఖిలరాక్షసశిర
స్సరసిజనికాయ। సకలజగద్రక్షాకారణదయాకటాక్ష । శతసహ
స్రలక్షణానంతసంఖ్యాతజలజసంజాతాండశ్రేణికారత్నఖచిత కరకా
ఖాంకిత। హారాంగదకాంచీకటకాలంకారితకంధరా। శ్రీచరణసారస
నిశ్చలజ్ఞాననిరతిశయధ్యానధారణానిశ్చలితాంతఃకరణ । కణ్వకణాద
నారదధాత్రీగర్గాగస్త్యచిత్రఖండశిలాదాదిసంయమీంద్రచిత్తాంతరా
రాధనక్రియారాధ్యచింతితార్థసంతత దానచింతారత్న । త్రిదశ
గంగాతరంగిణీలహరికాసలిలసంక్షాళిత కనత్కనకతల్లతాచ్ఛాయా
చ్ఛన్నజటాజూటాగ్రదిగ్గ్రథితచంద్రరేఖాగళత్రిదశాసన రసాసారధా

రారక్షిత । హారస్థితసరసిజాసనశిరఃకథితహారలీలాకథానంతకంపకలిత చిత్తసరసిజశశాంకనిష్కళంకనియుతనిశ్శ్రేయసస్థానాగ్రసరోజాండహార శైలహారధరధరిత్రీగగనతాళ । లింగాత్మసహస్రేక్షణకాననగజాననగజకర్ణాశంఖకర్ణగోకర్ణాదిసనాతనగణాళిసదారాధనక్రియాధ్యేయవిశాసన చంద్రచంద్రికారాజిత గిరిరాజకన్యకానయన । హల్లకనిజదేహాజలధిజనితజగజ్జాలతరంగ శ్రీ శైలలింగ నతి స్తే నతి స్తే నతిః॥(వ)అని యిట్లు వినుతించి పునఃపునఃప్రణామంబు చేసి యిట్లని విన్నవించె॥

—(*)శివుండు నందీశ్వరుని వాహనంబుగాఁ గొనుట (*)—

(క) ఆపద్మజాండబుద్బుద। రూపములు జనించు నీదు రూపాంబుధిఁ ద।దూ్రపంబును ధరియింపఁగ। నోపిన సత్వంబు నాకు నొసఁగఁగ వలయున్॥(క)నా దేహము నిత్యంబును నీ దేహముఁ గదసి చెరపి నిన్ను భరియింపన్। నీదివ్యవాహనముగా। నో దేవాధీశ వరము నొసఁగుము నాకున్॥(వ)అని విన్నవించిన నానందీశ్వరునకు సర్వజ్ఞత్వంబును బ్రమథగణాధిపత్యంబును నిజవాహనత్వంబును ననుగ్రహించిన నది కారణంబుగా నమ్మహాదేవుండు నందివాహనారూఢుం డయ్యె నందీశ్వరుండు తపంబు సేయు పుణ్యమహత్త్వంబున నంది మండలం బనంగ నతిపవిత్రస్థానంబై వెలసె నందు వర్తించు సమస్తజంతువులకు భోగమోక్షసౌఖ్యంబులుసిద్ధించు వెండియు॥(క)శ్రీపర్వతమాహాత్మ్యము। భూపావన

—(*)పర్వతుం డత్యుగ్రతపంబు సల్పుట.(*)—

మఖిలలోకపూజ్యంబు మహా। పాపప్రణాశనము విను । మా పుణ్యుఁడు తపముచేసె నతులితభక్తిన్॥(సీసము)జగతి పర్ణాదిశేషవ్రతములు గొన్ని పర్ణభక్షణమున బ్రతుకుఁ గాదె।అవనిపైఁ బారావతాదిపక్షులు శిలావితతి భక్షించి జీవింపఁ గాదె।సకలపన్నగపురస్సరజంతువులు గొన్ని తెమ్మెరల్ గ్రోలి వర్తిల్లఁ గాదె।సలిలసంచరమీనసస్యాదులకు నెల్లఁ దోయంబు వలన సంతుష్టి గాదె।యనుచుఁ జనోపలాసిలాహారవృత్తి। మెలఁగు మానుల తపములు మెచ్చ కిట్లు। ధాత్రిపై నిరాహా

రుండై తపము సల్పెఁ। బవనాశనుండు విదళితాఘు పవనాశనుండ॥(క) సలి
పెఁ దపముష్ణకాలమున। పలుకక దౌడరంగ నోరు పటపటఁ బగులన్।
దలఁచిన దేహము గ్రాఁగఁగ। జలియింపక తపము సలిపె సాహసవృ
త్తిన్॥(మ) ధరణిన్ మూర్ధ్నమున మోపి మీఁదికిని బాదద్వంద్వమున్
జాపి భా। స్కరు వీక్షించుచు వహ్నిమధ్యమున నేకస్వాంతసంయుక్తుఁ
డై। కరచర్మాంబర కామఘస్మర శివా గంగాతరంగావళీ।పరివేదిప్రి
విగాల మాళియనుచున్ భావించు డెందంబునన్॥(క)పగలును రేలును
నుడుగక।భగభగహుతభుక్కణములు భాంకృతులు నభః ఖగగతుల నె
గయ మాపులు।పొగడన్ బంచాగ్నిమధ్యభూమిఁ జరించెన్॥(మ) వలి
కాలంబున నేటి నట్టనడుమన్ వాశ్చర భేకీధుళీ। బలవత్తుంగతరంగసం
ఘలీలురద్బంహిష్ఠ వేణిచ్ఛటల్। దళుకొత్తన్ ధరణీధరేశసుమనోధన్యా
త్మవిధ్వంసకున్। గలధౌతాద్రిధనుర్ధరున్ గంధవున్ గామించు డెం
దంబునన్॥(క)ప్రమథులు సనకసనందనులు। నమరులుఁ గనుఁ జోద్యము
నుచు నచ్చెరువొందన్। బ్రమదమున నిలిచి తపములు। కొమరుందా
యమున వర్షకోటులు సల్పెన్॥(శా)దుల్లెన్ దారలు చంద్రభాస్కరు
లుబట్టుత్తాడఁగా బ్రహ్మభీతిల్లెన్ దిక్కరులెల్ల మ్రొగ్గ దివిజాధీశుల్ ద
లంకింగని। ట్లల్లాడెన్ ధరతల్లడిల్లె హరి బ్రహ్మాండంబు కంపింపఁ గోభిల్లెన్
శంకరుఁడాదిదేవుఁడు కృపాభివ్యక్తప్రపస్వాంతుఁడై॥(సీ) ముడిచినాఁడే నె
ల్పు మున్నిటనుమవిధి శృంగారపుంజదోఁటచిన్నిపువ్వుఁ। గట్టినాఁడే వేల్పు
కదుముదదింపుగా వదితెలంగులవన్నె పచ్చడంబు। అలఁదినాఁడే వేలు
పంగరాగముగ మేన కలిగివాసన దళగతులవలువఁ। గైసేయునే వేల్పు క
మ్మతెమ్మెరలవుల్కడిగిన మాణిక్యకంకణములు। సకలలోకంబులును జే
యుచాలు సొబగు। మించిమెఱయునే దేవుని మేఁతొడవు। అట్టి దేవుండు
కరుణాసుధాంబురాశి। యచలవల్లభు నాదరఁబ్రత్యక్షమయ్యె॥ (వ) ఇ
ట్లుప్రత్యక్షమై శిలాదపుత్రునన్ గరుణాసుధాదృష్టి వీక్షించి వరంబు
వేడుమనిన నమ్మునీంద్రుండు॥ (సీ) శివపదాంభోజ స్వచిత్తాబ్జమున

యుండుఁ గోరెఁ దుష్కృత కింపుగూడియాడ। నవకమ్ముసిలిచి యానం
దాంకురంబులు పొడమ్మై వడిమేనఁ బులకలమర। నానందజలధారా
లాణిముత్యంబుల హారాళి రేవల ననుకరింప। గద్గదస్వరయుక్తకంఠంబు
శోభిల్లఁ దద్గతచిత్తుఁడై తత్క్షణమున। నిట్లుహృదయంబులోనున్న యీశ్వ
రుండు। ఎదుటఁబ్రత్యక్షమైన మునీంద్రసుతుఁడు। పుడమి సర్వాంగకం
బుగఁ బొందఁ మ్రొక్కి। కీర్తనము చేయఁ దొడఁగెఁ గెంగేలు మొగిచి॥
విశ్వదండకము॥ శ్రీశైలసామ్రాజ్యసింహాసనాసీన శ్రీమన్మహాదేవ సర్వ
జ్ఞ సర్వేశ సర్వామరాధీశ సమ్యక్స్వరబ్రహ్మరూపా విరూపాక్ష దక్షాస్వ
కీయాస్యచంద్రప్రభాభాసమానాద్రిపుత్రీ విలోలాక్షికల్హారసంభావితా
నేకవిస్రంభపూజావిధారంభ విశ్వంభరాంభోజగర్భాదికంభోద్భవ

—(*) సాక్షాత్కరించిన శంభునిఁ బర్వతుండు స్తుతించుట. (*)—

శ్రీగణాశ్రిత శ్రీపార్వతీదేహవల్లీమతల్లీ సమావేల్లితస్వచ్ఛమందార
క్ష్మం దారకాధార వేదాంగనాబాహుస్తద్వయా హేమకేయూరమా
ణిక్యరాజక్వణచ్ఛ మహోద్ధూతవాతస్ఫురత్కుంతలా కంతుసంహార చం
డీశ్వరస్తూయమానా స్వసామర్థ్యబాహాసలాలామమానాభ్రవర్ణా
త్రికదోర్దిగోకర్ణపంచాక్షలింగాఢ్యసానందసద్భక్తసంఘాత భృంగీశ
నాట్యక్రియానంద నందీశహస్తాంబుజోద్ఘోషితవేత్రాగ్రసంవారితాశేషగీ
ర్వాణసందోహ హాలాహలోల్లాస కైలాసశృంగస్థలీవాస నాకమర్త్య
పాతాళయసంభూతసర్వాపరాధంబులం గాచి రక్షింపవే దేవ నీ జ
డల్ పుణ్యతీర్థాళి నీకృత్రిమంబుల్ సమస్తామరశ్రేణి నీబాహునిశ్వాసము
ల్ వేదముల్ నీదు లీలావినోదంబు లీలోకజాలంబు నీదేహవారాశిలో
లోకవీచీకదంబంబు లావిర్భవింపంగ నప్పద్మజాండంబులోనున్నబ్ర
హ్మాదులా నీమహత్వంబు వర్ణింపఁగా నేర్తురే దేవ నీభూరిలక్ష్మా
రువిక్షేపమాగజాంబునట్ బ్రహ్మజాండంబు లెల్లన్ సముద్భూతరక్షోన్న
తిం జేయుఁ నీవర్తిల నూహించు కార్యంబు లెన్నంగ శక్యంబె యుష్మ

స్మహాత్మ్యంబుఁ గానంగ బ్రహ్మాదులు నేర రన్నఁ మనుష్యాదు లెబ్భం
గుల నెఱుఁగరే దేవయోగంబులుఁ జ్ఞానయోగంబులుఁ గర్మయో
గంబులుం గోటిలక్షాదులుఁ భక్తికిఁ బాటిగా లేవు నీభక్తికిఁ గూర్తు
నీభక్తికి న్నిల్తు నీభక్తియోగంబు నీమెచ్చు నీభక్తి నాకుం బ్రసాదించి
రక్షించు నాతల్లి నాతండ్రి నాదాత నాయిష్టదైవంబు నాదేహపంజర
తు నాయిమ్మ నాసొమ్ము నాపట్టుఁగొమ్మ మహాదేవ నీవేదలఁ
బ్రోవవే యంచుభావింతు సేవింతు దేవా నమస్తే జగద్వ్యాప్తహేతో
నమస్తే దయాంబోధిసేతో నమస్తే దయాబ్ధే నమ స్సోపటబ్ధే నమ శ్చం
ద్రవేణే నమ శ్శూలపాణే నమో నందికేతో నమః పుణ్యహేతో నమో
నిత్యశక్తే నమ స్సర్వశక్తే నమో మంజుకాంతే నమ స్సత్యకాంతే నమో
నంతభూతే నమః పూతగీతే నమో ధర్మయుక్తే నమ స్సూనృతోక్తే
నమో విశ్వసృష్టే నమో దివ్యదృష్టే నమో భక్తబంధో నమః పుణ్యసిం
ధో నమో భవ్యమూర్తే నమశ్శుభ్రకీర్తే నమః పుణ్యవర్తే నమః
పార్వతీశా నమ శ్శ్రీగిరీశా నమస్తే నమస్తే నమస్తే నమః॥ అని స్తుతియిం
చి యిట్లనియె॥(శా) క్షీరాంభోధితరంగరింగితపరిక్రీడాకళాగర్వవి।
స్ఫారోల్లాసమరాళ మాచవిటిగుంతఁ జేరఁగాఁ గోరునే। ధీరుండైన భ
వత్పదాబ్జయుగళీదివ్యామృతస్వాది నిస్సారం బంచుఁ దృణీకరించును మ
రుత్సౌఖ్యంబు లాసించునే॥(శా) నీశత్త్వామృతసౌఖ్యము న్మరగియు న్నాది
వ్యవిజ్ఞానని। ష్ణాతుండైన భవత్పదార్చకుఁడు సంసారంబు కాంక్షిం
చునే। చూతస్వాదుఫలోపభోగములచే శోభిల్లు కీరంబు దా। జేతః ప్రీ
తిం గేఁగు బంటెరసముఁ సేవింపఁగా నేర్చునే॥

(శా) రాకానిర్మలచంద్రచంద్రికఁ జకోరం బాత్మసంతుష్టిగా। నా
కాశంబుఁ భుజియించుఁ గాక తిమిరం బాసింపఁగాఁ గోరునే। నీకుంద
శేఖర భక్తియుక్తుఁ డెవ్వఁడు నీపాదసౌఖ్యార్థియై। యాకంజాతభ
వాదిభోగముల నత్యల్పంబులఁ గోరునే॥(మ) కరిపోతంబు తదీయమా
తృకుచ మాకాంక్షించుఁ గాకెట్లు సూ। కరవత్సోరుహదుగ్ధధారల కు

దిక్ గావించునె దేవ నీచరణద్వంద్వపయోజభక్తి గల నాకున్ ఖ్యాత్యా
త్మాస్వాదిని। జరరాజ్యాదికదివ్యభోగముల నిస్సారంబులన్ గోరునే॥
(వ) భక్తికంటెను ముక్తి సాధకంబును నీకంటె నధికంబు లేదు కావున
నీపాదపద్మంబుల మీఁది భక్తి యొకటి దక్క నామనం బన్యవరంబు గోర
దు నావిజ్ఞాపనంబు విని యవధరింపు మని యిట్లనియె ॥ (క) మందర
కైలాసాచల। కందరముల సకలదేవగణమాననీయ। మందిరపుణ్యస్థాన

(మహాదేవుండు పర్వతుని భక్తికి)
(మెచ్చియతనియందాశీర్వదించుట.)

ము। లొందక నాశిరమునందు నుండఁగవలయున్॥ (వ) మేరునగంబు
మొదలైనపుణ్యపర్వతంబులు సకలదేవతామునీంద్రహృదయారవిందం
బులు సకృద్విహారస్థానంబులు గావించి నాశిరంబునందు సకలదేవతా
మునిగణసమేతంబుగా లింగాకారంబు దాల్చి పర్వతలింగంబన నవినా
భావసంబంధంబునం బొదుభావింపవలయు నిన్ను దర్శనస్పర్శనపూ
జావిధానంబుల నర్చించువారికి నైహికాముష్మికసౌఖ్యంబులును నిత్య
కైవల్యభోగంబులు ననుగ్రహింప వలయునని వరంబు వేఁడిన నమ్మునీం
ద్రునివచనంబుల కత్యంతసంతోషవికసితహృదయారవిందుండై యమ్మ
హాదేవుండిట్లనియె॥ (క) నీవిపుడుమమ్ము వేఁడిన। యీవరము పరోపకా
రహేతువు హితముగన్। గావుననిక వొందఁదగును। ఏవాంఛితమైననీకు
నిచ్చెదననఘా॥ (గీ) అనినఁ బరమేశ్వరునకు సాష్టాంగమెఱఁగి। యంత
కంతకు సంతోష మతిశయిల్లఁ। గరపుటాంజలి నిటలభాగమునఁ జేర్చి। ప్ర
మథనాయకు నిట్లని స్తుతించె॥ (క) విశదహిమధామధరునకు। గుశరు
హాగభాగాదిమానకులవంద్యునకున్। బశుపతికి భక్తపరిషద్వశునకు శ్రీ
లింగచక్రవర్తికి జేజే॥ (క) రుశ్యాంకధరునకును ముని । వృశ్యాకారుణ
తునాదిదేవునకు జగ। ద్వశ్యాదిఫలదమూర్తికిఁ। బశ్యన్నిటలునకు శైలభ
ర్తకు జేజే॥ (క) మహితహిమకిరణధరకృ। ద్దహనాకాశానిలాంబు త

ణ్యాటవిరో। ద్బహుంవిభవత్మ భవాండో। ద్వపానకు శ్రీలింగచక్రవర్తికిజే
జే॥ (క) హరుణకనకతతశుభ్రమణిమయము। పురపరివృఢమకుటఘటిత శుభ్ర
మాణిక్య స్ఫురితపదకమలునకు గణవరునకు శ్రీలింగచక్రవర్తికి జేజే॥
(క) లాటాటనయనహుతభు। క్కీలాలాపిష్పితమీనకేతనునకు సత్కీలాలాల
తసంభవముని పోషకతాకును శైలభూతాకుజేజే॥ (క) శర్వాయక
మలజాతను। పర్వప్రముఖాను పాలపాండిత్యకళా। ఖర్వాయతే నమో
మహాసర్వాచీనాయ తేన మోమృతనిధయే॥ (వ) అనిస్తుతియించి మూ
డులోకంబులంగల పుణ్యక్షేత్రంబులు పుణ్యతీర్థంబులు పుణ్యనదులుం
బుణ్యాయతనంబులును నావిర్భవింప మూర్తివంతంబులై పుణ్యమునీం
ద్రసహితంబు గాకుండ ననుగ్రహింపుము తత్తీర్థంబులు దర్శించినవా
రికిని భిమతార్థంబులును స్వర్గాపవర్గాదిసౌఖ్యంబులును గరుణింపవ
లయునని వరంబు వేడిన నమ్మునీంద్రునివచనంబుల కత్యంతసంతోషాయ
త్తచిత్తుండై మహాదేవుండిట్లనియె॥ (క) నీవిపుడు మమ్ము వేడిన। యీ
వరము పరోపకారహేతువు హితమగు। గావుననిచ్చె నొసగెదము గుమ్మ।
భీవాంఛితమైననీకు నిచ్చెద నఘా ॥ (గీ) అనినఁ బరమేశ్వరునకు సా
ష్టాంగమెరఁగి। యంతకంతకుసంతోష మతిశయిల్లఁగరపుటాంజలి నిట
లభాగమున మొగిచి। ప్రమథనాయకు నిట్లని స్తుతించె॥ అక్షరగద్యము॥
అఖిలలోకాధార । ఆనందరసపూర । ఇనచంద్రశిఖినేత్ర । ఈ
డితామరగాత్ర । ఉరులింగనిజరూప । ఊర్జితాచలచాప । ఋ
క్ష్యాంకకోటీర। ఋూపణితోదార। ఌళితతాండవకాండ। ౡానిశ్చితా
ఖండ। ఏకశైవల్యేశ।ఐశ్వర్యనిర్దేశ। ఓంకారదివ్యాంగ। ఔన్నత్యగణ
సంగ।అంబికాహృదయేశ।అస్తోకకలినాశ।కనదహీనాభరణ। ఖలజలం
ధరహరణ। గణనాయకవిధేయ।ఘనభక్తివిజ్ఞేయ। ఙస్థూలకాలహర।చ
తురత్రిశూలధర । ఛద్మయాగధ్వస్త। జలజశిరోహస్త । ఝుషధ్వ్యాకృతి
శృంగార ।ఞవిదళగుణధీర।టత్రయాదివిహార।ఠప్రభాభాకార । డమరు
నాదవిహార।ఢక్కాతపరికర।ణప్రభాతక్ష్యాత।తత్త్వరజనోపేత । థపద

హితజనపక్ష।దహనఫాలకటాక్ష।ధరణీరథోల్లీఢ।నందికేశారూఢ॥పర్వ
తేశ్వరలింగ।ఫలదనేత్రాపాంగ।బహుళభూతివిలాస। భక్తహృత్పదవా
స।మంత్రస్తుతోదార।యక్షరుద్రాకార। రతిరాజవిస్ఫూరంస । లలితగం
గోత్తంస।వరదశీతవిశాల । శరసంభవస్ఫాల।షట్త్రింశదుపరిగత। స
కలసురమునివినుత।హరినేత్రపదపద్మ।దళితభూధరపద్మ । ఘనరవహిత
చారిత్ర।అఘలోకస్తోత్ర।శ్రీపర్వతమంగళలింగమహాదేవ నమస్తే నమస్తే
నమస్తే నమః॥ అని వినుతించి మఱియును॥ (మ) ధరసాష్టాంగము
లొందఁ బ్రమోదిలి మఱియుఁ దండప్రణామంబుతోఁ । గరముల్ మో
ళిఘటించి నిల్చి సుమనః కల్యాణసంధాయితే। పురదక్షాధ్వరఘస్మరా
య కరుణాంభోరాశయే శూలినే । గిరిజేశాయ నమశ్శివాయ యను
చు న్గీర్తించి యత్యున్నతిన్॥ ఇట్లని విన్నవించె॥ (సీ) సన్మునిబ్రాహ్మ
ణక్షత్రియవైశ్యాదికులవంతులైన దుష్కులజులైన । నెట్టి మానవులై
న నీశాన మామకశిఖరాగ్రసంవీక్ష సేయు నరుల । పూర్వజన్మార్జి
తోద్భూతకర్మణంబులఁ బరివృతంబగు మహాపాతకములఁ। బొలియించి
శుభ మిచ్చి పుణ్యదేహులఁ జేసి కైవల్యనిత్యసౌఖ్యంబు లొసఁగు।సర్వ
సర్వంసహాధర శర్వ సర్వ । కమ్రవిక్రమార్థిసుజనసంకల్పభూజ। కా
లకాలాఖ్య శివ కలకంఠకంఠ । సోమసోమార్ధధర బుధస్తోత్రపా
త్ర॥ (క) నామీఁద జంతుసంఘము । నామీఁదఁ బ్రాలుపట్టి నగసం
ఘముల్। గామితముక్తిఃధూర్జటి।ధామాధిపులై సుఖింప దయచేయు
శివా॥ (వ) నాశిఖరంబుఁ జూచిన సకలమానవులకుఁ బునర్జన్మంబు
లేక జన్మాంతరంబులం గల పాతకంబులు దొలంగి భోగమోక్షంబులు
పొందు నట్లుగా నాశిఖరదర్శనస్పర్శనము క్తిసత్రంబుగా ననుగ్రహిం
పవలయు నీసన నమ్మహాదేవుండతండు వేఁడినయాడువరంబుల నొసం
గసకలతీర్థంబులనుండ విశ్రుతంబుగాఁ బర్వతాకారంబుఁ దాల్చె నప్ప
ర్వతంబుమీఁద నమ్మహాదేవుండు పర్వతలింగనామంబునఁ బ్రాదుర్భ
వించె బ్రహ్మాదిదేవతలును దత్ప్రదేశంబుననధివసించిరి కైలాసశిఖరి

యును శుక్తిమత్తుషారనీలాచలంబులును మైనాకమాణిక్యమహేంద్రమ హీధరంబులును సైంధవకల్యాణసారంగసహ్యాగంధమాదన కింశుకశ్వే తమాల్యవంతంబులును ఉదయగిరివర్ధమానవిద్యుత్ప్రకాశనిషధపుష్ప శైలంబులును చిత్రకూటహేమకూటక్రౌంచశైలోపవనపర్వతంబులును ఋష్యమూకేంద్రకీల మలయారోహణ పూర్వవింధ్యనగంబులును మాన సోత్తరాద్రికులరాహ్యకేశశిలోచ్చయంబులును గోవర్ధన శతమేరుకుం జరమేచక పారియాత్రాది గోత్రంబులును మఱియు భాగీరథీపాతా ళగంగా- పంచనద- గాయత్రీ - శతద్రు-శోణవేదవతీ- శుక్లప్రభాస వేణీశ్వర- భవహర- కృష్ణవేణీ- మలప్రహారి - సౌగంధికాదితీర్థంబులును విరజ కౌశిక గాంధార గంధవతీ కావేరీ వరుణతుంగభద్రా ప్రయాగ కాశీసరస్వతీభోగవతీనర్మదా యమునా గయా తామ్రపర్ణీగోమతీ

—హరిబ్రహ్మాదులు పర్వతలింగంబును బరివేష్టించి కొలుచుట.—

సోమప్రభాసనందనసరయూవైతరణీ వేగవతీ చంద్రప్రభామహా నదులు మొదలైన పుణ్యతీర్థంబులును పుణ్యనదులును దత్తత్ప్రదేశం బులఁ బ్రవహించె మఱియును॥(క) శ్రీగిరిశృంగపు మస్తక। భాగంబున శి వుఁడు నిలువ బ్రహ్మాచ్యుతులుగా। నాగాప్సరమునిఖచరులు। వేగమ వసి యించి రఖిలవిబుధప్రముఖుల్॥(గీ) స్థాణునవమూర్తికచ్ఛత్రధరులలోన। వరుస నింద్రుఁడు ఛత్రంబు పట్టి కొలువ। నరస విహరించు తలవరి జ నులలోనఁ। జాల బల్ల యంచు నిచ్చలు జముఁడు గొలుచు॥(సీ) పర్వత స్థానాధిపతులలో నొనగూడి కరిముఖషణ్ముఖు ల్గదసి కొలువఁ। పర్వత నందిమహాకాళగణములు దౌవారికులలోన దరసి కొలువఁ । పర్వత ప్రాంగణపరిచారకులలోనఁ బాయక నిర్ఋతి పనులు సేయఁ। దాండ వక్రీడావిధానతత్పరులలో నిలిచి యీశానుండు నృత్యమాడఁ। బండితో త్తమసభావిప్రతతిలోనఁ। గీతిఁ జండీశ్వరుండును గీతి సేయఁ। ఇం ద్రచండాంశుతారకజ్వలనచయము। ఖండదీపంబులై గలసి వెలుఁగ

క॥ (క) లంగజజలంధరాసుర । భంగంబులు నంధకాదిభంజనములు ని।
బ్బంగిఁ బదికొండు గతులను। భృంగీశ్వరుఁ డాడు భూమి భృంగుపై కెల॥
నక్ । (సీ) షడ్జంగతికి మచతుశ్శరీతుణములవిశతచతుర్విధవిభ్రమనుల్పదో
విలాసములఁ జతుష్షష్టిగతులముప్పదిమూడుహస్తకాస్ఫాలనములఁ । ద
రళసప్తస్వరతానటవ్యాప్తిని దశవిధకర్ణావధానములను । శోభితత్రి
విధవత్త్రివిలాసంబులనభిరామమిరుదియభినయములఁ । దరుణకేళిహం
సగతులమాతంగగతుల । లీలవాహతగతులనువివిధగతుల । నిలిచియు
చ్చురకాంతలునృత్యవిద్య । మెలఁగుచుందురుమర్త్యభామినులఁగూడి॥
(శా) ముక్తాంటంభజిఘ్నందువేళలగతుల్ మోయంగనాట్యక్రియల్ ।
నిక్కాంబుగఁ బచరింతురిందువదనల్ నేర్పుగ విడంబింపఁగ c । జిక్కాగ
మదలకాహాళధ్వనిగతుల్ ఝుంఝుంఝుణాత్తుత్తుతా । ధిరంధింధిమిత
కిటాతోనకధిమింధీ యటచు ఘూర్ణిల్లఁగన్॥ (శా) పంకేజాతులు న
ర్తనంబు పటహప్రశ్వాణవీణారటల్ । ఘంకారార్భటమర్దళధ్వనిథ
మద్ధకాహాడుకామహా । ఝుంకారానకజఝర్ఝర ప్రకరఝుంఝుం
ఝుల్లరీనిక్వణ । ఝ్ఝాంకారంబులు మ్రోయ శ్రీనగముపైఁ బ్రాహ్మాది
కాలంబునన్॥ (సీ) మునులలోఁ గస్త్యముని దధీచ్యాదులు గలసి దే
వొద్దు శంకరు భజింప । భక్తులలోపలఁ బ్రముధాదిపతు లెల్ల సత
తలింగార్చనాసక్తి నిలుప । సంయమీంద్రులఁ గూడి సరసిజప్రోక్త
లఁ బుండరీకాతులు పూజచేయఁ । బురధేనువులలోన సురధేనువులు

—(*) బ్రహ్మాదులు పర్వతుని శ్లాఘించుట. (*)—

నిల్వఁ దరులలోపలఁ గల్పతరులు బెరయ । నేడు సాగరములను న
వ్యేదు దీవు । లానగోపరిసకలదేశాంతరమున । నడఁగు నుర్లోక
ములు సచరాచరములు । బరగు సచరాచరంబుల భాతి నిదిని॥ (సీ)
ఇదియ క్రీడాస్థానమింక మాకనుచును సనకాదిమునులను నంస్తుతింప ।
గణుతింపఁ బ్రత్యక్షకైలాసమిది యని బ్రహ్మాదిసురలెల్లఁ బరిణమింప ।
శివపూజనక్రమాచిత్రితపక్రియలకుఁ జనును మాచిలభక్తసమితి తొల్లఁ

శ్రీ.త్వత్పాదాబ్జు సేవింపఁ గంటిమి పర్వతేంద్రు నితపఃఫలమువలన । ననుచుసంతోషమునగాత్రమాత్రికల్వ । వామదేవాదినారదవత్సగర్గ । మునులు తమలోన సంతోషములు ఘటిల్లఁ । బ్రస్తుతింపుచు నిట్లని పలికి రంత॥ (క) శ్రీవాణీశసురేంద్రులు।నీవిధమున నిరుపమేను నానిమిషకోటుల్ । దేవాధికారములుగల।దేవత శివరము వేడఁ దెలియరు బుద్ధిన్॥ (మ) తనయున్ గన్న శిలాదమౌనియు మహాధన్యుండు సత్పుత్రులన్ । గనినన్ లోకహితార్థియై యటఁ బితృవాక్యస్ఫూర్తిన్ ఘనంకత్వరున్ । గని పెంపన్ గడు తెన్నగాదె చలమే కష్టంబుదుష్పుత్రులన్ । గనదే సూకరి పోతమున్ గరిపరిహారంబు శోభిల్లునే॥ (మ) కనియెన్ బుత్త్రు శిలాదమౌనియ పురాగణ్యుండు మాయయ్య దా।కనియెన్ బుత్త్రుని భక్తవర్ధనకళాకారప్రభావోదయున్ । కనియెన్ బుత్త్రుని లోకపావనపరిహారక్రియామార్గమున్ । కనియెన్ దర్శనముక్తిసత్త్రము ధరం గావించె బ్రహ్మాదిగన్॥ (ఉ) నైష్ఠ్యమతోఁ గులద్వయవినిందితులై శివభక్తిహీనులై । కొయ్యతనంబునన్ దిరుగు కొయ్యల నెన్నఁగ నేల వారలన్ । దయ్యె మెఱుంగు భక్తజనతత్పరుఁ బర్వతపుణ్యమూర్తి మా। యయ్యను లోకపావనుని నాత్మఁ దలంచిన ముక్తిచేకురున్॥ (క) పరమేశ్వరవిమలకృపా । పరమసుధాసారసిక్త పావనమూర్తిన్ । గరుణారసతోయదము ।బరహితగుణరత్నవార్ధిఁ బర్వతుఁ దలఁతున్॥ (గీ) తత్పరత్వంబు సంధిల్లఁ దపముఁ జేసి। శంభు దేహంబు శాంభవి సగముఁ బడసెఁ। బర్వతుండను మాహితపంబుఁ జేసి।దర్పకారాతి దేహ మంతయును బడసె॥ (వ) అనిన వేదవ్యాసుండు తరువాతి కథావిధానం బెట్టి దనిన సనత్కుమారుం డిట్లనియె॥ (క) సేవాగతసురకోటీ । రావిష్కృతరత్నకిరణరంజితచరణా । శ్రావకనుతిగంగాభర్తః।పావనితజగజ్జాంగ పర్వతలింగా॥ (శా) బాలేందుద్యు

—(*) ఆశ్వాసాంతము. (*)—

తిభాగాగభూభిన్నీత్యర్థివిధ్వంసికా । బాలవ్యాఘాత నేత్రపక్షిణ

దిశాబాధోధివీచీపయః ఫేలోత్తుంగతరంగరంగితపరిక్రీడానఘస్వర్ధ్వసా
స్థూలాంగోరగరాట్ఫణామణికళాశుంభద్భుజామండలా॥

(మాలినీవృత్తము.)

ఖరకరశశినేత్రా గర్వితానంగజైత్రా । సరసధనదమిత్రా శైల
కన్యాకళత్రా । విరసదనుజనాశా విశ్వలోకప్రకాశా । పరమసుఖ
నివేశా పర్వతాధీశ్వరేశా॥

గద్యము॥ ఇది శ్రీమల్లికార్జున కృపాలబ్ధమేదురాష్టభా
షావిశిష్టశివయోగవర్య శేషనాథార్య ప్రణీతం
బైన శ్రీ పర్వతమహాత్మ్యంబు నందు
ద్వితీయాశ్వాసము.
శ్రీసాంబసదాశివార్పణమస్తు.

శ్రీరస్తు.

శ్రీగణాధిపతయే నమః.

శ్రీపర్వతపురాణము - తృతీయాశ్వాసము.

(క) శ్రీశైలపుణ్యమహిమము। లాశైలతనూజవినుచు నానంద సుధా। రాశిరసకేళిఁ దేలుచు। నీశానుఁ జూచి త్రిభువనేశ్వరి పలికెన్॥ (క) శ్రీనగమునఁ గల పుణ్య। స్థానంబులఁ బుణ్యతీర్థతతులన్ దెలియం। గా నానతి కృపఁ జేయుము। గానామృతరసవిలోలకరుణాపాంగా॥ (వ) అనిన నమ్మహాదేవుండు పార్వతీదేవికిఁ గృపాయత్తచిత్తుండై యిట్లనియె॥

—(*) పర్వతశిఖరాష్టకతీర్థతన్నామతత్ఫలంబులం దెల్పుట (*)—

(సీ) పర్వతభూమి ముప్పదియోజనంబుల వెడలువు నిడువుఁ దద్విస్తృతంబు। కమ్రజనాభీష్టకామ్యప్రదైశ్వర్యధన్యంబు లగు చతుర్ద్వారములును। గామితఫలసిద్ధి కారణసౌఖ్యసాధ్యము తొమ్మిది యుపద్వారములును। షోడశసంఖ్యాతశోభితాలంకారకర్ణంబులగు గవాక్షములుగలిగి। భుక్తిముక్తిస్థలోపేతపుణ్యతీర్థ। శక్తిభైరవదేవతాసంయుతీంద్ర। పావనాశ్రమశివలింగపరికరాఢ్య। శిఖరశోభావిలాసంబు శ్రీనగంబు॥ (క) శిరిగిరిశిఖరము లెనిమిది। సరసిరుహభవాండతీర్థసారము లెల్లన్। వరుసగిలు మాడిపుణ్య। స్ఫురణంబున నితరగిరుల పురులం దెగడున్॥ (క) అయ్యెనిమిది శిఖరంబులు। ముమ్మ్యెనిమిది నదులు సకలమునిసేవకపా। నియ్యంబులకలిమి నిగమ। నియ్యామృతరసవిభాతి నెలకొనియుండున్॥ వచనము॥ మొదలిశృంగంబున సానందియు నందియు - శుక్లయు - ననునామంబులుంగలిగి తీర్థత్రయంబు ప్రవర్తించు రెండవశిఖరంబున గోమతియుఁ గీతాయుఁ గళయునను నామంబులుం గలిగి తీర్థంబు ప్రవహించు మూడవశిఖరంబునఁ దామ్రయు-జాహ్నవియు-విచిత్రయు ననుతీర్థంబులు

సంధిల్లు నాలవశిఖరంబునఁ ద్వారవతియుఁ జారుఘోషవతియు నరుణియు న
నుతీర్థంబులు వెల్లివిల్లు నైదవశిఖరంబున జ్యోతియు జయయు విజయయు
ననుతీర్థంబులధివసించు నాఱవశిఖరంబున నక్రియయు బృథువును, వర్చి
స్మతియును ననుతీర్థంబులు విలసిల్లు నేడవశిఖరంబున జ్యోతియు వర్చియుఁ
జతుర్వక్త్రియును ననుతీర్థంబులు వసియించు నెనిమిదవ శిఖరంబున సుభ
వయు క్షేమయు శుక్లయు ననుతీర్థంబులు ప్రవహించుఁ దత్తీర్థంబులఁ
గృతస్నానంబులైన మానవులకు నశ్వమేధసహస్రంబులును వాజపేయశ
తంబును జేయుఫలంబుసిద్ధించు నాశిఖరంబు లెట్టివియంటేని॥ (సీ) వై
డూర్యశిఖరంబు వాసవసేవ్యంబుఁ ద్రిపురాంతకం బనఁ దేజరిల్లుఁ।
బశ్చిమశిఖరంబు బ్రహ్మేశ్వరంబంచు మునిజనులఁ డెందు బరిఢవిల్లు।
మాణిక్యశిఖరంబు మర్త్యగణాకీర్ణ మది మహేశ్వర మందు రభినుతంబు।
వైభవాన్వితము ప్రవాళశృంగంబును బుష్పశైలము మరుత్పూజితంబుఁ।
భావనాకార తాపసప్రకరభాస్వ। దమరవిద్యాధరాప్సరోయక్షసిద్ధ। కి
న్నరోరగగంధర్వఖేచరేంద్ర। సేవ్యమానంబు శ్రీశైలశిఖరరాజి॥ (సీ) ఈ
డితస్కంధసోమేశ్వరంబును రాజ్యశృంగంబు నందు వసించు గుహుఁ
డు। మొదలి శృంగము దేవమునిగణోపాస్యంబు వది హేమశిఖరంబు
నభినవంబు। మరకతశృంగంబు మధువైరి నిలయంబు నది మహాబిల
నాము మతిశయిల్లు। నానంది మండలం బది వజ్రశృంగంబుఁ బ్రమథుల
లోనంది పరిఢవిల్లు। భావనాకార తాపసప్రకరభాస్వ। దమరవిద్యా
ధరాప్సరోయక్షసిద్ధ। కిన్నరోరగగంధర్వఖేచరేంద్ర। సేవ్యమానంబు
శ్రీశైలశిఖరరాజి॥ (వ) అని మఱియును॥ (సీ) వసుమతి యను మునీశ్వరపు
త్రి సుకుమారి కలహంస గామిని కంబుకంఠి। యుప్పవతమున నయ్యం
బుబింబానన తరలాక్షి యత్యుగ్రతపము చేయఁ। బంకజాసనుఁ డంతఁ
బ్రీత్యాత్ముఁడై నిల్చి యంబుజానన వరం బడుగు మనిన। వసుమతి నాపేరు
వినువారి మది నెల్ల శ్రీనామ మొసఁగు మీప్సితము నాకు। ననినఁ గ
మలాసనుండు వరం బతి వరొసఁగినట్టి శ్రీదేవి యపుడు నీయద్రి మీఁద।

—॥ కార్తికాదిమాసంబులందు శ్రీగిరికిఁ జనిన కలుగుఫలములు. ॥—

బరఁగ లేశ్వరుఁ డాయక భక్తిఁ గొలువ। శ్రీనగం బన జగతిఁ బ్రసిద్ధ మై
న్యు (క) మనుజుఁడు కార్తికమాసంబున నిశ్చలతత్పరత్వమున శ్రీనగ
మెక్కి। కనుఁగొనినంత గలుగును। ననఘునకును వాజపేయయజ్ఞఫలం
బుల్॥(క) పేసరక మార్గశిరమను। మాసంబున శ్రీనగంబు మనుజుఁడు
గనినన్। జేసిన దురితము దొలఁగును; భాసిల్లును పౌండరీకబహుమఖఫల
ములు॥ (గీ) పుష్యమాసంబునందు నేర్పరుఁడైన। పర్వతంబున కేగిన
పావనాంగుఁ। డగును పాతకనిర్ముక్తుఁ డగును బుణ్యు। డతఁడు పొందు
ను నతిరాత్రయజ్ఞఫలము॥(గీ) మాఘమాసంబునందు నేమనుజుఁడైన। శ్రీ
నగంబున కేగినఁ జేర వెఱచు। నఘసంఘంబు రాజసూయాధ్వరముల।
సేయు ఫలములఁ బొందు నిశ్శ్రేయసంబు॥(క) కృశకృత్యుఁడైన నరుఁ డీ।
క్షితి ఫాల్గునమాసమునను శ్రీగిరి కరుగన్। పాతకల్మషుఁ డగుఁ గలుగును।
నతనికి పౌండరీకమహాధ్వరఫలమున్॥(క) మధుమాసంబున శ్రీగిరి। విధి
యుక్తముగాఁ గఁ జూచు విమలాత్మునకున్। బ్రథితశుభంబులు చేకురు।
నధికం బగు బహుసువర్ణయజ్ఞఫలంబుల్॥(క) వైశాఖమాసమున నా।
శ్రీశైలముఁ జూచు నతఁడు జితమోహాతమః। పాశుఁ డగు నతఁడు గోవుల।
వేశలమతులకును నొసఁగు పెంపు వహించున్॥(గీ) శ్రీనగంబున కెవ్వం
డు జ్యేష్ఠమాస। మునఁ బ్రయాణంబు సేయున పుణ్యునకును। వాంఛితా
ర్థంబుఁ గోటిసువర్ణదాన। ఫలము సిద్ధించు సకలశుభంబు లొందు॥
(క) జను వెవ్వరేని నియతం। బునఁ జని యాషాఢమాసమున శ్రీనగమున్।
గనుఁగొనినఁ గోటిగోవుల। ననఘున కొసఁగంచు ఫలము నప్పుడ కలుగున్॥
(క) వెండియు మనుజుఁడు శ్రావణ। కాండంబున శ్రీనగంబుఁ గనుఁగొని
నంతన్। బండితునకు యోజనములు। పండిన చేనిచ్చునట్టి ఫలములు గలు
గున్॥(క) అతిభక్తి భాద్రపదమున। గతిఁగొలుకును నరుఁడు శ్రీనగంబున
కరుగన్। గుతుకమునఁ గోటిగోవుల। గృతమతులకు నిచ్చు తత్సుకృతము
ను గలుగున్॥(క) అతిశయనియతవ్రతసం। యుతుఁడై శ్రీనగము నాశ్వ

రయుఁ జనునఁ బూజల౯। మహిమంతునకును వేల్పర। నతివల నపీడంబు ఫలము
మాత్స్యము గలుగు౯॥ (క) సిరిగిరి కరిగిన మనుజుం। డరుగును నాందోళికా
శ్రీపర్వతలింగమునకు నుపచారములు సేయువారికి గలుగుఫలము:
దియానంబునఁ గాంచనగిరికి హేమచామర। వరరత్నచ్ఛత్రముఖ్యవైభ
వయుతుఁడై॥ (క) పరమేశు నభవుఁ గమ్మని। విరుల౯ బూజించు నతఁడు
విభవము లందు౯। సురమస్తకధృతపరజః। పరిషేకోజ్జ్వలితపావపద్మా
స్వాతఁడై॥ (ఉ) గంగను దాన మాడి కలకంఠుని శ్రీగిరిమల్లికార్జును౯।
మంగళగీతవాద్యమహిమ స్తవపాఠము లుల్లసిల్లఁగా। సంగతిఁ బూన్చ
మర్త్యులకు సౌఖ్యము లెందును నందఁగల్గు వా। రాంగన లట్ల చేయు
దు రనంతవిలాసులు ముక్తికామినుల్॥ (శా) దుత్తూరంబుల బిల్వపల్లిక
ముల౯ ద్రోణాదిపుష్పంబుల౯। దత్తశ్వేతలమల్లికార్జునుని నేకస్వాం
తు పూజించిన౯। దాత్తు న్వారికి ముక్తికాంతనులు నస్తోకంబులై శ్వర్య
ముల్। బత్తుల్పంకజసంభవాదు లివి సౌభాగ్యప్రభావోన్నతుల్। (క) పర
మేశ్వరుఁ బంచామృత। పరిషేకమహాపహారభజనపరుండై। నరుఁడ
హొందు సకలజగతీ। పతివృథరాజ్యాభిషేకబహువైభవముల్॥ (క) మల
హారు గుడి గోమయమున। నలికిన మర్త్యుండు నలఁదు నటఁ గస్తూరీ।
మలయజపంకము దివిషజ్జలజాయతలోచనాకుచద్వయవీథి౯॥
(క) శ్రీరాజధరుని రమ్యా। గారముఁ గప్పించి నట్టి ఘనుఁడు సుఖించు౯।
దారాచలకంధరశృం। గారపాత్రసాదరుద్రగణముల నడుమ౯॥ (మ) ర
తిపధ్వంస మహేశ శంకర శివా రాజార్ధకోటీర యం। చిరభక్తి౯
బ్రేలుచుండు నెప్పుడు మహాయత్నంబుతో నాతఁడా। చతురాస్యాదిని
లింపపుంగవులు హస్తాంభోజముల్ మోడ్చి సం। స్తుతి సేయ౯ విహరిం
చుఁ దారగిరిపై శుంభద్గుణశ్రేష్ఠుఁడై॥ (క) శివ భవ వరదను పఠనా।
రతములు రై పల్యారాజ్యరవణీయమహా। స్వనడిండిమధగాంచనక. విని
ఘాఘటిఝల్లరినవీనస్వరముల్॥ (క) నగరాణ్ణిలయుని దేవాము। నగ
ము తపోధనముచేత జట్టిగఁ గాని ను। జ్జగములను వెలసియుండును। న

గమిత శ్రీగిరిని నఖిలనారీమణియై॥(క) యీ క్షేత్రము నిగమము లావృత। క్షేత్రము గంధర్వదివిజసారసనయనల్। భక్తులు దివ్యావృతములు। భక్తులు భిక్షాదిసురలు భ్రమరాంబికకున్॥ (వ) అర్ధనారీశ్వరియును భ్రమ

(*) శ్రీశైలతీర్థమాహాత్మ్యంబులు సనత్కుమారుండు కృష్ణద్వైపాయనునకుఁ జెప్పుట. (*)

రాంబికయును శ్రీశైలంబునకు నాలుగుక్షేత్రస్థానంబులు తదీయమందిరంబు లనిశ్చలచిత్తులై తపంబు సేయువారికి సకలమనోరథార్థసిద్ధులు సిద్ధించు నని తెలుపు శ్రీశైలతీర్థమాహాత్మ్యం బెట్టి దనిన॥ (క) శ్రీగంగాశంకరము క్తిక। భాగామరదీర్ఘికాంబు పావనకరణ। ప్రాగల్భ్యోన్నతి మెఱయును। నాగద్దెగ భావిపావనాంభఃకణముల్॥ (చ) సమధికభుక్తిముక్తి విధుఁజాలిన గద్దెగ బావివేణికా। విమలవయఃకణచ్ఛటలు విస్తరిలి లలద్రస్రరించు నక్రమలభవాండమధ్య పరికల్పితపుణ్యవసుంధరాతలోద్గమబహుతీర్థవాలహారి ఘట్టసముద్భవపావనంబులన్॥ (క) ఆ మల్లికార్జునేశ్వర। నామప్రఖ్యాతిపావనస్ఫీతపయో। ధామమగుమల్లిగుండము। భూమిఁ బ్రసిద్ధంబుఁ బొందెఁ బుణ్యోన్నతులన్॥ (వ) తత్తీర్థంబునం గృతస్నానులైన మానవులు ముక్కన్నును జడముడి జంధులు ను మొదలైన రుద్రచిహ్నంబులు గల ప్రమథాధీశ్వరులై సారూప్యపదం బుం బొందుదురు తత్సమీపంబున॥(క)కుండీమండనభైరవ। ఖండీపరివేష్టిత ప్రశంసితపుణ్యా। ఖండీకృతఘనఘంటా। కుండీతీర్థంబు జనులకున్ శుభమొసగున్॥(క)ఘంటాసిద్ధేశ్వరునకు। ఘంటాంకునవంగశౌర్యలుంఛనసేవా। ఘంటాపథపరివర్తక ఘంటాకర్ణాఖ్యకర్ణకరగోకర్ణుల్॥ దర్శించి॥ ఘంటికామంత్రశుద్ధోదకంబులందు। స్నానమొనరించి తల్లింగదర్శనంబుఁ। జేయుజనములు నభిమతసిద్ధులొంద బ్రహ్మహత్యాదిపాతకప్రతతిఁ దొలఁగు॥ (క) కోటీకశీతభానుని। హాటక... దేవతాధీనమన। శ్చాటుపదనిలయాద్రిపురని। శాటాహ్వాంకాళి... (గీ) భక్తిదర్శించుజనులకుఁ బాపముచునిశ। మఖిల... ... యుల్లు। నరులు తత్తీర్థము

నంగ్రుతస్నానులైన। సకలకామ్యార్థతతులను సంభవించు॥ (క) తుం
డములు పుణ్యతతులు ప్రచండములఘములను దోలఁ జననాంబుజవే। దిండ
ములు చంద్రభాస్కర। కుండము లనిశంబుఁ గేలిఁ గొనుఁ డెరవనులన్॥
(క) భావితతాపసతీర్థక। సేవకులకు వాంఛితార్థసిద్ధుల నొసఁగున్।
లావుకవరాహకుండే। భావుకవిదిశంఖచక్రభవకుండంబున్॥ (క) దు
ర్మదబహుజన్మాంతర। కర్మోద్భవదురితపాశఖండనకలనా। నిమ
గ్నపుణ్యఫలదము। కమారీశ్వర మభీష్టకారణమనఘా॥ (క) నిమజ్జనపు
ణ్యోన్నతిచే। శమదపరఫలవిశేషసామర్థ్యములన్। నిమిరంపఁ జాలు
తీర్థము। కమారీశ్వరము సాటిగలదే జగతిన్॥ (క) హాటకశైలధను
ర్ధరు। నాటవికప్రకరసేవ్యు నాదివ్యసరి। జ్జూటీకుడుంగసంగుని। హాటకశి
వలింగదేవు హరునీక్షింపన్॥ (గీ) తొలఁగుదురితంబు శుభములు తోం
గలించు। హాటకేశ్వరతీర్థంబునందుఁ గ్రుంకి। పంచపల్లవధారాదిభవ్య
తీర్థ। సేవకంబుల నిష్టార్థసిద్ధులొదవు॥ (శా) శ్రీమద్భోగవతీసంస్ర
తుల నాశ్రీకోటిలింగాచలం। బామందాకినికిన్నరేశసదనం బాపుణ్యగం
గాచల। స్తోమంబున్ శిఖరేశ్వరంబు భువనస్తుత్యంబులత్యున్నతి। ప్రేమం
జూచిన మర్త్యకోటికి శుభాభీష్టార్థముల్ చేకుఱున్॥ (మ) బలపద్దో
షలతాలవిత్రమములగున్ బాతాళగంగానదీ। జలముల్ ప్రోత్తరిసేయు న
కల్మలసంజాతాండమధ్యావనీ। స్థలకేదారగయాప్రయాగహిమవ
ద్వారాణసీసేతుమే। ఖలకన్యాయమునానదీసలిలరంగత్పావనక్షేత్రము
లన్॥ (సీ) అనిమిషలోచనయానవర్ణసనాభి పృథుగర్భాంగ స్తనఫేన
హార। శృంగారసైకతశ్రీజఘనస్థలివికచపద్మాననవిద్రుమోష్ఠి। కంబుకం
ధరిమధుకరనీలకుంతలి యాంభోజవృష్పరహంగరాగ। మహనీయకల్లోల
మానికాకరయుగ్మ యభిరామనవకలహంసయాన। గురుశైకైవసినో
ప్పుపాతకవిభంగనగసటోత్సంగ దురితపన్నగవిహంగ। భవశిరస్సంగ
సేవితపావనాంగ। తరళతరంగ తుంగ పాతాళగంగ॥ (క) గంగ
లోపల నక్కఱ ఱకంఠమూర్తి। పాదపద్మంబులుండుఁ దత్ప్రాంతమున

ను । నఘహారంబగు యమకోణ మనఁగ గలదు। అచట ధర్మంబుఁ జేసి
న నక్షయంబు ॥ (క) గతికొఱకు భక్తితత్పరు। చతురుండై రుద్రపాద
సన్నిధి యందుఁ । బితరులకు నన్న మిడినను। సతతముఁ బిత్రుకోటి క
ధిక సంతృప్తి యగున్॥ (క) ఆయమకోణము దూర్పన । నాయతమ
హీమమున మూలు నట మత్స్యేంద్రుఁడు గాం। గేయప్రాసాదాలయ। భూ
యష్టపరేత రాజ్యభ్రరతోరణమున్॥ (క) గంగాస్నానము సంతత। మం
గళకారణము జనకమాతృకుల వ్యా । సంగదురితాపహరణము । గం
గాస్నానంబు మోక్షగతి హేతు వగున్॥ (శా) గంగాతీర్థములందు సై
కతపరిపారరస్థలస్థాయియై। గాంగేయాద్రిధనుర్ధరున్ ఫణిపతిగ్రై
వేయసౌగంధిక। త్వంగద్బిల్వపయోరుహాంబుల మదిన్ దాత్పర్యభక్తిక్రి
యా। సాంగత్యంబున గొల్చు పుణ్యులు గదా సౌభాగ్యభాగ్యోదయుల్॥
(శా) సాహంకారవిహారనీరపటునాట్యారంభసంరంభముల్ । మో
హధ్వాంతవిఘాతసంయమిజనామోదస్తుతిధ్యానమ । త్యూహాపోహా
పురాణశాస్త్రప్రవచనోద్యుక్తప్రతీరంబులన్ । వాహుళ్యంబుగ నీకెయొ
ప్పును గదా పాతాళగంగానదీ ॥ (వ) అని స్తుతింపుచున్న సనత్కు
మారుం జూచి వేదవ్యాసుండు తరువాతి కథావిధానం బెట్టిదనిన న
మ్మునీంద్రుం డిట్లు లనియె॥ (క) పాదపకాష్ఠజ్యోతి। ర్వాదవయస్తం
భవశ్యవజ్రిశరీర। ప్రాదుర్భామౌషధసం । వాదనములు చంద్రగుప్త
వనపర్వతముల్॥ (క) తొమ్మిది కదళీవనములు । దొమ్మిది సరభూ
రుహములుఁ దొమ్మిది బిలముల్। దొమ్మిది యమృతపు బావులుఁ। దొమ్మం
డ్రిపురాధిపతులు దొంబరలయుక్తుల్॥ (క) మదలీలాశుకకోకిల। పద
లీన్వ్యూహపాదపస్తబకశిఖా। సదశీరవగానాంచిత । కదళీవనశోభితము
లు కడు నద్భుతముల్ ॥ (శా) ధూమాంహోనిలభుగ్భుజంగము మ
వాంభోజాతమాతంగమున్ । ధీమద్యోగిమనోనిషంగము మరుద్వ్యాఘ్ర
హోత్సంగమున్ । సామర్థ్యోన్నతిదిక్కుడుంగము మునిస్వాంతాబ్జ
సంసంగమున్ । శ్రీమత్పర్వతశృంగమున్ బరిచితశ్రేయోంగనాసంగ

ముగ॥ (క) అటఁ జని శిఖరముఁ జూచిన।సటఁజూడఁడు నర్కుఁడునిర్భ
రాటోపకళా । కుటిలయమరాడ్భయంకర।చటులభ్రుకుటీకృతోగ్రస
మరముఖంబుగ ॥ (గీ) ఇట్లు శిఖరంబుఁ గనిశిఖరేశలింగ। దర్శనంబు
నసకలపాతకము లెల్లఁ।బాయుశుభములు పొందునెప్పంచజనున। కేమి
తక్కె వల్యానిత్యసౌఖ్యములు గలుఁగు॥ (క) ధరణి నుత్తరద్వారతీర్థము
లలోనఁ।బుణ్యాతమములు సర్వేశపుష్కరంబు।లనెడి నదములుపావనా
యతమహాత్వ।మహిమవర్ణింప నరిది పద్మజునకైన ॥ (శా) శ్రీపంచా
ననభక్తసంఘ మెపుడుగ సేవింపఁగా భూమిభృ। చ్చాపశ్రీకరనామశ
క్తివెలయఁగ సర్వేశతీర్థంబునగ । బాపాస్వితులుఁ గ్రుంకిరేని యొ
డలగ బంకంబు సంధించు ను।స్వాపశ్రేణులు గ్రుంకనీఫలశుభప్రాప్తియం

—(*) సర్వేశపుష్కరిణిదులమహిమ. (*)—

బు తోయంబగుగ॥ (క) దుర్వారదుష్టదుష్కృత। దుర్వహగర్వాప
హారణలోయమహాత్వ। భవప్రవాహశక్తిని । సర్వేశ్వరతీర్థమున
కు సరియే నదముల్॥ (మ) మునిజశ్రేణులు దానమాడను శిలామధ్యం
బుపై నిల్చినగ । ఘనదుష్కర్మరులైనఁ బైఁబడకఁ దద్ధాత్రిహోపాప
కంఠరంబులగ। జన లంఘించితొలంగు పుణ్యులపయిగ సంధిల్లవర్షిం
చున । ద్దినకృత్యంబు పవిత్రపుష్కరమహాతీర్థాంబుధారావళుల్॥
(ఉ) నిష్కపటప్రవృద్ధజననిర్మలచిత్తవికాసభావనా । విష్కృతతీర్థ
సారకు నవీనపవిత్రమహాత్వ్రపూరకుగ।దుష్కృతకర్మదుర్భవవిధూ
తవిచారకుఁ బుణ్యసిరకుగ।పుష్కరతీర్థసారకుఁ బ్రభూతవిహారకుసా
టియేనదుల్ ॥ (క) ఘోరాఘధారుణీధర। ధారాధరదాహశస్త్రధా
రాఘురసా।ధారణమహిమోజ్జ్వలజల । ధారగ బుష్కరమహానదము
పెంపొందుగ ॥ (వ) ఈతీర్థద్వయంబును మనుష్యుల పుణ్యపాపంబు
లేపర్చి తత్క్షణంబ శుద్ధాత్ములం జేయు నెండియు॥ (క) లాలసదు
గ్రాభైరవ।జాలప్రఖ్యాతతీర్థసారము ముక్తి । శ్రీలలనాముఖముకు

రము.।ఏలేశ్వర మఖిలలోక హింసిత మనఘా॥క॥తొమ్మిది దుర్గాలు న
రుపైన।దొమ్మిది నరసింహములును దొమ్మిది గిరులున్। దొమ్మండ్రబు
ధ్ధైర్యవులుఁ॥ తొమ్మిది లింగస్థలములు దుష్కృతహారముల్॥ఉ॥ పంక
జగర్భ విష్ణుబలభిండనాఖ్యాపదంబులన్ నిరా।తంకసమస్తభోగములు
చారగనిచ్చు మనుష్యకోటికిన్। శంకరుగిర్యమందిరము సర్వమనోహ
రిసౌఖ్యదంబు పా।లింకదు సాటి విశ్వవిపులస్థితి నెన్నఁగ నెవ్వి దీర్ఘ
ముల్॥ క॥ శిలి చిర కామితఫల।జాలము లనిశంబుఁ బంచజలకు నా
సఁగ।జాలిన పుణ్యస్థల మగు।పాలంకకు సరియె యితరభవ్యస్థలముల్॥
(క)అహహ మహిమాకర తత। సహితశివప్రమథదివిజసంయమిపరుషా।ద్భు
హుపుణ్యాకరము ధరణి।మహి శ్రీమండలము నందిమండల మనఘా॥(క)
నవనందిమండలంబులు। నవకుండికతీర్థపావనస్థానంబుల్। నవనందికే
శ్వరులు నఖిలభక్తులు ముక్తులిడు సనాతనమూర్తుల్॥(వచనము)
నందికేశ్వరుండు తపంబు చేయు మహాత్త్వంబున నందిమండలంబు నామం
బమ్యనకూడ వర్ణించు సమస్తజంతువులకును నపవర్గసౌఖ్యంబులు
గలుగు నానందిస్థలంబులును దత్తీరంబులు దర్శించిన మానవులకుం గా
మితార్థంబులును భోగమోక్షంబులుఁ గలుగు నెండియు॥(ఉ) శ్రీనగ
కంధరంబుల వసించి చరించు పుళిందబృందముల్। భూనుతభోగమోక్ష
ములఁ బొందఁగఁ జూచి నిలింపసంఘముల్। శ్రీనిలయాభిరామ మగు శ్రీ
గిరి మీఁదఁ జనింతు రట్టులు। మ్మానితనాకసౌఖ్యమహిమంబుల నెల్లఁ
దృణీకరింపుచున్॥(మ)కలనారంభమనోరథాంబువులు రాగద్వేషఫేనం
బులున్। మలమాయామయజంతుసంఘములుఁ గామక్రోధకల్లోలము
ల్।కలుషావర్తము లంగభోగతటముల్ కల్పించు జన్మాంబుధిన్।జలబిం
దుక్రియ దాఁటు మానవుఁడు శ్రీశైలస్థలస్థాయియై॥(సీ)ఎందటికైనను
నిచ్చుమాఖులఁ దాల్పఁ దరుణేందుకళ లెన్ని దాఁచినాఁడొ। యెందటి
కైనను నిచ్చు నెకడు కోడె లాల కోడియ లెన్ని వేలు గలవొ।యెం
దఱికైనను నిచ్చు హాలాహలకస్వంబు లవి యెన్ని గలవొ కాని। యెం

దటికైనను నిచ్చు భూషణములు కాకోదరము లెన్ని గలవో కాని। శ్రీ
నగంబున సజ్జుశ్రేణి మీఁద।వాంఛ యెట్టిదో తాన పవర్గ మొసఁగు।
నాశ్రితానుజ భూరుహం బగునో కాదో।విశ్వనాథుండు శ్రీపర్వతేశ్వ
రుండు॥(చ)మశకపిపీలికాశలభమత్కుణకోటిపరాజి శ్రీగిరిన్। విశసన
మొందు మీఁద సతవిశ్వవరుత్త్వముఖాసురచ్ఛటా। కుశరుహరాగరత్న
రుచికుంభిత మౌళివిరాజితాంగులై। శశిధరపార్శ్వభాగపరివర్త్వము
ధాధిపు లౌదు రున్నతిన్॥
(క)కరి కరిచర్మము గట్టును। హరిణియు హరిణంబుఁ బట్టు నహి యు
హిఁ దాల్చున్। ధరియించు శశిని శశకము సిరిగిరిఁ గలజంతుమహిమఁ
చిత్రము గాదే॥(క)మంచిది మహేంద్రికీలము। పంచాస్యన్ జంచుఁ జే
సెఁ బర్వతముని దాఁ।జంచులఁ బరిచాస్యులఁ గా।వించున్ విన మొందు
నిట్టి విస్మయమహిమల్॥(క)చెంగటి గడ్డిక బావియు।ముంగలి పాతాళ
గంగ ముక్తివధూటీ। సంగము శిఖరేశ్వరమును।సంగతి గల శ్రీనగంబు
సరియే నగముల్॥(క)లక్షకుఁ గేదారంబును।లక్షద్వయమునకుఁ గాశిలా
గున గయలో।లక్షకు నేడింటికి మఱి। భిక్షము శ్రీశైలమునను బెట్టిన ఫల
ముల్॥(క)మనుజుండు శ్రీగిరిఁ బుణ్యము। గొనకొని చేసినను గోటి గుణి
తంబగు న।మ్మనుజుండు శ్రీగిరిఁ బాపము గొనకొని చేసినను గోటిగుణి
తంబు లగున్॥ (సీ)ఏ దేవునకు శిఖరేశ్వరంబ క్రీంతలాలితక్రీడాచలస్థ
లంబు। రేవనే పల్వ క్రీడించుఁ గేళాకూళితరళతరంగ పాతాళగంగ।
యే దేవునకుఁ గూర్మి హేళాకళావతిభ్రమరాంబ భవ్యప్రభాకరం
బు।భైరవాది క్షేత్రపాలకప్రవరులు ప్రహరిఁ జెంతురే భవ్యమూర్తి।
నట్టి శ్రీమన్మహాదేవు నసుఁగు పురము।గూఢసంజీవనీవని కుంజపుంజ। మ
ధిత్తలోన్నిద్రకల్పద్రు(?)వాపికూప। భర్మహర్మ్యోన్నతంబు శ్రీపర్వతం
బు॥ క ॥ దానములు కిన్నె శ్రీ। గానముల సమస్త పాతకప్రచ
యములన్। లూనముగఁ జేయు ముక్తిని। ధానములం జెలఁగు
బర్వతస్థానంబుల్॥ శా॥ భాతిన్ గెంది రహఃప్రదేశముల నప్పాతా

శగంగానది। ప్రాతస్స్నానపరాయణవ్రతమృగీ పక్షీంద్రవృత్త్యాచల। వ్రాతశ్రీకరశోభనాద్భుతపరిప్రాప్తేహపుణ్యస్థలి। పూతంబై విలసిల్లు శ్రీనగమున్పైఁ బుణ్యాశ్రమశ్రేణికల్॥ (శా) రమ్యస్ఫూర్తిఁ వహించు శ్రీగిరిపవిత్రక్షేత్రధూళిచ్ఛటల్। కామ్యార్థంబులనిచ్చు దోషలతలన్ ఖండించు లీలాగతిన్। సోమ్యాటోపనటన్మహానటజటా జూటాటవీకోటర। భ్రామ్యత్సింధుపయోజవాంసుపటలీపాటచ్చరప్రక్రియల్॥ (మ) క్రముకాభీప్సితదానలోలము మహాకల్యాణసంశీలమున్। భ్రమదానందకుజాలవాలము మునిప్రస్యంతకృశీలమున్। శమినాంహోయాద్భవజాలమున్ సుఖకరస్వచ్ఛంద్రనిశ్శ్రేయస। క్రమదాఖేలముముక్తిమూలము మరుత్పాలంబ శ్రీశైలమున్॥ (క) శ్రీశైలము శ్రీశైలము। శ్రీశైలంబనెడు పుణ్యశీలుని మదిలో। నాశైలజాధినాథుఁడు। శ్రీశైలనివాసుఁ డుండుఁ జే

—శ్రీగిరి చతుర్ద్వారనిర్ణయము-అందలి జీవతీర్థములమహిమము.—

తః పీఠిన్॥ (క) రాజితపావనతీర్థసమాజప్రఖ్యాతజనిత మాహేశ్వరమా। రాజధరునకును శ్రీనగ। రాజాధీశునకును త్తరద్వారమగున్॥(క) యోగములు భక్తిరససం। భోగములుఁ బురాణశాస్త్ర పుణ్యశ్రవణో। ద్యోగముల జనులకును నను। రాగములన్ జెలఁగు నుత్తరస్థానంబుల్॥(వ) అందులతీర్థంబులు మాహేశ్వరలింగస్థలంబులును ఉమాదేవియును శక్తియు రుద్రధారయుఁ బంచధారయు నక్షీణధారయు దేవధారయుఁ బల్లవధారయు విష్ణుధారయు భైరవధారయు నింద్రధారయు మాహేశ్వరంబును నేలేశ్వరంబును నవభైరవులు నవదుర్గాస్థానంబులునవనారసింహస్థలంబులు జంబుకేశ్వరంబును సంధ్యాతీర్థంబును గరుడేశ్వరంబును గణేశ్వరంబును సమాధితీర్థంబును కాలహ్రదతీర్థంబును దేవహ్రదంబును నిలహ్రదంబును నగ్నిరేశ్వరంబును గన్యాతీర్థంబునునమరేశ్వరంబును నమరావతీతీర్థంబును యమునేశ్వరంబును జంబుముఖనందీశ్వరంబును తీర్థంబును గోకర్ణమహేశ్వరంబును బాపవినాశంబు

ను నుమాశైలంబును సూర్యేశ్వరంబును భీమేశ్వరంబును దిలపిష్టేశ్వరం బును హేమశైలంబును రుద్రకోటీశ్వరంబును మొదలైనపుణ్యతీర్థంబు లనంతంబులు గలవు తత్తీర్థంబుల నవగాహంబుచేసి యాయాయితీర్థం బుల శివలింగదర్శనంబు సేయు మానవులకు నశ్వమేధసహస్రంబునువా జపేయశతంబునుం జేయునట్టి ఫలంబుసిద్ధించు నెండియు॥ (క) వందా రుదేవతామునిసందోహము లబ్బురంబు శాశ్వతసదనం। బిందుధరునకు నుశ్రీనగ। మందిరసిలయునకుం బశ్చిమద్వారమగున్॥ (క) బ్రహ్మేశ్వ రలింగంబును। జిహ్మగభూషణుని భక్తిసేవింపఁబర।బ్రహ్మజ్ఞానము గలు గును। బ్రహ్మస్త్రీగోవధాదిపాపము లణఁగున్॥ (వ) అందుల తీర్థం బులు తుంగభద్రాతీర్థంబును యోగితీర్థంబును వేదవతీతీర్థంబును నా దవతియు మణికర్ణికేశ్వరంబును రామేశ్వరంబును నమరేశ్వరంబును యమునేశ్వరంబును గణేశ్వరంబును ముక్తిరామేశ్వరంబును భోగేశ్వరం బును వరుణేశ్వరంబును లక్ష్మణేశ్వరంబును నైత్తడిరామేశ్వరంబును మణి భద్రేశ్వరంబును సప్తమునీశ్వరంబును గుప్తమాహేశ్వరంబును గుప్తమ ల్లికార్జునంబును నింద్రేశ్వరంబును సిద్ధేశ్వరంబును మొదలైన పుణ్యతీ ర్థంబుల నవగాహంబుఁజేసి యాయాయితీర్థంబుల శివలింగదర్శనం బుఁజేయుమానవులకు నశ్వమేధసహస్రంబును వాజపేయశతంబును జే యుఫలంబు సిద్ధించు నెండియు॥ (క) తోయజభవసురపతినా।రాయణ ముఖదేవతాభిరతి సిద్ధవటం। బాయతమహిమము శ్రీగిరి। నాయకపు రమునకు దక్షిణద్వారమగున్॥ క॥ సిద్ధవటేశ్వరుఁ గామితి। సిద్ధిప్రదు దర్శనంబుఁ జేసినముక్తుల్। సిద్ధించుఁగ్రీడసల్పును। సిద్ధామరకిన్నరేంద్ర సేవాన్వితుఁడై॥ వ॥ అందులతీర్థంబులు సిద్ధేశ్వరంబును నష్టమహాసి ద్ధియును శక్తియు జ్యోతియు నిష్టకామేశ్వరంబును భృగుపాద తీర్థం బును వరుణేశ్వరంబును బుష్పగిరియును గుముద్వతీతీర్థంబును గన్యాతీ ర్థంబును రామేశ్వరంబును ధర్మకూలోత్తరంబను నదియును బ్రా ణేశ్వరంబును మోక్షేశ్వరంబును గపిలేశ్వరంబును సాలంకయు మత్స్య

లంకయు నందిమండలతీర్థంబులు బ్రహ్మనందియు నాగనందియు శివనందియు కృష్ణనందియు మహానందియు గరుడనందియు నాగకనందియు దివాకరనందియు సోమనందియు బ్రహ్మనందియు నోంకారేశ్వరంబును నహోబిలంబును శంకరేశ్వరంబును బాపవినాశనంబును దూర్వాసుతీర్థంబును రుద్రకోటితీర్థంబును మొదలైన పుణ్యతీర్థంబుల నంతంబులుగలవు తత్తీర్థంబులనవగాహంబుఁజేసి యాయాయుతీర్థంబుల శివలింగదర్శనంబుఁ జేయు మానవులకు నశ్వమేధసహస్రంబును వాజిపేయశతంబునుం జేయుఫలంబుగలుగు వెండియు॥ క॥ స్వారాజదివిజసేవ్యము। పారావారాంతభూమిపావనభూభృత్సారము శ్రీగిరిపూర్వ। ద్వారము త్రిపురాంతకంబు వశమె నుతింపన్॥ క॥ త్రిపురాంతకు దర్శించిన।నపరిమితాశేషపాతకాదులు వోవుఁగుఁన్। విపులశుభంబులు పొందును।నపవర్గసుఖానురాగ మప్పుడె కలుగున్॥ వచనము॥ మలతీర్థంబును గంధవతి యను దివ్యపురాదేవియును శక్తియుధూర్జటీశ్వరంబును బృథుశైలంబును త్త్రరేశ్వరంబును గన్యాసిద్ధేశ్వరంబును గౌరీశ్వరంబును సప్తకోటీశ్వరంబును మండూకేశ్వరంబును గుంజప్రభాతీర్థంబును సహస్రరామేశ్వరంబును లింగతీర్థంబును సంగమేశ్వరంబును గపిలేశ్వరంబును సంగమసోమేశ్వరంబును బరశురామేశ్వరంబును భీమరేశ్వరంబును మణికర్ణికేశ్వరంబును ముక్తీశ్వరంబును దులాసిద్ధేశ్వరంబును శ్రీకర్ణేశ్వరంబును రుద్రాక్షశైలంబును విభూతినగరంబును ధర్మేశ్వరంబును పునర్నవేశ్వరంబును గంధర్వతీర్థంబును పాతకకుండంబును మొదలైన పుణ్యతీర్థంబు లనంతంబులు గలవు తత్తీర్థంబులన్ గృతస్నానులై యాయాయుతీర్థంబుల శివలింగదర్శనంబులు చేయు మానవులకు నశ్వమేధసహస్రంబులు వాజిపేయశతంబులు చేసిన ఫలంబులు సిద్ధించు వెండియు న్గల వనిన వేదవ్యాసుండు తరువాతి కథావిధానం బెట్టిదనిన నమ్మునీశ్వరునకు సనత్కుమారుం డిట్లనియె॥

ఆశ్వాసాంతము.

క॥కాంచనగర్భామరవర। కాంచనకోటీరమణిఘర్షితపదా।

పంచాక్షరఫక్కలికా। పంచాస్త్రతమఃపతంగ పర్వతలింగా॥ మాలిని॥
దివిజరిపువిపక్షా దేవతానీకరక్షా। వివిధఫలదవీక్షా విశ్వరక్షైకదక్షా।
భవదురితవిభంగా భక్తచిత్తాబ్జభృంగా । భువననిధినిషంగా భూధ
రాధీశలింగా॥ శా॥అద్రిద్వీపవతీమహాలహరిసమ్యగ్గోతవిద్యుత్ప్రభా । వి
భ్రద్బభ్రుజటాటవీకుటజలంబిస్థూలరేఖాశిఖా । సిద్ధాద్రిదభ్రసితాభ్రవ
ర్ణసుమనస్స్నిగ్ధేందురేఖాధరా। మద్రిత్సర్వజగత్పవిత్రకరనామా ప
ర్వతాధీశ్వరా॥

గద్యము॥ ఇది శ్రీమల్లికార్జున కృపాలబ్ధమేదురాష్టభా
షావిశిష్టశివయోగగణవర్య శేషనాథార్య ప్రణీ
తంబైన శ్రీ పర్వతపురాణంబు నందు
దృతీయాశ్వాసము.
శ్రీసాంబసదాశివార్పణమస్తు.

శ్రీ రస్తు.

శ్రీభ్రమరాంబాసమేత మల్లికార్జునస్వామినే నమః.

శ్రీపర్వతపురాణము - చతుర్థాశ్వాసము.

(క) శ్రీశైలపుణ్యమహిమము। లాశైవతనూజ వినుచు నానందసుధా। రాశిరసకేళిఁ దేలుచు। నీశానునిఁ జూచి త్రిభువనేశ్వరి పలికెన్॥ (గీ) విశ్వలోకేశ యింక నాకర విన్నపంబు మల్లికార్జుననామమే మహిమ గలిగె. తెలియనానతిఁ గృపసేయు దేవదేవ॥ (వ) అనిన పరమేశ్వరుండిట్టులనియె సతికి॥ (సీ) శ్రీపర్వతంబు వర్ణింపఁగాఁదగు ధరాజలజాక్షి కర్ణభూషణము వోలెఁ। గవిరాజదినకరకమలాసతీశ్వరధామమై మేరుభూధరము వోలె। వివిధగంధర్వాదివిద్యాధరానీకసదనమై దేవతాస్థలము వోలెఁ। గుందసీలాబ్జను కుందసందోహంబు పొందును ధననాథుపురము వోలె। భర్మ్యహర్మ్యాగ్రభవనవిభ్రాజమాన। ఖచితమాణిక్య పంకసంగతవిటంక। దేవతాగారమంటపోదీప్తశాత। కుంభకుంభావృతము చంద్రగుప్తపురము॥ (సీ) కలుగవా జనులందుఁ గాఠిన్యగుణములు ముదితల వక్షోజములనె కాని। వక్రగుణంబులెవ్వారియందును లేవు కుటిలాళివేణుల కురులకాని। చంచలత్వంబు లేజనులయందును లేవు పుష్పకోమలుల చూపులనె కాని। జాడ్యంబులప్పురి జనులయందున లేవు నారీమణుల గమనముల గాని। వేములప్పు జనులందు లేవు పెరసి। అలరుబోణుల వారు మధ్యములఁ గాని। యిట్టి కల్యాణపదము లకాలయంబు। పుడమి నీచంద్రగుప్తి కేపురము సాటి॥ (క) పురినేలు ముక్తిభూమికి। సరియన నిర్జరులునంద జనియింతురుని। భరభోగ మోక్షములకై। చర జంతువులెల్ల పొందజన్మము లనఘా॥ అప్పురాధీశ్వరుండు॥ (సీ) చేయించె నెవ్వాఁడు సేవితోర్వీశుల రాజ్యంబు లక్ష్మీవిరాజితముగ। వ్రేయించె నెవ్వాఁడుర్వ్వదసర్వదిగ్గజస్తంభంబులను జయశాసనములు। మాయించె నెవ్వాఁడు

శ్రీపర్వతపురాణము - చతుర్థాశ్వాసము.

మార్తాండవిక్రమోద్ధతిజనాకించనధ్వాంతములను। కాయించె నెవ్వ డుతరాటకీర్తిచంద్రికల్ చక్రవాళాంతభూచక్రమునను।నతఁడు జలరా-శిపరివేష్టితావనిశ। రాజరాజీవషండమార్తాండమూర్తి। చంద్రచం ద్రాత్మపాంవృతచారుకీర్తి। గుప్తవంశోద్భవుఁడుచంద్రగుప్తనృపతి॥ (క) ఆచంద్రగుప్తకుమారుఁడు। ఆచ ప్ర.తీవఘాటి యనిశముమదిలో।నాచం ద్రముఖులు దాసును।నాచంద్రకిరీటు గొలుచు నచలితభక్తిన్॥ (క) వి ద్యుత్కాంతుల డాలును।ఖద్యోతప్రభలుగూర్చి కనకపుసీటన్।హృద్యం బుగములు గడుసును జోద్యంబుగఁజేసె నబ్జసూనుండింలిన్॥ (క) వల రాజు రాణివాసము।తపరాకున్ బోణిచకరఁదనమును నొఱవున్। గిలు మాడి యొప్పులన్నియు। నిఃపి ప్రయత్నమున నజుఁడు నెలతుకఁజేసెన్॥ (క) చెలిపాలసు పలుకుమాటలు।పలుకన్ను మగమీలుకనుఁగవకు సరియౌ గునే।వులికుట్టు మాటలేటికి। కలకంఠి కుచోపమములె కనకఘటంబుల్॥ (సీ) ఘనకాంతిమెలఁగెడు కనకంపుఁదీఁగెయో కాదుకంతుని భద్రగజ ముగాని।కాంతయో కస్తూరికాపస్యరూపమో కాదుసజీర కంబుకంఠి గాని। రాజాస్యరూపమో రత్నప్రదీపమో కాదు కాముని దేవకాం తిగాని।చిరుసాన బట్టిన చిత్రజబాణమో బాణమె మన్మథత్రాణగాక। కలరెనీరితి మానవాంగనలు ధరణి ననుచుం బువుబోణులెల్లను నభినుతింప। గంతుసామ్రాజ్యపట్టంబు గట్టఁదగిన।రమణివిలసిల్లె విభ్రమారంభ ములను॥ (క) ఒలిచంద్రాబ్జంబుల మను। నిలిపినచే వణఁకుదీటి నేర్చిన వాఁడై। యలసూనవిల్తు వింటికె।నలవరిచెన్ గమలసూతి యటుగా నో వున్॥ (వ) అనినుతియింపుచు సఖీజనులు సరసాలాపంబులన్ గొలువ నొకనాఁడు॥ (గీ) పడఁతినానారసప్రాయభంగులందుఁ। బ్రౌఢరీ తుల గీతముల్ వాడనృపతి।చూచెనంగభవుండు ప్రసూనశరము। వాఁడి గావించిగుడించి వంకదీరెన్॥ (క) మోహించి నజనకవ్యా।మోహం బుతిదురితకమణామాలంబని తా।నూహించి మగుకితనగృహ। దేహాళి జే క్కుననిలిచె తెఱవలు దానున్॥ (వ) అకడ సఖీజనంబులంజూచినం

దరివతీకన్యలు ట్లనియె॥ (క) మదనుండు పాపకర్ముఁడు। మొదలన దర్ప కుఁడు గానమూర్ఖుఁడు గాఁడే। మదనారిని డెందంబున। పదిలంబుగ నిలిపి తంద్రిఁ గసాధింతుఁగ॥ (క) నిగనిగ మేరల వేడిమి। జగిదాల కెదుత నము యె ట్టిచ్చె రకంటఁగ। జిగురుఁగ గ్రుదువజోడును। దెగఁజూచినధీరు దేవదేవుఁగ గొలుతుఁగ॥ (వ) అనినసఖీజనులిట్లనిరి॥ (క) సరియట్టకానచిత్తము। సరిలికి దె గగూడ దెల్లి సంయమికైనఁగ వరరాజ్యభోగసంగతి। మరగనచిత్తంబు శివు ని మరుగంగవశమె॥ (క) ఇట్టిసదాచారిత్వము। నిట్టిదృఢవ్రతముఁ గలదె యితె రుల కెల్లఁగ। గట్టిగ శివుకృపగలిగిన। నెట్టనశరణులకుఁ గాక నిబ్బడగలదే॥ (క) పలుకులు శివమంత్రంబులు। తలఁపులు శివభక్తితత్త్వతత్పరలీలల్। నిలుక డ సన్మార్గము ఈ। చెలువకు హృదయాంబుజంబు శివనిలయ మగుఁగ॥ (క) పసిఁడికిఁగమ్మని వాసన। ప్రసవము మలయజము సకును ఫలమిత్తు నకుఁగ। ప్రసవించినచందంబున వసుమతి జనియించి తమ్మినజదళాక్షీ॥ (క) గౌరీవల్లభు వలనఁగ। గారుణ్యమువడయు కంబుకంధరియనుచుఁగ। నీరేజముఖులు దీవెన। లారాజతనూజ కొసఁగిరధిక ప్రీతిఁగ॥ (గీ) సఖు లు బోధించి తెలుప నిశ్చలవిరక్తి। శివుని డెందంబు నెత్తమ్మిసీమ నిల్పి। కాం తలను గీతిఁజేసెయ నేకాంతమనను। పద్మలోచన యిట్లని ప్రస్తుతించె॥

(రగడ.)

శ్రీమత్పర్వతశిఖరవిశాలస్థిరపీఠమౌ పర్వతలింగము। సామఋగ్య

—(*) చంద్రవతి పర్వతేశ్వరుం బ్రస్తుతించుట. (*)—

జుర్ముఖనిఖిలశ్రుతిసన్నుతపాదము పర్వతలింగము। హైమవతీముఖ చంద్రచంద్రికాహ్లాదచకోరము పర్వతలింగము। సామజదానవచర్మపట టీప్రశోభితపీఠము పర్వతలింగము। రమణీయత్రిదశాలయతటినీజనరత్న సాను వీపర్వతలింగము। కమనీయాశ్రితపరిత్రాణనగుణ కామధేనువీప ర్వతలింగము। మద్విధభక్తిస్థలసంపూజితసత్శ్లోకము పర్వతలింగము। మద్విధపత్రాంచితమంత్రాంబుజచంచరీక మీపర్వతలింగము। అశ్రాం

తాశ్రితసంరక్షణసంయుతచింతామణి పర్వతలింగము। నిశ్శ్రేయసప్రదని రతమునిశ్రేణీరక్షామణి పర్వతలింగము। కామితఫలప్రదానశక్తిపాదనకల్పవృక్ష మీపర్వతలింగము। వామదేవమునిముఖ్యావర్ణిత వరచక్రకటాక్షము పర్వతలింగము। స్వర్ణనదీజలసంక్షాళితపల్లవసన్నిభజూటము పర్వతలింగము। వర్ణితమధుర సుధాకరరేఖావహనకిరీటము పర్వతలింగము। బ్రహ్మమునీశప్రచుర భవాబ్ధిప్రకటితహేతువు పర్వతలింగము। బ్రహ్మాండప్రకరప్రభవాసవభంజనహేతువు పర్వతలింగము। పంకరుహప్రభవాండమాలికాభరణోపేతము పర్వతలింగము। పంకజాక్షనందనపారాశరప్రకరఖ్యాతము పర్వతలింగము। దారుణభూరిభవాబ్ధిమగ్నసంతరణవహిత్రము పర్వతలింగము। వీరవిశ్రుతత్రిపురపురత్రయపీతిహారి మీపర్వతలింగము। భ్రమరాంబికేరుహాదళనేత్రీపాణిగ్రహణము పర్వతలింగము। సమధికనిఖిలప్రాణి తపోధనసదనుగ్రహణము పర్వతలింగము। బ్రహ్మేంద్రాదిత్రిదివౌకఃపశుపాలనదక్షము పర్వతలింగము। జిహ్మగపరివృఢదివ్యభూషణశ్రీకరవక్షము పర్వతలింగము। సేవాగతసురమస్తకమణిస్ఫూర్తిదీపకము పర్వతలింగము। భావుకచిత్సద్యోతమానసుఖపరమరూపకము పర్వతలింగము। నిఖిలశ్రుతిశాఖాశిఖరనిర్ణీతశ్లాఘము పర్వతలింగము। అఖిలమహాపాతకసముదయపరిహరణగుణౌఘము పర్వతలింగము। అనవరతానందామిత పరమాత్మాభిధానకము పర్వతలింగము। అనుపమనిత్యసుఖాపవర్గఫలదావధానకము పర్వతలింగము। సర్వజగన్నుతకైవల్యవ్రతజనతారాధ్యము పర్వతలింగము। నిర్వచనీయవిశాలభక్తవరనిజసాన్నిధ్యము పర్వతలింగము। నతశతమఖముఖవిబుధసాంబుధినామధేయ మీపర్వతలింగము। ప్రతిభావిహితముఖజనశ్రీభాగధేయకము పర్వతలింగము। ప్రస్తుతనిశ్చలభక్తపురాతనపశుభూధరము పర్వతలింగము। శస్త్రవ్రతతత్పరజనకమలా జపతపోధరము పర్వతలింగము। శివవశవర్తనశిఖిమారాధనచిత్తశోధకము పర్వతలిం

గము । ప్రవిమలధర్మజ్ఞానపరాయణభక్తిబోధకము పర్వతలింగము । ముఖ్యచతుర్దశభువననికేతనమూలస్తంభము పర్వతలింగము । విఖ్యాతస్వానేకజనపూజావిభవవిస్రంభము పర్వతలింగము । రంజితభక్తజనానురాగనవరసవికస్వరము పర్వతలింగము । భ్రాజితపరమబ్రహ్మవిగ్రహవిభావభాస్వరము పర్వతలింగము । శిష్టాచారవిచారవివేకవిశేషనిర్భరము పర్వతలింగము । దుష్టేంద్రియసంచారప్రకటితదురితదుర్భరము పర్వతలింగము । అసదృశకీర్తిసితాభ్రపూరితాజాండకరండము పర్వతలింగము । అసమశరాసనగర్వతిమిరసంహతిమార్తాండము పర్వతలింగము । దండధరాఖండితపిచండకరదండఖండనము పర్వతలింగము । చండకిరణమండలకాండాయుతసదృశమండలము పర్వతలింగము । నిజదేహాంబుధిసంజనితనిఖిలజగన్నిచయతురంగము పర్వతలింగము । భజనపరాయణసన్మునిచేతఃపంకజభృంగము పర్వతలింగము । మహితత్రిభువనమంకితచతురామ్నాయతురంగము పర్వతలింగము । బహుళవిక్రమక్రమవిశ్రుతకరపద్మకురంగము పర్వతలింగము । సర్వలోకహితకారణభాసురచంద్రరథాంగము పర్వతలింగము । అర్వాచీనపదోదంచితనిత్యానకదాంగము పర్వతలింగము । గవ్యమానశివభక్తియోగరతకరుణాపాంగము పర్వతలింగము । రమ్యాశంసితరూపవిలాసకురంగసురాంగము పర్వతలింగము । వేదాంతోపనిషన్మృదుభాషణవినుతభుజంగము పర్వతలింగము । మేదురబలగజదానవకంజామితమాతంగము పర్వతలింగము । వినుతసురాంభోరుహాసరిభవదవీకరతల్పము పర్వతలింగము । అనుపమపర్వతపుత్రీకుచపత్రిశిల్పకము పర్వతలింగము । సామప్రముఖశ్రుతివరణోన్నతసరసప్రౌఢము పర్వతలింగము । కామితముఖ్యాఖిలదివ్యాగమకథనవ్యూఢము పర్వతలింగము । సజ్జనరక్షణసంహృతిక్రోధనసదనుగ్రహణము పర్వతలింగము । గర్వదుగ్రనిర్ఘృణకంఠీరవకటునిగ్రహణము పర్వతలింగము । పరశుతీవ్రధారాజలశాంతవిషతపరాగము పర్వతలింగము । నిరుపమజహద

జహల్లక్షణగుణనిపుణీరాగము పర్వతలింగము । ఏకాదశమంత్రాదిప
ల్లవదక్షైకశరణ్యము పర్వతలింగము । ఏకాశీతిపదాతీతబ్రహ్మైకశ
రణ్యము పర్వతలింగము। సంచితపంచశబ్దార్ణస్వరసారస్తుత్యము ప
ర్వతలింగము। పంచప్రణవస్ఫుటబీజాక్షరభజనౌచిత్యము పర్వతలింగ
ము। శబరబిల్వపత్రారాధన మోక్షప్రదాయకము పర్వతలింగము। ప్ర
బలశత్రుత్రయపాశపంచపరిపాలనాయకము పర్వతలింగము। కూటస్థి
తసుమనస్తటనీశుభశుభ్రరాజితము పర్వతలింగము । కైటభదనుజప్ర
తిభటహాటకగర్భపూజితము పర్వతలింగము। భూరిభూతివిస్ఫురితశు
భప్రదభువనపావనము పర్వతలింగము । పారిజాతవిఖ్యాతాశ్రితభజ
నభవ్యజీవనము పర్వతలింగము । సేవితమునిగీర్వాణశ్రేణీచిరకరుణాని
ధిపర్వతలింగము । భావితచేపికహాటకగర్భవిభాసితసేవధి పర్వతలిం
గము। స్వానుభావసాధనచతుష్టయస్వాంతనివాసము పర్వతలింగము।
ధ్యానధారణస్థిరమానసశుద్ధాంతవిలాసము పర్వతలింగము । శమద
మాదిషడ్విధసంపత్తిస్వజనపర్వతము పర్వతలింగము । భ్రమితమోహ
మాయామితపాశప్రబలబంధురము పర్వతలింగము । శిఖరముఁ జూచి
న నరులకు నధికశ్రేయము లొసఁగును పర్వతలింగము।శిఖరముఁ జూచి
న నతులితముక్తిశ్రీ లొనరించును పర్వతలింగము॥

క॥ శైలము నెక్కెడ నోపరు।హాలాహల మాన వేరు ఆవేల్పు లనే।
నేలా భజియించెద నన్నేలిన దేవుండు జగము వేలుచు నుండున్॥ అని
స్తుతియించి మఱియు నిట్లనియె॥(సీ)దర్పకు గెల్చినంతటి యోగివయ్యు
ను గిరిజాధినాథభోగియును నీవ।అసురుల గెల్చి దివ్యాస్త్రపాణివి య
య్యు ధర్మంబు నడపెడు తపసి వీవ। భిక్షాటనక్రియాభిజ్ఞాని వయ్యును
పరమేశ భువనాధిపతివి నీవ। బ్రహ్మకపాలసంభరణుండ వయ్యును సే
వ్యుండ వగు సదాశివుఁడ వీవ।పావకేక్షణ ఫణిరాజఫాలచంద్ర। భసి
తమందాకినీనదీస్పదపవర్గ । యుతుఁడవయ్యును నపవర్గ మొసఁగు
నట్టి।వరమహాత్మ్యంబు లభవ యెవ్వరికిఁ జెల్లు॥(సీ)వెన్నుఁడు వలచి యే

విశ్వేశ్వరుని పాదకమలంబు మీఁదను గన్నవై చెం। బద్మసంభవునంత పరిభువు నేదేవుండు బ్రహ్మకపాలపరీక్ష గొనియె। నించువిలాసుఁడు బిట్టేసినఁ. దెరలకే దేవుండు మధ్యమదృష్టిఁ జూచె। కలశాబ్ధి తొలువెన్న కడిభుజియించియే శంభుండు నిత్యుఁడై జగము నిలిపె। నట్టి శ్రీమన్మహాదేవుఁ డఖిలదివిజ।వంద్యుఁడును దేవతాచక్రవర్తియైన। చెల్లుబడి నిట్టి మహిమలు చెల్లుఁ గాక।వనజగర్భాదిసురల కెవ్వారికిఁ జెల్లు॥(శా) కర్ణాలంకృతకుండలీశ్వరవియద్గంగాతరంగావళీ। పూర్ణాభేందుకళాకలాపవిలసత్కోటీరపాటీరవా। స్వర్ణాడంబరదివ్యదేహ యనినా వాక్కాయకర్మంబులన్। వర్ణింతున్ నుతియింతు నిన్ను శివ దేవా దైవచూడామణీ॥(గీ)ఇట్లు వినుతింప సర్వేశుఁ డింతి మదిని। నీలకుంతలి నేఁగరుణింతు ముక్తి బరిణమించితి నీదృఢభక్తి కనుచు।పలికి నట్లైన పద్మాక్షి ప్రమదమంది॥(గీ)దర్పకారాతి మది నిల్పి తలిరుబోణి।సుదతు లెల్లను గొలువ నచ్చోటు వాసి।శంభుపూజార్థమై పుష్పసమితిఁ గోయ।నతివ శృంగారపూఁదోట కరుగు నంత॥(గీ)మదను పంపునఁ జైత్రాగమం బెలర్ప।

—(*) చంద్రవతీకన్య పూఁదోఁట కరుగుట. (*)—

వాలసి వనపజ్ఞు భామిని మొరలు వదలి।లీల రాలు కపోలవల్లి వితానర।మణ దీపింపఁ దరుల కారాకు వెడలె॥(క)వనవిలుతు మచ్చికవు మన్ననచే సొంపారి పొదలి నవక మెలర్పన్।వనసిజు పెక్కైములోయన।ననిచెన్ వల్లరుల క్రొన్ననలు సొంపారన్॥ (చ) కలకలకంఠభాషలు విశస్వరమత్తగజేంద్రయానముల్। కలితలతాతనూరమణ గాఢమధువ్రత

—(*) వసంతఋతువర్ణనము. (*)—

కుంతలంబులున్।విలసితచక్రవాకకుచవిభ్రమముల్ దళుకొత్తచైత్రునిన్। గలసిసుమాళమొందె నవకాననపఙ్క్తి-విలాసినీగతిన్॥ (సీ) కామించి వనపఙ్క్తి-కమలాక్షిపులకించి క్రొత్తహాసులుసాగ గుస్తరించి। బాలశుకోత్తమబ్రహ్మచారులకును శిక్షించి చదువురాఁజెప్పిచెప్పి। శోభితనవల

తాళోద్ధారితకాంతల కమ్మనిపూలిచ్చి కలసికలసి। కామరుద్రాయంబు
లేఁ గాచుచుతుమ్మెదలును చెలువఱుఁబూదేనె చిలికిచిలికి। బలసిరామెండ
కుచకళహాయిఁ బట్టుచునుసఁగి।చనవు కృపచేసి యాత్యంతసమ్మదమున।సకురు
తరువులు మగుడఁద్రావాయంబువడసి। యించువిల్తునిసామ్రాజ్య మొసఁగ
జేసి॥ (సీ) బాలాళినివహంబు బాలాళిభంగి నిలతేలపైనిల్చి యారతు
లుసేయు। కోటులజవ్వనుల్ గూఁతికుహూకారకాహళధ్వనులు చాకర్ణము
గఁబూన।రాయంచలేమలు రహిఁసల్పఁబోగడంగ రాఁజిలుక జవరాలు
రామనంగ। మలయానిలుండును మందమాగఁంబున నలతాళికుసిభంగి
నటనఁజూప। సంభ్రమంబున మంజరీస్తనము లొరయ।వైభవంబునఁగర
పల్లవములుసాఁచి। తరులతాంగనలీల గి నతలాసము సలుప।యంత్రకం
తకువనలక్ష్మి యతిశయిల్లె॥ (వ) మఱియుఁ దత్కాలంబున మేలంబు
లఁ గ్రీడావాలంబులఁ బిసజాలంబులఁ దెచ్చి ప్రియులకిచ్చు మచ్చికలఁ
దెచ్చు తెరుగుచు నిర్వక్రవాకంబులగు చక్రవాకంబులును సహకారపల్ల
వంబులుల్లంబారమేసి క్రొవ్వునవత్వల సరసంబులకు మధురంబులానిఁగు
అమావిమోకాళ్లమూకలై పూరేపుల మిక్కిదఁబోకలంబోవుచుఁ బ్రాణే
శ్వరులతోఁడఁ గ్రీడించురాచిలుక రాణివాసంబులును మందారకుందకం
దళీకరవీరమాకంద నిమ్మ[illegible]ఘనసారసుకరగళంబు లందండ గ్రోలి డెందం
బానందంబునఁ బొందజిందువందాడు నిందిందిరంబులును మొత్తనిపుత్త్వ
గుత్తుల [illegible] క్రోలి మొత్తముమత్తిల్లి చిత్తరింపుచు చి
త్తంబుచిగురొత్తనృత్తంబుసలుపు మత్తకోకిలకోలాహలంబునగుచు న
త్యంతవినోదంబులగుచుండ మఱియును॥ (సీ) నళినాస్త్రమురళికానా
దమోదయనమించు కలకంఠమృదుకుహూకారరవము। కందర్పునవకాళి
కాహళధ్వనులను చనుచంచరీకసంచారరవంబు। కుసుమసాయకుఁడుం
డుగాల్లైనలోకంబునఁ బ్రభవించు కింశుకప్రసవతతులు।జలజసాయకుని చి
చ్చారకేళిలోయన విలసిల్లు సంపెఁగవిరుల పెంపు। కంతుసామ్రాజ్యప
ట్టంబుగజముననఁగ। వంతకంతకుఁ జెలఁగె రాయంచగములు। చిత్తజన్మ

నిసాంద్రితేజులనఁగ। జెంగలించుచుఁబలికె రాజీలుకగములు॥ (గీ) అంతశ్శృంగారపూఁదోట కరుగుదెంచి। వనముసొంపును సఖులజవ్వన మసొంపులివియ్య సుందంగవనకేళివిశ్రమించి। ప్రౌఢకామినులిట్లని పలి

(*)చంద్రవతీకన్యసఖులుండానును శివపూజార్థముపూలుగోయుట.(*)

కిరంత॥ (సీ) మాధవీనవపుష్పమంజరిచూచితే యభిరామనవకలహం సయాన। యభిరామనవకలహంసాళిఁజూచితే ఖేలాభినవరాజ కీరవా ణి।ఖేలాభినవరాజకీరాళిఁజూచితే నీలక.ఠకలాపనిభశిరోజ। నీలకంఠక లాపనిచయంబుఁజూచితే కలమృదుస్వరకలకంఠనాద। కలమృదుస్వరక లకంఠంబుఁజూచితే నిబిడకోమలాళిసీలవేణి। నిబిడకోమలాళినికరంబుఁ జూచితే యనుచుఁ గ్రీడసల్పి రతివలంత॥ (క) విమలోదకప్రపూరము। శమితేంద్రియసంయమీంద్ర జలతిమిరము నాద్గమపుణ్యాఫలదనీరము। కమ లోత్పలపుష్పగంధికాసారంబున్॥ (గీ) చేరియందఱు నత్యంతచిత్తశు ద్ధి। తత్పరత్వంబువను కృతస్నానులగుచు। శంభుపూజార్థమైపుష్పస మితిఁగోయ। నపసరంబున నొకతెయిట్లనుచుఁబలికె॥ (క) ఘూతేశు పూలఁబూన్పిదు। జాతులనఘములను నగ్రజాతిప్రముఖ।ఖ్యాతులను జే యునానా। జాతిప్రసవములుగోయు జలజాతముఖీ॥ (క) విలోఁ గించిద్దళమునఁ।బరమేశ్వరుఁబూన్పనింద్రపట్టంబొసఁగున్। వరశక్తిసం పదలుగల। కరవీరములివియు కోయకంజాతముఖీ॥ (క) ఉడిగిన తా వులపువ్వులు।గడిబోయిన పుష్పములును కందినవిరులున్।తొడిమెల బాసి నపువ్వులు। పడతీ పూజింపరాదు పర్యుషితంబుల్॥ (క) రాజప్రసూన ములచే।రాజాధరకిరీటు భక్తిరతిఁబూజింపన్। రాజగునముక్తివసుధ ను।రాజితరాజాధిరాజరసికోత్తముఁడై॥ (క) శతపత్రంబులఁబూన్చి న।శతపత్రప్రమథసకలసంయమిదివిష। చ్ఛతమన్యులువినుతింపఁగ। శత రుద్రప్రమథసదృశసామర్థ్యుఁడగున్॥ (క) వాలినదుర్భవపాతక।జా లముఁదూలించిపుణ్యసంపదలొసఁగున్। జాలినమహిమలనెసఁగు। నీ

టోత్పలపుష్పజాతి నివహములోనన్॥ (క) పసడిందక నెరిగుందక। క
సుగంధకకరుకు గాక కదుఛిద్రము గా। కసలారు బిల్వదళములు। సహమా
త్మునిఁ బూన్పఁ గలుగు నపవర్గంబున్॥ (క) విలసద హేమాగ్ర శ్రీ తు
లసీబిల్వములన రుద్రు ధూర్జటిఁ బూన్పన్। గలుగును ద్వాదశలక్షలు కల
ధౌతప్రసవమాలికార్పణఫలముల్॥ (క) అలరులఁ బూజలకం బెను ప్రమ
లహారునకుఁ ప్రియము పుష్పము లెకఁ బూన్పన్। గలుగును నధిక శుభంబు
లు। అలరుల ఫలములకు శతగుణాధికమగుటన్॥ (క) పన్నగధరుఁ బూ
జించిన సన్నవపుష్పముల ఫలములందుట యరు దే। యెన్నఁడు రెకఁ జోద్య
ములు। ఛిన్నదళంబులు భజించుఁ జిత్రము గాదే॥ (క) సకలప్రసూనములలో।
ముకుళీకృతచంపకాబ్జములు నవి దక్కన్। వికసితపుష్పము లహరా ము।
ముకుళంబులఁ జూచి గాదు ముఖ్యము జగతిన్॥ (క) పత్రములలోన నవిశత।
పత్రోత్పలకనకబృహతిపత్రము లైదున్। ధాత్రి నిషిద్ధము లెకఁ గల। పత్ర
ములన్నియును జెల్లు భవుఁ బూజింపన్॥ (క) అభినవమును గోమలము
న్ను బ్రభ గలిగిన సకలపత్రపుష్పము లెల్లన్। శుభవిభవంబుల నొసఁగు
ను। నభవునిఁ బూజింప యోగ్యములంచు మహాత్మా॥ (సీ) ఈపు
ష్పములఁ గాదె యీశ్వరుఁ బూజించినమయుల సుతులఁగా నదితి గాం
చె। నీపుష్పములఁ గాదె యీశ్వరుఁ బూజించి మనుజులు దేవత్వమ
హిమఁ బొంది। రీపుష్పములఁ గాదె యీశ్వరుఁ బూజించి సుందరిభృ
గుపత్ని శుక్రుఁ బడసె। నీపుష్పములఁ గాదె యీశ్వరుఁ బూజించి యు
మృతాంశు బత్రు గాన త్రి వడసె। ననుచు నవ్వనవీథియందధికనియతి।
సకలలికఁ ప్రసూనముల్ చాలగోసి। వేమలన్నియు వేరె మాలికలు జే
సి। సరససల్లాపములఁ బలెకె జలజగంధి॥ (క) రావె విలాసినీమ
ణి। రావె వనితాలలామ రావె రమణీ। రావె చకోరలోచన। రా
వె కలహంసగతుల రాజీవముఖీ॥ (సీ) చామంతు లివె తెమ్ము సీమంతి
నీమణి కమలాక్షి మహిసాక్షి గలుగఁ దెమ్ము। కంబులు పుండరీకంబులు
కడు నవకంబులై నవి తెమ్ము కంబుకంఠి। కోమలి గొజ్జంగి క్రొన్నిరు

దేవమ్మ పన్నీరు దేవమ్మ పద్మగంధి । పాటలగంధి దేపాటలభేటులు
గంధసారంబు దే. గంధసారగంధి । అభవు బూజకు వలయు ద్రవ్యాల
టు లెందు । నేమి గావింప వలయునో తెలియవలయు । వింతలైన
వి వివరించి వెలఁది దెన్మ్మ । అనుచు నియమించి చెప్పదు నఖిముఖు
లు॥ (సీ) బింబాధరంబుల బిట్టలు వాబుల్లఁ దాంబూలసౌఖ్యామృతం
బు లాని । వదనాంబుజంబులు వాడకుండఁ మోవి యలరుటాకుల గు
త్తు లానుకొనుచుఁ । చూతశాఖాదులు జొంపంబులై యున్న శీతలచ్ఛా
యలఁ జేరఁ బిలిచి । కరపుటమ్ములను రక్తము లూర కుండంగఁ గరప
యోజంబులఁ గటి ఘటించి । మెల్ల నేతెంచె ప్రౌఢకామినులు గొలు
వ । జితమనోభవు సైన్యవాంఛితవదాన్య । గానచైతన్య సర్వలోకై
కమాన్య । సుదతి చంద్రవతీకన్య సుగుణధన్య ॥ (గీ) కిసలయంబులు
కెంగేలఁ గీలుకొలిపి । మంచిపూదేనె చెమటచే ముకుళించిపువ్వ
గుత్తులు కుచములఁ బొందుపఱిచి । వెలఁది తనువల్లి యల దీఁగవీడు
పడఁగ॥ (వ) ఇవ్విధంబున విహారంబు సలిపి శృంగారవనంబు వెలు
వడి యేతెంచి కాంచె నంత ॥ (సీ) శ్రీనగప్రోత్సంగశిఖరాగ్రసంసంగ
వేణికోత్తుంగ నవీనసంగ । యుభయతీరకుడుంగ యుక్తపవిత్రాంగ
జలజాతభృంగ సంచరరథాంగ । ఘనమత్తమాతంగ కపియుగ్మభా
షాంగ సంభృతమదభంగ సదనుషంగ । కలుషభుజంగ ప్రకరకరాళవి
హంగ సంయ్యామివ్యాసంగ శమనరంగ । అనువినాశ్రితనియతశుద్ధాం
తరంగ । తటయుగారబ్ధజపితమంత్రప్రసంగ । సకలలోకైకవాధ
ముస్తకవశంగ । తరళరంగత్తరంగపాతాళగంగ॥ (క) పాతాళగం
గలోపల । నాతరుణులు తానమాడి రఘములు దొలఁగఁ । భూతేశ
నామపఠనప్రాంతపావనశరీరభాజను లగుచుఁ॥ (వ) ఇవ్విధంబున

—* చంద్రవతితీర్థంబులు దర్శించుచువానిం బ్రశంసించుట. *—

గంగాస్నానంబుఁ జేసి చంద్రవతీకన్య సఖీజనులతోడం గూడి తీర్థా

ఖులు దర్శింపుచుఁ దీర్థప్రశంస సేయఁగ దొడంగె॥ (శా) కాశీసిం
ధుసరస్వతీయమునగంగా ద్వారవతీ ఫాల్గునితోఁ । బ్రాశస్త్యాంచిత దేవ
గేహములతోఁ బాతాళగంగాంబుతో । నీశజ్ఞానసుధారసజ్ఞ శివయో
గీంద్రామరశ్రేణితో । శ్రీశైలాగ్రముఁ గాన తక్కునదిగో శ్రీపర్వతస్వా
మితోన్॥ (ఉ) కోమలిఁ జూచితే పసిడికుండలతోఁడి సువర్ణమందిరం।
బా మహాదేవు గోపురము లల్లవె కంటివె యానగంబు సోం। పై మహి
మంబు లీనదులు యన్నదరంబెనమశ్శివాయతీ । ర్థామితిపుణ్యరాసి
శిఖరంబు గనుంగొన భాగ్యమబ్బెనే॥ (చ) సుజనుఁడు శృంగముం
గనిన మాత్రమె ముక్తిపురీకవాటముల్ । విజయవిలాసతం దెరచు పిక్కు
ణచాతురి యేమి చెప్పనీ । త్రిజగములందు నద్భుతము దృష్టికవాటపు
కుంచకోలయా । గజదనుజాంతకుండు కడగట్టిన కీలకతంత్రసూత్ర
మో॥ (మ) యమకోణంబును రుద్రపాదములు పుణ్యస్థానముల్ గంటి
వే । ప్రమదారత్నమ చంద్రగుప్తి నగముం బ్రత్యక్షకైలాస మా ।
ప్రమథుల్ దేవతలాదిమౌనివరులుం బ్రచ్ఛన్నరూపంబుతోఁ । బ్రమ
థేశుం భజియించు తావు లివియో పద్మాక్షి వీక్షించితే॥

(సీసమాలిక.)

- శ్రీకోటిలింగాది శ్రీచేళ్ళికాగహ్వర బ్రహ్మమాధవరుద్రపర్వతములు, భ
ర్గజాటిసింధుపావన ప్రోత్తుంగ తరహోక్షుశృంగసాతాళగంగ । నవ
గహ్వరోదగ్రపవసుధా కుండికావిలాద్భుతము కదళీవనంబు । శం
కరునకు శోభనాంకంబు పాలంక నియతనిరాతంక నిష్కళంక ।
యతులితాంభోజగర్భాండ దివ్యౌషధికూటంబు శ్రీచంద్రగుప్తశిఖ
రి । యఘకమిళ్ళ గ్రుంక దేహమునఁ బంకము నించు హేమనిమ్న
లాంబు ధర్వేశ్వరంబు । పాతకాత్మల వీడఁ బసక యుల్లంఘించి
తొలంగు త్రిపురాంతకతీర్థతో యధారు ముక్తివిలాసిని ముఖముకురఖ్యాతి
శాశ్వతోన్నతశిఖరేశ్వరంబు స్వర్గాపవర్గాదిసార సౌఖ్యప్రదాతృత్వ

ము కర్మాకీశ్వరస్థలంబు। కాంచనగర్భేంద్రకైటభప్రతిభటోపాస్యసారంగేశభవ్యమూర్తి। చంద్రదివాకరచక్రకుండక్షేత్రదివ్యఘంటాసిద్ధతీర్థరాజి। చండపాతకతమఃఖండనపాండిత్యశాశ్వతోన్నతహాటకేశ్వరంబు। ఫణిభువనావగాఢ్ఘటశుభావిర్భావధికభృతిభోగవతీనదంబు। బ్రహ్మలోకవ్యాప్తబహుళతీర్థశ్రేణిఁ దగడు సరస్వతీతీర్థతటిని। మంజులబ్రహ్మాండమహితతీర్థస్థలి గుహపుణ్యాలతి మల్లె గుండసరసి। త్రిపురఘస్మరశివద్రిదివావగాపయఃపరిఖావికట్టకభావి మొదలు। పుణ్యతీర్థవ్రజంబుల పుట్టినిల్లు। తాపసశ్రేణికిని దపోధనగృహంబు। బహుళపుణ్యోన్నతంబు శ్రీపర్వతంబు। శేషయోగీంద్రహృదయేశ శ్రీగిరీశ॥(వ) ఇవ్విధం

—(*) చంద్రవతి పర్వతలింగంబుఁ బూజించుట. (*)—

బునఁ దీర్థప్రశంససేయుచు నేతెంచి పర్వతలింగభవనంబునకుఁ బ్రదక్షిణంబు వచ్చి దండప్రణామంబుఁ జేసి సమ్ముఖంబున॥ (క) హాటకశైలవిహారుఁ। హాటకమందిరము నెదుర నను రాగమునన్। తాటంకినీలలాములు। ఆటలపాటలను గొలిచి రవలాథీశున్॥ (శా) అంభోజంబుల భావనాంభముల పూజారంభవిస్రంభతన్। శుంభల్లీలల హేమకంకణమణిస్తోమప్రకాశచ్ఛటల్। జృంభింపన్ గడుఁ దోయజాతమునఁ బూజించున్ బ్రయత్నంబునన్। శంభున్ జంద్రవతీవధూటి శివపంచబ్రహ్మమంత్రంబులన్॥(క) కాలగళు గుడి గవాక్షాం। దోళనవిధులదశాంగధూపము నిండన్। లాలాసురహరకంధరహాలాహలనీలకాంతి కనుసారణినైన్॥ (క) కంతుహరు సమ్ముఖంబున। కాంతలు కర్పూరదీపకళిక లొనర్పన్। దంతి

—(*) చంద్రవతి పర్వతేశ్వరుని స్తుతించుట. (*)—

ముఖజనకజూటి। కాంతాసుధాంశుచంద్రికాప్రభ వారయన్॥ (గీ) ఎల్ల భువ్వులఁ బూజించి యిందువదన। మల్లికాదామరుద్రేశ్వరు మకుటవీధి। నింతి పూజింప వెలుఁగు శ్రీటభాతినసుకరింపుచు నుండ నిట్లభినుతించె॥

(శా) శ్రీకంఠాయ నమోస్తు తే భగవతే శీతాంశుజూటాయ తే। శైకుంఠాక్షిసమర్చితాయ దివిషద్వంద్యాయ తే దేవతా। సీకాభీష్టఫలప్రదాయ కరణోన్మీలత్కటాక్షాయ తే। లోకేశాయ నమోస్తు తే యను చు నాలోకించుచుఁ బూజింపుచుఁ॥ (శా) విద్యుత్కాంతిజటాకలాప యభవా విశ్వేశ నీపూజచే। సద్యోముక్తములౌ నఘంబులు మరుత్సంఘంబుచేఁ బాయునే। ప్రద్యోతప్రబలప్రతాప మగు నాథానుప్రభన్ గాకయా। ఖద్యోతద్యుతివాయ నేర్చునెను హాఖర్వోర్వర ధ్వాంతముల్॥ (మ) కరిపోతంబు తదీయమాతృకుచ మాకాంక్షించుచుఁ గాంచెల్లు। మాకరివ త్త్రోజము చేర నాసపడునే కామారి నీపాదసం। స్మరణానందసుధారసజ్ఞుఁడు నినుఁ జింతించుచుఁ గాంక్షలో। బరదైవాంతరముల్ గురించి మదిలో భావించఁగా నేర్చునే॥ (మ) హరి నీభక్తియు నీపదాబ్జభజనం బర్థించుచుఁ గాంచెల్లు నీ। కరుణాపాంగసుధారసప్లుతశుభాకారశ్రియాపేశలుం। డరుగన్ జూచునె యన్యమాన్యముల కాశ్లోకంబుతోఁ జేటి। క్రొవ్విరితమ్మిన్ విహరించు బచ్చిలి విరుల్ వేమారు సేవించునే॥ (క) సరి గావు నీదు భక్తికి। బరమతపోయజ్ఞ విధులు పదివే లైనన్। కరుణింపు నాకు శివ నీ। చరణాంబుజ భక్తి జన్మ జన్మము లందున్॥ (వ) అ

—(*) చంద్రవతి పర్వతేశ్వరునియెదుట గానము చేయుట. (*)—

ని యివ్విధంబున నభినుతించి గానవిద్యావిలాసంబున కభిముఖయై॥ (క) ఏవేళన నేరాగము। లేవీణెలఁ గూర్చి పాడ నీశ్వరప్రీత మా। నావేళల నారాగము। లావీణెలఁ గూర్చి పాడు నభినవగతులన్॥ (వ) వీణోత్తమంబు బ్రహ్మవీణ కైలాసవీణ సారంగవీణ కూర్మవీణ ఆకాశవీణ రావణవీణ గౌరీవీణ బాణవీణ కశ్యపవీణ స్వాయంభువవీణ సరస్వతీవీణ భుజంగవీణ కిన్నరవీణ లావణ్యవీణ జనకవీణ మనోహరవీణ గణనాథవీణ కుమారవీణ కుంభికావీణ విపంచికావీణ రావణహస్తంబు స్వరవీణ పరివాదినీవీణ యంభోజవీణ స్వరమండలంబు రుద్రవీణ మొదలైన వీణె

లు లక్షణోక్తప్రమాణయోగతంతువులు కదియ గణికోళ్లు గూడిన స్వ
రక్రమంబు లుల్లసిల్ల॥(క) కేవలసప్తస్వరములు। ద్వావింశతి శ్రుతులుగూ
డిన తగతాయములన్। గావుల మిశ్రధ్వనులను। నావనిత విలాసగతుల
నాటసేయన్॥(క) ఖురతాడనంబు విషమము। స్వరమంజరి దృఢసుభద్ర
ఝురలిరుదము సం। ధురచంచస్ఫుటములు। ధర నేకోత్తరశతంబు తాళ
ము లొలయన్॥(వ) మరియు శ్రీరాగంబందొప్పు లలితవిచిత్రింగి సార
రాగంబు శంకరాభరణంబు గాంధారి మధ్యమగాంధారి పంచమగాం
ధారి సప్తగాంధారి గుప్తసాధారణము దేశికకుంభకంబు ధన్యాసికాం
భోజి దేశాక్షి మధుకరి మేఘరంజి-వరాళి-తరంగిణి బహుళి-బంగాళి-మా
హురి-బృహతి-సౌరాష్ట్రి-సైంధవి-పడరంజరంబు-శుద్ధవరాళి-సింధువరా
ళి-కురువంజి-రామక్రియ-దేవక్రియ-గుండక్రియ-నాదరామక్రియ- మాళ
గౌళ-ఛాయాగౌళ-కర్ణాటగౌళ-సౌరాష్ట్రిగౌళ-దేవగౌళ-కర్ణాటవరా
ళి-భైరవి-వసంతము-ఏకోచ్ఛ్వవి-సావరి-కౌశిక-స్రాణనాట- సారంగనా
ట- గుజ్జరి- సౌరాష్ట్రగుజ్జరి- ద్రావిళగుజ్జరి- మలహారి- మాళవ - భూ
పాళంబు- హిందోళంబు- తొరటితురకి। తోంటిదిక్యవతి- దేశాపురి- చి
త్రివేళాపురి- మధుమావతి- మాళవి- సిరియు- మొదలైన సారంగభా
షాంగక్రియాంగసంజనితరాగంబునబడి నూటమొనిమిదింటియందు శ్రీపు
రుషరాగభేదంబులేతింగి పాంచాలనాదమిశ్రకాపుళధ్వనిచతుష్టయంబు
దెలుంగును నాస్వరంబులు పుట్టుగాలంబులును విధులునక్షత్రంబులుగ్రి
హంబులు యోగంబులజాతుల నెతింగి ప్రథమతాళ- మిశ్రతాళ - శు
ద్ధతాళంబులును - బదియేనుసారంగతాయరంబులును- ముప్పదిరెండుశు
ద్ధతాయంబులును - ఆటు దేశంగుల అశీతిభేదంబులును ఇరువదిరెం
డుగమకంబులును- ప్రత్యేకగమకంబులును - అష్టాదశవరణనాదంబులు
ల్లసిల్ల- గౌళ- వైదర్భి- పాంచాలరీతులను- మంద్రమధ్యతాళంబులును
మానరంబులు- దేశిమార్గంబుదిటుకొన దశప్రాణాను బంధంబులు సర
ళ్ళాణంబులైయుండ గంబళాశ్వతరులు భరగాశ్వతులకు దుంబురు

శారదాదుల మీఱి పాడుచున్నంత॥ (ఉ) సమున్నతషడ్జమస్వరము సంభవమై గగనంబు ముట్టగాఁ । దిన్నగ నాలపించి రసిక ప్రియుడై సనకబడి మాట తొన్మిదై । యున్నతరాగభేదములు వల్లసిలంగను మూడు రీతులన్ । కిన్నరకంఠి శంకరుని గీతము లింపు వహింపఁబాడఁగన్ ॥ (ఉ) ఆలలితాంగి పాటవిని యశ్వముఖాంగన లప్సరోగనల్ । సోలుచు గానవిభ్రమముఁ జూచుచు నుండిరి పారవశ్యమున్ । జాల వహించి పొంకుఁ జను జంద్రవతీనవగానచంద్రికా । జాలసుధానుభావపరిశోభచకోరవిహంగరాజిక్షన్॥ (క) అంబరచరు లబ్బురుగనె । యంబరమున నిలువ ఖగమృగావళియును మోహ । ంబున ఫేలుఁ మరుతంగ । దుంబురునారదులు మోదముతో వెలఁగందన్॥ (మ) తరులన్ జిగురించె లతావళుల్ పవనమున్ స్తంభింప నిపట్టంపతన్ । గరగారన్ గండశిలా సమూహము శిలాశిల్పంబు గావించెఁ జే । త్రముపుల్ జీవము లాదరి నీరసతరుల్ తారుణ్యవిస్ఫూర్తిన్ ఘనం । కురుము లిన్నింట నిగిడెన్ జీవులకు సౌఖ్యోత్సాహముల్ చేకురన్॥ (గీ) జడతి మీఁదనుగల నీరసముల కెల్ల । జీవనము దెచ్చె గాన సంజీవకళలు । మాధురీనా

—* చంద్రవతికిఁబర్వతేశ్వరుండు బ్రత్యక్షమగుట. *—

మృతము జగత్స్నానంబుఁ జేసె సంపూర్ణమగు రసస్థితులవలన॥ అంతట॥ (సీ) విరజామరంబుల విధములఁ జూపట్టు జడముడి పై బాలచంద్రకళలు । జడముడిపై బాలచంద్రమరీచులు సెలకొని నిండు వెన్నెలలు గాయ । నిరడు వెన్నెలలేట నిగ్గున వికసించు చదలేటి పూవు ప్రబోళి సంభ్రమరంబు । చదలేటి పూదావి చవులగాపులఁ గ్రోలి పాపాపం డాము కళా ప్రౌఢి మలయ । నెలయనరొసందు కొంజాయ మెఱుపు దెగడు । వన్నె చారలతోలు దువ్వలువ మెఱయ । బ్రమథగణరాజితోనుక్రమతతోడ । నశివ మురదముఁ బ్రత్యక్షమయ్యె శివుఁడు॥ ఇట్లు ప్రత్యక్షంబై ॥ (గీ) కమలనేత్రని గృపఁ జూచి గారవించి । పరిణ

యుంచితి నీదృఢభక్తి మతికి । గానవిద్యా విలాసరుచి కదు ఫలించెనా వె
లది నీయొయ్యాతి యిష్టంబు వేఁడు మనిన। (వ) అమ్మహాదేవునకుఁ బ్ర
ణామంబుఁ జేసి మహానందకందళితహృదయారవిందయై యిట్లని ప్ర
స్తుతించె॥ ... ... *

—* చంద్రవతిప్రార్థనంబునఁ బర్వతేశ్వరుండు మల్లికార్జున లింగనామంబుఁ దాల్చుట. *—

(సీ) శ్రీనీలకంఠాయ శీతాంశుజూటాయ మదనాంతకాయ నమశ్శివా
య । కాలాగ్నిరుద్రాయ కాలసంహరణాయ మన్మనోజ్ఞాయ నమ
శ్శివాయ । లాలాసురాంధకోల్లాసవిచ్ఛేదాయ మహిమాస్పదాయ న
మశ్శివాయ । కమలసంభవశిరకరనీరజాతాయ మద్వల్లభాయ నమశ్శి
వాయ । పార్వతీశాయ ప్రమథసంభావనాయ । సకలలోకైకనా
థాయ శంకరాయ । దివిజవంద్యాయ శర్వాయ తేనమోస్తు । అను
చు వినుతించి పలికె నయ్యంబుజాక్షి ॥ (గీ) వరద సేబూన్నవచ్చినవ
ర్ణనమైన। మల్లికాదామ మెవ్వరు నీమౌళిఁ దాల్చి। మల్లికార్జునలింగ
నామంబు నీవు । అవధరింపుము ఇదియ నాకభిమతంబు॥ (క) ఈమ
ల్లికాప్రసూనపు। దామము గంగాపగాంబుధారణలీలన్। బ్రేమంబునధరి
యింపుము। కామాంతక తుహినధామకళయును బోలెన్॥ (గీ) అనినఁ బ
రమేశుఁ డవ్వరం బతివ కొసఁగి। అంబికానాథుఁ డానామ మవధరించె।
నిఖిలకైవల్యసౌఖ్యంబు నెలఁత కొసఁగ। దేవసంఘము తెల్ల నుతించి
రంత॥ (చ) తలిరుల మల్లికాప్రసవదామములన్ శివమంత్రయుక్తిగా। నలి
కమున్ దడనే యొకట నాఁడటు కంతుఁదునంగుఁ దద్యో నీ। ములయజగం
ధి నేఁడు శివమంత్రయుతంబుగ మత్తైశ్వర్యులన్। మలహరుఁ బూజచేసి
యసమానమహత్త్వముఁ బొందెఁ గంటిరే॥ (క) భక్తియె దురితవినాశ
ని। భక్తియె సకలాపవర్గఫలసాధనమున్। భక్తికి సులభుఁడు శంభుఁ
డు। భక్తికి సరిగావు క్రియలు పదివేలైనన్॥ (వ) అని దేవమునీంద్రులు

ప్రస్తుతింప నమ్మహాదేవుం డంగీకారానంబుఁ జేసె నంత॥ (గీ)తరుణి పూన్చిన మల్లికాదామ మెపుడు। వకుటమందాకినీతటీమధ్యవీధి। నుసుపవిలసిల్లెఁ జదలేటి నురువుపోలె।నాటగోని మల్లికార్జుననామ మహిమ॥ (గీ)ఎన్ని దానంబు లవనిపై నెన్నఁబడును। నెన్నిధర్మంబు లవనిపై నెన్నఁబడును।నవియు విధ్యుక్తముగఁ జేయు నట్టి ఫలము।కలుగు శ్రీగిరిలింగంబు గాంచినంత॥(క)ఇనుఁడీ శ్రీగిరి మహిమలు।వినిన మనుష్యుండు వినందు విక్రమసేవ వనగమలు లాయభీకర।ఘనగళఘంటాకఠోరఘణఘణరవముల్॥ సీ॥ గోకర్ణగోకర్ణగోకర్ణసేవ్యంబు కాశికకాశికకాశికంబు। శ్రీధరశ్రీధరశ్రీధరావాసంబు కామదకామదకామదంబు। నిర్వాణనిర్వాణనిర్వాణశుభదంబు భైరవభైరవభైరవంబు। గాంధర్వగాంధర్వగాంధర్వమఖశాలి శైలాది శైలాది శైలయుతము। అంజనాదృశ్యవినుతవిద్యానువంద్య। సకలసంజీవనీవయాస్తంభకుంభ। కాయవరకాయభోగినీకాయసిద్ధి ఫలదమహిమోన్నతంబు శ్రీపర్వతంబు॥అనిన వేదవ్యాసుండు తరువాతి కథావినసనం బెట్టి దనిన సనత్కుమారుం డిట్లనియె॥(క)పంచబ్రహ్మమనస్తుత। పంచాక్షరమంత్రపఠనఫలసురస్ఫూర్తా। పంచాంబరీషగవిజిత।పంచశరోరగవిహంగ పర్వతలింగా॥(మాలినీ) పరమమహితచిత్రా భస్మసందిగ్ధగాత్రా। గురుశుభచరిత్రా। కుంజరిత్వక్కటిత్రా।దురితతృణలవిత్రా దుష్కృతధ్వాంతమిత్రా। భరితగుణపవిత్రా పద్మజస్తోత్రపాత్రా॥

గద్యము॥ఇది శ్రీమల్లికార్జునకృపాలబ్ధమేదురాష్టభాషా
విశిష్ట శివయోగగుణవర్య శేషనాథార్య ప్రణీ
తంబయిన శ్రీపర్వతపురాణంబునందుఁ
జతుర్థాశ్వాసము
సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీభ్రమరాంబాసమేత మల్లికార్జునస్వామినే నమః

శ్రీపర్వతపురాణము - పంచమాశ్వాసము.

శ్రీశైలపుణ్యమహిమము । లాశైలతనూజ వినుచు నానందసు
ధా । గాళిరసకేళిఁ దేలుచు । నీశానునిఁ జూచి త్రిభువనేశ్వరి పల్కెన్॥

శ్రీపర్వతంబునందలి మూఁడువృక్షంబుల మహిమ నభివర్ణించుట.

(గీ) శ్రీగిరిస్థలమధ్యమక్షేత్రమహిమ । లట్టి శ్రీగిరిశృంగత్రయంబు మహి
మలందు వెలసిల్లు వృక్షత్రయంబు విధము। తెలియ నానతిఁ గృపసేయు
దేవ దేవ॥ (వ) అనిన నమ్మహాదేవుం డంబికాదేవికిఁ గరుణార్ద్రహృద
యుండై కటాక్షించి యిట్లనియె॥ (సీ) అమ్మూఁడు శృంగంబులందున వృ
క్షసమారూఢి వర్ణించుఁ దరుత్రయంబు। తద్భూరుహంబులు దర్శించు
నరులకు సర్వాభిమతములు సంభవించు। నొకమ్రాని మొదలును నొకరు
మ్రానితుదయొక్కమ్రాని మధ్యము నంటు మానవులకు। ధారుణి స్వర్గ పా
తాళలోకంబులన్ గలచరిత్రము లెల్లఁ గానవచ్చు। నొక్క వృక్షమూలంబు
నొక్క టిర్థువృక్షత్రమొక్కటి యొకటిపుష్పంబు దాల్చు।వరుస బ్రహ్మాచ్యుతాం
బికేశ్వరుల మ్రోల। దీపవృదీపింప నియతిఁ గ్రీడించునతఁడు॥ (క) నొకభూరు
హంబుకాయలు।నొక భూమీరుహమ్ముపండు నొకతరుబీజం। బకలంకుఁ
డైభుజించిన । ప్రకటించి చరించునతఁడు ప్రమథులలోనన్॥ (సీ) త
ద్భూరుహంబులు దర్శించుటెట్లన్న మహాదేవుబాలుట్ల మల్లినాథు।భృ
త్యోపచారుఁడై పెరుఁగును నెయ్యిని పాలును గూడ ముప్పందుమునను।న
భిషేకమొనరించి యాదేవుని సహస్రకలశాభిషేకంబుగా నొనరించి।య

చించిధూపంబు లర్పించి యాదేవునకు నెయ్యి నీరాజనంబు లిచ్చి షడ్రి
సాన్నంబు లర్పించి తదుపరి మూలపంచాక్షరీమంత్రమున జపంబు।
ధీరమతిఁ జేయఁ గా మూఁడు దినములకును। దివ్యదృష్టి ప్రసాదంబు సెప్పఁ
డాసఁగు॥ (గీ) కరశకందరునిక్కప నందుఁగలబిలంబు। గానవచ్చునద
ద్బిలాంగణము దాటి। యంచ యోజనవిస్తీర్ణపరిమితమున। బిల్వనామ
మహత్తరోళిల్లు నంత॥ (సీ) అంతంత బిల్వవనాంతరంబుల మహాద్భుత
మైన క్షేత్రాంతరాములందు। జేసెంటనొక్కొక్క శివలింగమ్ము వసిం
చు బహుళాభిమతఫలప్రదము లగుచు। బారెంట నొక్కొక్క పరమహం
యమియుండు దర్శనపుణ్యప్రదాయకుండు। క్రోశంబు పందొకట గుడు
తపోవనము పుష్ప ఫలప్రఫుల్లవృక్షసంభరిత మగుచు। రమణ నంతంత నొకట
పురంబుగలదు। ప్రముదసంఘాత శాశ్వతఫలద మగుచు। గరిమ నంతంతఁ
బెకట శృంగములు గలవు। సిద్ధసాధనగంధర్వ సేవితములు॥ (వ) అం
తముండట॥ (క) ఛాయావృక్షం బొప్పను। బాయక తననీడమీఁదఁ బా
యవరునరుల్। భూయిష్ఠకామితార్థద మీ। కాయము లిడు మొదలె దృశ్యాక
రణిమహాత్మా॥ మఱియును సాధకుండు బిలాంతరంబున కేగి నంతట॥ (చ)

—(*)సాధకుండు మోహినియను గజంబును జూచుట.(*)—

ఎదురున మోహినిగజము పెంచ్చి మహోగ్రఘటయంకరాభటిన్। ము
దయుతఘీంకృతధ్వనులు మ్రోఁగనియుండఁగ సాహసోద్ధతిన్। బెదరక
నిల్చి సాధకుఁడు పెల్చననేగుచు విక్రమక్రమా। ప్యుదితమహాప్రతాపము
ననుండఁగ జూచి మదేభమున్నతిన్॥ (శా) కుప్పించుం గాలందుఁ బెంగలిం
చునదరున్ ఘీంకరించు రోషించు నైమాప్పించున్ గడునుస్ఫురం బెగయు
దానుద్యత్ప్రియావర్తనల్। దప్పించున్ దలకించు దాటుఁగడుఁ గో
ధవ్యాధలీలాగతిన్। తెప్పం బాప్పగ బిట్టువారు దిరుగున్ ధీరోగ్రఘీం
కారతన్॥ (వ) అంత సాధకుండు॥ (చ) తలఁగక చిక్కిన్ గొనక తొ
డమందక ఖంకళింకరయున్। దరలక పొలికట్టనక తాళిమిని స్ఫురత

ప్పఁద్రాక్షులుచున్ । గలఁగక తత్తరింపక నికాసము దప్పక సాహసంబు
నన్ । మెలఁగిన మోహినీగజము మెచ్చి రెయసర్పుని సత్యసిద్ధులన్ ॥ (ఉ)
అంత మఱందట॥ (సీ) మఱియొకచో వనములో మహాధరాగ్రము మీఁద

—(*) సాధకుండు భైరవునిం జూచుట. (*)—

సంధిల్లు బిల్వభూజంబుక్రిందఁ । ఈశ్వరేశ్వరుని బిల్వేశ్వరుఁ గని తొగిస
త్తరాత్రంబుల సాధకుండు । భక్తితాత్పర్యసంపన్నుఁడై భజియించియా
దేవుదీపతైలాంజనంబు । సేవింప దివ్యదృష్టిప్రకాశత నొందు కామారి
కరరోప కంఠమునను । ధారుణీకృతిశిఖిల్లుఁ దద్దళంబు । నందు త
పణిల్లుక్షేత్రపాలాభిధాన । భంగిం బాడ్పసూత్రునంములో భైరవుండు ।
నెట్టి మానవులే తేర నొగ్గు సేయు ॥ (ఉ) ఉర్వరవీథిపై నొగయు సుప్పనవీ
డఁగ నుబ్బిమోమునన్ । నిప్పులు రాలుమంటలును నిండఁగ గన్నులఁ గ్ర
మ్మనగొనన్ । గుప్పతిలంగఁ గొంబౌగలు ఘోరతరార్చులు సాగ
నొప్పుచున్ । జిప్పిలి ఖడ్గహస్తమున జిమ్ముచు హుంకృతి గూడ ను
ట్టుదున్ ॥ ఇట్లున్న భైరవుం జూచి ॥ (ఉ) ఉబ్బుదు సాధకుండు
కడు నుబ్బునఁ బొంగుచు సంతసిల్లుచున్ । బొబ్బలు పెట్టి తిట్టు పొ
ర పొచ్చము లాడుచు భీతిలేక తా । గొబ్బున నేగి యాప్రతిమ గట్టి
శిరంబున ద్రెవ్వ జక్కుఁడున్ । నిబ్బర మిట్లు మిట్టిపడి నిర్భయుఁ డూ
ర్ధ్వముఖ నిల్చె నట్లనున్ ॥ (క) మెచ్చితి వరమును నీకీ । వచ్చితి నతిసా
హసోద్ధతి మెలంగున్ । వచ్చితి వీటిం బిప్పుడు ఇచ్చితి నీకెవ్వరెదు
రు సుజనాధీశా ॥ (వ) మఱియు నద్దళద్వారంబు బిలద్వారంబు విచ్చె
యు మనుజులకు సాధకుండు విను బిలంబులో దరసి చూచెడు నరక శ్రీ

—(*) సాధకుండు తపస్విని జూచుట. (*)—

రంబులేని భైరవుండు తపస్విరూపుండై నతనిఁ (క) జడముడి తన్నె
గదిద్దుకొనమును సక్కించి యాసనమున బంచి కడున్ । నతిలో మె

దవ్వుల గదలంగ నెడమకు జపమాలవ్రాఁస వెన్నగు చాలఁగన్॥ (గీ) సూ
చించె మంత్రసిద్ధి చేకుఱగను సాధకుండు । క్రొత్తయౌవనాఢ్య మునినాథపౌ
వపలయౌననిన సాధకుతోడ నిట్లని పలికెను । మొగము తెప్పలు వి
చ్చితన్మ్ముఖముఁ జూచి॥ (చ) శరణము మాటిమాటికిని గదలెం జకోరుఁ గనీడు
శిరస్థలంబునై । కరములు సాగవేమతికిఁ గష్టదరిద్రము భక్తివాక్యముల్ । చె
రవుగ పెద్దకాలమగు పెద్దల మీకడ నుండఁగామమున్ । హరహర లె
క్కసేయవు అహంకృతిఁ గల్గిన యిష్టసిద్ధులున్॥ (ఉ) కంతు జయం
తుఁ దూపనవకాంతివిశేషవిలాసవిభ్రమం । బెంతయు మీఱుఁ నీ తనువు ని
ట్టిది సత్యము నవ్వ గాదు నీ । వింత టివాఁడ వేమిటికి నేగితి వన్న తపశ్శ్రి
వాయధీ। మంతుఁడవిష్ణు నన్ను వాక్రమాన పుంజించును నెన్నవచ్చునే॥
(సీ) అదె వృద్ధి యుండదట నద్దమై యున్నది యిది నూఱు మగని
ల్వలి బిలంబు । మును వెనక దగరును ముందట నయ్యున్న చంద్ర
మేపడి నెట్లు చనఁగ రాదు । భక్తిని చెప్పుడు భజియించు లింగంబు సా
ధకశక్తి యీగాలు నయ్య । పృథివిపై భక్తు లేబిలచయంబులు చేడ్కఁ
జేరి దృష్టాదృష్టసిద్ధి గాంచిరి । సాగసి పర్వత గహ్వరంబుఁ జూచి శక్తి గల్గి
గవిరెండు తలక్రిందుఁగాగ నేల । కుడిచి కట్టెదు ప్రాయంబు కొమరు
మిగుల తొలుకు తను చెంచితివి యేమి గుణముఁ గంటి॥ (చ) మత్తయుఁ

—(*) సాధకునకు తపస్వి బిలవృత్తాంతంబులం జెప్పుట.(*)—

తుద్వారబిలంబులును వృషభబిలంబులును బన్నగబిలంబులును ఖేచరబి
లంబులును మొదలుకొని పర్వతంబునఁ జేకొన్న బిలంబు లిరువదినా
లుగుకోట్లు ముక్తిప్రదస్థానంబులు వేయికోట్లు భుక్తిప్రదస్థానంబులు నూ
ఱుకోట్లు ఏకైకకార్యప్రదస్థానంబుల నంతంబులు గలవు అందులోనఁ గొ
న్ని వివరించెదఁ జనిమొదు వాఁడ లెట్లు చనిమొదు గాక వినుమనుచు
సాధకుండు నాకర్ణింప నభిముఖుం డగుచు తపస్వి యిట్లనియె॥ (సీ)
వినుము నేనొక నాఁడు విపినాంతరంబున విహరింపఁ దద్వనవీథి నడుమ।

పుణ్యసరోవీథిఁ మగ్నులై, వాడిని దివ్యాంగదీధితులు దివ్యాంబరములు।
నానాభూషణ ధరియించి యుత్ఫుల్లఫుల్లకసారసీరుహముల మాల్యములఁ
బట్టి మళ్లి కైలాసదేవు మహానీయపురమున కరుగంగఁ జూచి యాయ
య్యాతాద। సరసిజంబులఁబైఁ బడి సన్నుతించి। పుణ్యమున నిన్నుఁ జూచు
నీపుణ్యమబ్బె। వరవనాంతరశుభసరోవరమునందు। సంభవించిన గతి

—(*)కరవీర వనప్రశంస(*)—

ఉత్పల సంయుతంబు॥ (సీ) నరుఁడవో ప్రచ్ఛన్నహరుఁడవో నీవు
కిన్నరుఁడవో శివభక్తపరుఁడ వవ్వృత। కరుఁడవో పాతాళచరుఁడ
వో నీవు గాసరరుఁడవో శివయోగివరుఁడ విట్లు। మరుఁడవో దా
నవేశ్వరుఁడవో నిర్జరేశ్వరుఁడవో సంయమీశ్వరుఁడ వనఘ। యే
లోకమున నుండి యేతెంచి తిచటికి నేలోకమున కింక నేగు తెలుఁగు।
జీవవృత్తాంతమంతయుఁ జెప్పవలయు। ననుచు వినుతింపమునినాథుఁ
డట్లు పలికి। వినుతశోభన చెప్పెద విస్మయంబు। అనుచు మునినాథుఁ డిట్లు
ని యానతిచ్చె॥ (క) కరవీరుఁడనగ మత్రి। కరవీరగుణాకరుండు కదమభ
యుత భక్తి। గరవీరేశ్వరుఁడనని। గిరివీశుఁ బ్రతిష్ఠించె గ్రియుఁడాలుకా
ఘూ॥ (గీ) అవలితంబగు తపము సేవాచరింప। హరుఁడు ప్రత్యక్షమైయి
ష్టమడుగు మనినఁ। బుడమి సర్వాంగకంబులు పొందమ్రొక్కి। భక్తిసం
యుక్తినిట్లని ప్రస్తుతించె॥

ఈశ్వరుని కరవీరుండు స్తుతించుట.

తారావృత్తములు.

శ్రీపర్వతనిరపోనసభక్త- తాపసకల్మషచయసంహరితా- మా
నిత్యపూరితశ్శ్వచినుతపాద - శ్రీనగశృంగస్థితశోభాపీఠ- వితతచతుర్దశభు
వనాధీశ ప్రథిత శ్రీపర్వతమల్లేశా॥
నిఖిలజగద్దీనజనభక్తవశ ప్రకటభ్యాలస హరవిహారీశ గి విభుల

హిరణ్యం విశ్రుతిపుణ్యం। వికసితకీర్తిం విలసితమూర్తిం । నిరుపమశక్తిం నిశ్చలభక్తిం। ద్రవ్యపతిస్త్వం ధనేశత్వం । కురుతేస్సృజతే కరోతినిత్యేరచయతినిదధాత్యుత్పాదయతి।ప్రభవతిభావయతిసంపాదయతి॥ ౨॥

దేవ శ్రీపర్వత మల్లీశ్వర। శాశ్వతవైభవ సకలప్రాభవ । విశ్వ
ముఖాంబుజవిశ్వవిలోచన। విశ్వేశ్వరవిశ్వంభర మార్గణ। నిశ్శ్వాసీకృ
త నిఖిలశ్రుతిచయ। భవతికీర్తిశ్రీధావళ్యం॥ ౩॥

శరదభ్రమతి మందారతి కుందతి।నందీశతి నవనీతవిహారతి కర్పూరతి కైలాసతి చంద్రతి। కంఠీరవతి క్షీరసముద్రతి కుంజరతి డిండీరతి హారతి। నక్షత్రతి మరుదశనతి హంసతి। విచకిలతి ప్రాలేయతి కుముదతి॥భక్తవత్సల పురహర శ్రీపర్వతాధీశ్వర మహేశ్వర। సమధిగతపాతాళగంగాసలిలబింబితహర్మ్యమందిరలలితపుష్పంధయా హల్లకగంధిపాణిగ్రహణకౌతుక। దేవ సర్వజ్ఞాదమస్త్యేతవ మహత్త్వాంకేసమర్థా।దుగ్ధపాథోధిప్రభూతోద్ధూతగరళనీతిప్రణయా తే కమలజాతః కమలశత్రుః కమలమిత్రః కమలనేత్రః క్రతుభుగధిపః కవ్యవాహః కద్రుజః కాలోతరేశః। కమలసంభవనందనః।ఖరకరసుతః ఖచరేంద్రముఖా దేవ శంకరః పార్వతీశః త్రిభువనాధిపఫాలలోచన। చంద్రశేఖర నీలకంఠః శ్రీగిరీశ్వరం కుశిష్టమాలి।ఖిలశపస్తువతి నాతి స్తౌతిశంసతి కీర్తయతే ప్రశ్చఖ్యాతేయః సుదతిశ్లాఘతిపరివదతి భణయతి॥ ౩ ॥ భ్రమరాంబాముఖపంకేరుహావిర్భావిజనకారణాదివసుకరస్ఫురత్పేంఖితప్రఖ్యాం జ్వలనశిఖాసిస్థితప్రసవాగ్యాధరాపస్య శ్రీమత్పర్వతమల్లికార్జున శ్రీశంభో తవ నిర్మలకీర్తి।జృంభితరేఖావక్షోభోత్థితత త్తన్మధావళ్యం జేతుం।కమలజపుత్రం నైర్మలమిత్రం । ఘనకైలాసం కంబువికాసం।పద్మజయంతీపవనాశపతిం॥ ధవళితకుందం తారాబృందం।సురకల్పకుజం పురుహూతగజం। వనజభవాఖం వర్ణితదానం।శరదభ్రేతి హాసస్ఫురదమృతశశ్వత్తుషారమిత్ర ప్రాఘ్నీస్ఫుర్తి
[illegible] పాంచజన్యగతి గాయతి॥ ౪ ॥ [illegible]గనసంగతుభాంగ

—(*) కవిరాజవిరాజితము. (*)—

కురంగకరంగయుతస్వచ్ఛం। శశిచ్ఛవిగుచ్ఛసుధారసకచ్ఛజటాఘటనము
తిచ్ఛందం।గర్వితలాంధకఖర్వటహారణాఖర్వశుభ్రతిగంధవనవిహారం। దు
ర్వహాఘనచర్వణదనుజసుపర్వనుతశ్రీపర్వతలింగా ॥ ౫ ॥ అద్రిభవవిమి
త్రిభవచిత్రకరనేత్ర శతపత్ర సుపవిత్రతవిచిత్రచారిత్రా।పంకజదృగం
క మకరాంక హరకింకర వశంకరశశాంకధర శంకర మహేశా॥ అక్ష
య విపక్ష సురరాక్షస బలక్షపణ లక్ష్యనిటలేక్షణ కటాక్షవిక్షేపా। ద
క్షసవశిక్షణసమక్షసంద్రుక్ష శివ రక్ష మాంపర్వతాధ్యక్షా॥ ఉద్యానసం
తేకకు బంతేషు ప్రసృమలనిమలకీలితేః నీతా స్తవ అభ్రిము పరివృద్ధవిభ్రి
మసృశా। శరదభ్రిభ్రాజచ్చంద్రాభ కుండాదభ్రిశిత భ్రిద్యుతయః శు
భ్రిమహాభ్రినదీప్రతినిధయః। సురతరుగుచ్ఛాయాపరిస్ఫురితాగుచ్ఛస్ఫ
టికశ్మదయః। స్వాయతురుముదస్ఫాగద్యోతా స్ఫుటవిచకిలతిస్ఫూర్తి
స్ఫురణాధారకృట్టహాసప్రకృతికృతయః। అక్షయకరుణాలక్షణవిచక్ష
ణ। యక్షామునిరక్షాదక్షకటిక్షితిక్షుభితక్ష్వేదాక్ష్వేదితరక్షక్షేత్రక్షపణ
క్షమఖిలశ్రీమత్పర్వతమల్లీశ్వరమూర్తీ॥ శ్రీపర్వతపురసింహాసనవర।లిం
గచక్రవర్తీ శ్రీగిరిమల్లీశ్వర।వర్ణస్వజటాట పికోటితపాటలసుమనస్త
టినీయుక్తా। రుచిరబిసప్రకరశరజలదసురద్విరదమహుధరణిరుహాస్వజవ
ననిర్వాయాదతిభీతికమణిస్వర హేమస్ఫురద్వృగ స్ఫూర్తిధగద్ధగితలసద్ధ
వళనయనః॥ ౬ ॥ అని స్తుతియించి యిట్లని విన్నవించె॥

(క) కంజభవాండోదుంబర।సంజాతనికృష్టజంతుసంసారమహా। మం
జులనాటకమాయా। పుంజము సురవైభవంబు బుద్ధిం దలంపన్॥ (క)
నిత్యేతరు లింద్రాదులు। నిత్యుండవు నీవు నిఖిలనిమాణభవా।నిత్యా
చరణక్రియార్థమ్ము। లత్యుత్తమపుష్పభూరుహములై యుండన్।(గీ)
భగణ నిన్నిట్లు వృక్షరూపంబుఁ జేసి। అభవయందులపుష్పంబు లవ
ధరింపు। దేవలోకేశ శివజగద్ధితచరిత్ర। పరమపావనభవ పరబ్ర
హ్మరూపా॥ (క) అలికాక్ష తత్ప్రసూనవు। దళములఁ బూజించున

తపస్వి తన్ను చెట్టుగాఁ జేసి పుష్పాలుగోయించి పూజగైకొమ్మని కోరుట.

ట్టి ధన్యుల కెల్లన్ । బలభేది విభవ మొసఁగును లలాలల ౼ జింప నొసఁగు నపవర్గంబున్॥ (గీ) అనుచు నసమానబహుసుందరను సు ట్లయొసఁగ । వసుధ వింసిల్లె గంధీరవన మనంగ । చెట్టువాకిఁగా నరా చీవనంబు । ఘనుఁడ సీపుణ్యఫలమునఁ గానవచ్చె॥ (క) కనల కు మింకఁ దపోధన । కనలితివేనిపుడు మమ్ముఁ గానఁగరాకుండ డిదిక రవీరవనక్రమ । మది పుణ్యసరోవరంబు మది యెట్లన్నన్॥

—* పుణ్యబిందుసరోవర ప్రశంస. *—

(సీ) పుణ్యబిందుకదంబ ధీవర పారీణసహితమై తాప సాశ్రమము వోలె । దారుణ బకకంకధార్తరాష్ట్రవ్యాప్తి నభిమత వ్యాసకావ్యంబు వోలెఁ । జీ కాలయుతమహాజీవ నస్థితియందువర మంత్రసిద్ధ దేవతయుఁబోలెఁ । గచ్ఛపవరగళంఖస్థూలపద్మవి స్ఫార్తుబధననాథు పురమువోలెఁ। బుషుఁ రోత్పల్లహల్లకపుండరీక। ఫలితమకరరందవిభ్రమభ్రమరకర। గాయకోత్తమబంహిష్ఠగానఘోష। రూఢముఖదంబు పుణ్యసరోవరంబు॥ (గీ) లోకపావని పాతాళలోకమార్గ। మీసరోవరమాహాత్మ్య మిదిమదీయ్య। విధముఁ జెప్పెద వినవయ్య విమలచరిత। పావసింతును శాంకరీపట్టణమున॥ అట్టిపురంబున కట్టి నామంబె

—(*) శంకరీపట్టణనామప్రశంస. (*)—

ట్లయ్యెనంటేని॥ (ఉ) బాలకిన్నైభవాని హిమపర్వతపుత్రికయైన నాఁడు తా। శీలవితాంగి బొమ్మలకుఁ జిత్రపువన్నెల బొమ్మ షాత్రికల్। చాలఁ గఁగొంచు రమ్మనుచు సమ్మదలీలల నేగి జాహ్నవీ। కూలపవిత్రదేశమునఁ గొమ్మలతోడుత నాడుచుండఁగన్॥ (క) సురకన్యలు నహికన్యలు। గిరిక

న్యాసముదయంబు కిన్నరకన్యల్। వరరుద్రకన్యకలుహిమ। గిరికన్యకఁగూడి వెలుగు క్రీడయొనర్పన్॥ (ఉ) అంబిక జాహ్నవీతటమునం దొనరించెనుబొమ్మరింట్లచం। దంబున నొకట్టపట్టణము తత్పురమధ్యమవీధిభక్తితో।శంభుఁ బ్రతిష్ఠ జేసి జలజాననయుత్సవపంబు సేయఁగా। లాంబకుడంబుఁగని సంచితసౌఖ్యము లందుచున్నెడన్॥ (క) జలజాయతాక్షియప్పురి దలఁచిన శివుడెటిఁగినీవు దలచినపురియున్। నెలకొలిపితినీవురి గాంచఁదలఁచిన సికతాపురంబు తామరసాక్షీ॥ (వ) అనినవినియుభవాని యత్యంత సంతోషాయత్తచిత్తయై ప్రస్తుతించె నదనంతరంబు॥ (క) శంకరునర్ధాంగనయగు। శాంకరి జలజాయతాక్షి సంధించుటకున్। శాంకరిపురగమనఁ బరగెను।శంకరు భజియింతునచట సమ్మానమెసఁగన్॥ (క) నాపేరుప్రప్పంతుఁడు। శ్రీపర్వతమునకువచ్చి శ్రీగిరినాథున్। శ్రీపాదము లర్చింతును దీపితశివభక్తియుక్తి దృఢనియమములన్॥ (గీ) ఇట్లువతించి యొకనాఁడు వనంబు। పుష్పనివహంబుఁ గోయంగఁ బోవ వారిఁ గూడ నేతెంచి యేనుగూడి యొకట।ఘోరనిస్వాన పటహానిఘోషమెసఁగ॥ (క) అప్పుడు దశదిశలందును।గప్పుడు గతిదప్పికీలుకడురయమునఁ దా।కప్పనధరణిన్ బడుటయు।నప్పుడుతనుఁబట్టఁబన్నగాంగనలెల్లన్॥ అరుగుదెంచి (గీ) యువతులంతంత ప్రియమునసల్లసంబు।నడప నసలారఁ దన్నునెన్నడుము దొడికి।యింతు లిరుగుబ్బ పాలిండ్లు నిరియఁబట్టి కదిసికొనిపోదు రభినవకళలతోడ॥ (వ) అందులోనొక్క పౌరంధ్రాంగన నీదువృత్తాంతంబుఁ జెప్పిద వినుమనియిట్లనన్॥ (సీ) పూర్వజన్మంబున భోగీశుఁడనులింగమునకుఁ బూజాబంధములు రచించ నొక్కపుష్పంబులో నొకతేటిదగిలిన తప్పునకై నీవు ధరజనింప। వలసెనప్పులవాఁడవుగాన నిన్నుభవుఁడు కరుణించు ననుచుఁ జెప్పి। నాతులఁ గొని పోయినాగలోకంబున భోగవతీనదీ పులినతలము। నందు నిలిపిన దివ్యదేహంబునొందె। తెలిసెజాతిస్మరత్వంబు దృఢముగాఁగ। బరమవిశ్వాస భక్తిశాస్త్రచర్య। భోగనాథునిఁగని మొక్కి పూజసేయ॥ (గీ) పుణ్య

ఫణిదాయకుండగు భోగినాథు। నెమ్మి పూజింపనను గరుణింపుచుఁ జట।
చంద్రకోటీరు శ్రీగిరీశ్వరు భజింతు।ననుచు నామానితనశ్రీ కరిగెసంగ॥

—(*) వృషభబిలవృత్తాంతము. (*)—

(సీ) వినవయ్య మరియును విపినాంతరంబున కేబత్తిరికిఁ బ్రీతి నరుగు నెడను। నందొకట యాబోతు నచలింప్రభతోడ నున్నతాకృతిఁ జూచి యుల్లసిల్లి। నొకరుపుణ్యుఁడు సముత్సాహభక్తితో నం బ్రదక్షిణం బాచరించి। పలుమారు మ్రొక్కుచుఁ బ్రణుతించి వృషభం బు ఇక్కడమగడితాసిబిలంబుఁ। జొచ్చిన నామది చోద్యమందుచువచ్చి యాయయ్యకును మ్రొక్కి యతనిఁ బొగడి।యెందనుండుదు వెవుడ నీ వెవ్వ రనఘ। యిట్టి వృషభంబు నెక్కడి కేగు తెరఁగు ఇంత సంభ్రమ మేల యుండేల సిద్ధి।నీకు నియ్యాన చెప్పుము నిక్కముగ్గ।అందు నాతప సి యిట్లనియె॥ (సీ)విన వయ్య యితఁ డాదివృషభేశ్వరుఁడు కర్మజనుల కు వేడుకొ చదమొందు।జగముల రెండవ సర్వేశ్వరుండన నాద్యుఁ డు శ్రీపర్వతాగ్రజుండు। నాలుగు యుగముల నాల్గు పాదంబులన్ దే యుగాంతరమున మెలఁగి నడుచు సప్తరాత్రంబులు జనులెవ్వ రేనియు ననశనవిధివ జేకాగ్రచిత్తుఁ। డగుచు నీబిలమార్గంబు నందు నిల్వ। నం తఁ గృపపుట్టి వృషభేశుఁ డరుగుదెర। తోలఁగకా వృషభేశుని తోఁక బ ట్టి। బిలములోనికిఁ గొనిపోవు బుధులగతని॥

(క)వృషభపురీప్రాంతమునను। వృషభేశుఁడు గొంచుఁ బోయి వి డుచు నతందున్।వృషభేంద్రతీర్థన్ మాడియు। వృషభేశ్వరుఁ బూజ సే యు విమలాత్ములకున్॥(గీ)అంతఁ బ్రత్యక్షమై వృషభాధినాథుఁ। డెల్ల కార్యార్థసిద్ధులు నిచ్చుచుండు।వారిలోపల మోక్షాభివాంఛితులకు। నె ల్ల కైవల్యవిభవంబు నిచ్చుచుండు॥ (ఉ) కామితభోగముల్ త్రిగణికాపరి రంభణదివ్యసౌఖ్యముల్ । కామదుఘావళుల్ సకలకల్పమహీరుహసంచ యంబులన్। గామశరీరసంపదలు కామనిషూదనుఁ డిచ్చు నిచ్చలున్। గా

మింతభక్తిఁ గొల్చు ననఘాత్ములకున్ దయతోడ నొండియున్ । (వ) ఈవృష భేశ్వరు చేత నిష్టార్థసిద్ధిసముదయంబులు వడసి సాధకుండు॥ (చ) తమ నిజవాసముల్ దలఁచి దప్పక యీవృషభేంద్రమూర్తి యా । విమల తనుండు నిల్చి నను విశ్రుత వాలముఁ బట్టినన్ నిజ । క్రమమునఁ దెచ్చి యా బ్బిలముఖంబు చెస న్వెడలింప నిష్టితా । ర్థములను సంభవించు నని తాపసముఖ్యుఁడు చెప్పి వెండియున్ ॥ (మ) తన సల్లంతట నొక్క నిమ్మను

—(*) తాళవృక్షప్రశంస. (*)—

జదేశస్థానసంకీర్ణతా । శనమధ్యంబున నుండె నేను ఫలముల్ వాంఛారతిన్ గోయుచున్ । కనఁగొంటిన్ భువి నొక్క తాళదివి దాఁకన్ వీడి యందుండి తాృనిశంబున్ ధర కేదిగన్ బెరుగఁగా నాతాళవృక్షంబుపై॥ (మ) కనుగొంటిన్ శతరుద్రు దగ్గిరి కివృక్షారూఢుఁడై కొల్వఁగా । వని కీర్తింపఁ దపస్వి దోఁచెఁ దపసుం డత్యంతమున్ గ్రుంకినన్ । ఘనతాళంబును గ్రుంకఁ దాపసి ధరాగ్రస్థాయునై యుండినన్ । జనిమె న్నాని నుతించు వేఁడితి మహాశ్చర్యంబు సంధిల్లగన్ ॥ (గీ) తాళదివి కేగి యిట్టుల ధరణి గ్రుంక । వెలువ కేరీతి నిల్చితి వృక్షశృంగ । మెక్కి యెవ్వారికంటి యుండె మిసిద్ధి । భూజ మొప్పాటు నీకెట్లు పొందుపడియె॥ అనవుడు తపస్వి యిట్లనియె ॥ (క) జననుత యీప్రాంతంబున । మన కడనైమె నిల్చి యుదయమజ్జనకాలం । బున లింగము పూజ సేయుచు । ననవరతధ్యాననిష్ఠ నలవడియుండన్ ॥ (సీ) తుదల నకారాంశులు దోఁపంగ సితాది తుదయాకులను మట్టతు నలదోఁచె । నుదయాదిదీధితు లావవంగ నీమా్రిను నుదయాద్రిగ్రామకులు నుద్గమించె । మొదలమయూఖముల్ మొలవ నీవృక్షంబు మొదలి పత్రంబులు మోసులేసె । కొదమనూనూగు వేగోనలు దేవులు సాగదుదిమోసుటాకులు వొంగలించె । పొదలి భానుండు యుదయింప భూరుహంబు । చేచిన యంతంత నుప్పనఁ బెరిగె దివికి । వినుతలింగార్చనక్రియాశైలభక్తి రీతి నుంటిని సిస్థాగరిష్ఠమునను॥ (క) రవిరథ మేగఁ దివి

కేళ । దివి వాఁకను దరువు పెరుఁగఁ దిరము గ నుండక । నవకవలక
ణేఖాంతర భవనస్థితి నున్న యట్టి భ్రమరముఁ బోలెఁ॥ (గీ) తపనుఁడు మ
ధ్యాహ్న వేళ బాదపము దరిసి । వలిన మిత్రుండు హర్షించి సన్నుఁ జూచి ।
యినుఁడు సత్కారసంతుష్టహృదయుఁ జేసి । అనఘ యెయ్యది యీప్సిత మ
డుగుమనిన॥ (వ) దినకరుఁ జూచి యిట్లంటి॥ (సీ) సప్తాశ్వవివయ్యా
సర్వాదిసారభామోత్తమశ్రీగిరి యయునికిపట్టు । హరిపద్మసంభవాద్య
మరాధిపతినైన నమల్లికార్జునుఁడు మహోల్లభుండు । వేడు సింగెటకంటె
వెలయొందు భాగ్యంబుగలుగ నేటికి నాకుఁ గమలమిత్ర । యేమియు నే
నొల్ల నీతాళవృక్షంబు ఈక్షితి నుదయించు టేమి తెలుఁగు । చనఁగ న
యుఁగ కొనసాగశక్తి యెట్లు । గలిగినను మోచు టిది యేమి కారణం
బు మొట్టి తెలుఁగు సేభువి గ్రుంకు టేమి విసము । తెలియఁజెప్పుము యిం
తయు తీవ్రకిరణ॥ అనిన నతనిఁ జూచి సూర్యుండిట్లనియె॥ (వ) శ్రీప
ర్వతుని తపోమహాత్మ్యంబునం జేసి శ్రీనగంబుమీఁద సూర్యతాళంబులును న
క్షత్రతాళంబులును వెలసెను సూర్యకుండంబున స్నానంబుఁ జేసి సూర్యే
శ్వరలింగంబును బూజించినవారికి సూర్యపదంబు గలుగు । నిట్లు ద్వాద
శాదిత్యులు తమతమ పదంబులు వడసిరి । యీశ్వరానుగ్రహంబున సూ
ర్యతాళం బెక్కి వచ్చినవారికిం గామింపలేమియును బద్మరాగమణులైన
గొమ్ము నిచ్చెద శ్రీగిరీశ్వరుఁ బూజింపఁ బొమ్మని యొప్పించి సూర్యుండరుగ
నకుటజంబును భూగర్భంబుం జొచ్చె మల్లికార్జునదేవుం బూజింపఁ
బోవుదనని యంత యందపస్వి చెప్ప వింటి మరియును॥ (సీ) వెండియు
నొకనాఁడు విపినస్థలంబున నుండంగఁ దన్మ్రోల నొకఁడు ఛీని । గొని
యురంబున నంటుకొనియున్న యర్భకశవము దానును వచ్చి చక్క ని
లువ । నోరోరి భీతాత్మ యెక్కడ నుండి నీ వేతెంచితివి యిది యేమి శవము ।
యేపురంబుననుండు టెప్పుడు చెప్పు డవనుచు నాతనిఁ జేరి యడుగ వా
నిమినుతవిపవర్య పులి నుండి వేగఁ జాము । గదలి పువ్వంబులకుఁ బోవఁగ
దుప్ప గదల । కెలనదీతీరమునఁ జేరి సజ్జ పెట్టి । కొంత దవ్వేగి పూ

చుఁ గంటి కుతుకమునను । ఇట్లు శౌచంబునకుం గూర్చున్న యెడ ॥
(క) మావాకిట లజ్జింపక । యీ వెంగిలి యిట్లు సేయ నుచితమె
యనుడున్ । భావించి నాల్గు దిక్కులు । వేవేగమ చూచి చాలవిస్మ
యామందన్ ॥ (ఉ) ఇక్కడనూరు లేదుమరి యిల్లునుగాదిది యేమి చో
ద్యమో । అక్కజమంచు నొక్కశిలయొక్కడ నిక్కవగా నొనర్చెఁ దా ।
జిక్కన గొంత దవ్వరిగి శౌచము సేయుఁ దొలంగుసంతలో । నక్కడ నిట్లు
వల్కెనచునక్కడనక్కడ రాలనిచ్చెనన్ ॥ (చ) సరభసలీలకొంతదవ్వుచయ్యొ
న నేగితొలంగి తాఁ బహి । ర్భరణము దీర్చి యంతటను శౌచము నా
చమనక్రియాదులున్ । బరిణతినాచరించి పురభంజను నీశ్వరుఁ బూజఁ జే
సి తాఁ । గరమున దొప్పఁ బట్టుకొని క్రమ్మఱ నేగితి దొంటిచోటికిన్ ॥
(క) కందువ దప్పక నటభి । త్సొంద పోయెటంచు నడుగఁ గమలదళా
క్షుల్ । మందటమేనలు చూపక । యందఱు నేతెంతు రచటికన్నము గొ
నుచున్ ॥ (ఉ) పంకజలోచనల్ మృదులపల్లవకోమలబాహువల్లరీ । కం
కణనిక్వణన్మణివికాసము శుద్ధగ నొప్ప హేమతా । టంకమణిచ్ఛటల్
కిరణటంకవిటంకవిఘట్టనప్రభల్ । పంకజమిత్రుతో నొరయ భామలు
భిక్షముఁ దెచ్చిపెట్టుచున్ ॥ (గీ) అతివయందిచ్చు దివ్యాన్నమనుభవించు ।
పుణ్యఫలమునఁ గంటి తత్పురవరంబు । అంతనప్పుడు కమలాక్షుయంబు నగు
చుఁ । జలినపత్రాక్షి యొక్కతె నన్నుఁ జూచి ॥ (సీ) తనపురంబునకు న త్తె
రుణి తోడ్కొని పోయి నవసౌధపీఠిపై నన్నునునిచి । అభ్యంజనాదిక క్రి
యాన్వితుఁ గావించి రమణతో దివ్యాంబరములు దాల్చి । షోడశాభర
ణసంశోభితుఁ గావించి గంధమాల్యాదిశృంగారుఁ జేసి । బంధురదివ్యా
న్నపానంబులను దన్పి పొలఁతి కర్పూర తాంబూలము లిచ్చి । వనిత మరి
యంతట నన్ననవరతభోగ । సౌఖ్యాంబునిధిలోనఁ జొక్కఁ జేసి । చా
రులోచన మరి దివ్యవరసుకోట్లు । సలుప దద్దభూ మొందిన లలన
చూచి ॥ (క) నిక్కంబు నాథ నీసతి । దక్కఁగఁ జూడాయనుచునా
స్మొదలంచిన భావం । బక్కామిని తనమదిలో । నొక్కింత యెఱింగిన

ఱివ్వి యుగ్మతి యంతటన్ ॥ (ఉ) చెచ్చెరఁ గర్భముఁ దనదు చేతు లయంమునుఁ ద్రొచ్చి యర్భకున్ । బుచ్చి మదీయదేహమునఁ బొమ్మని వైచినదాని నెప్పుడో । వచ్చి ధరాతలంబునను వ్రాలితి యిట్టిదిఘం దమంచు నే । నచ్చరువందఁ జెప్పి పురి కన్యకజోత్తముఁ డేగ వెంటి యున్॥ (సీ) అంతట నే వినోదార్థమై యేగుచుఁ గను గొంటి నొక

—(*)బాలబిలప్రశంస. (*)—

గిరికంధరమున। నొకమహాబిలములో నుండి యేతెంచినఁ గాంచి యా ముని యున్నకడకు నేగి। యెక్కడనుండి నీ వేగెదవనవ్వుడు నిది బాలబిలమం దురందు మొదల। గదలక దినసప్తకము నిద్ర నుండ నొక కొండబిలమున నుండి వచ్చి। నగసపంచామృతము చిక్కఁ నవతపాప। మంతి నిటు పట్టుమ ని చేతికిచ్చి పోవ। కంటకంబున వాపోవు గరచు వచ్చు। సాధకోత్తముఁ డను వృమాంసంబు దినగ॥ (క) తలకక గండ్లికరవక కలఁగక కరమడ్డమిడక కదలక మదిమై। నులుకక బెదరక యదరక। యలఁగక మెలఁగినను దేవ తాంగన మెచ్చెన్॥ (క) ఆపనిత దివ్యదేహము। గావించి యాభీష్టసిద్ధి క రుణించిన సం। భావనముఁ బొంది యిచ్ఛా భూవలయంబునకు నెట్లుపో యెదననుచున్॥ (గీ) యోగవాగాలు వెట్టి యాద్యస్తుఁడగుచు బహుళ శిలలందుఁ బదిలమే పాలనసిన। తాపసోత్తమ వినవయ్య తత్క్రమంబు. అ నుదునమ్మని యిట్లనియానతిచ్చె॥ (సీ) కల్పోక్తిపదముండి కడురయం బునఁ బ్రోవఁ బర్వతాకృతి నొకట పాము నిల్వ తద్వదనము బిలద్వారంబు గాఁ జొచ్చి సరణంబు కడచను శంకలేక। ప్రథితశూలాకృతి పావాలనే మెట్టి శ్రీకంఠుఁ బాదుకాసిద్ధనాథు। కడకేగి మదిలసద్గౌరవంబు జలంగద శించినిష్టచౌతనరనిపుడు। మూలపంచాక్షరీమంత్రమును జపింప। నురగ రాజు ప్రకటమై యుర్విసుండ। చూచి కడకేగి మరుగునఁ జూచుచుండ। న ట్లు మరియొకట సరణంబు నధివసించె॥ (క) ఉరగంబు గడచి ముందట। దరిదొరకుచు నిలిచినీరు ద్రావు నపేక్షన్। సరసీజలములు మెట్టిన। కరము లు దెగిపడిన నపుడు కడు వేగమునన్॥ (క) కదియంగఁ బట్టితునకలు। మొ

దలుసంధానకరణి మోపినకడకన్। ముదమందిజలము దోఁచిన।నసిక
ఠారిపాణిగాఁ నరుపండిమదిన్॥ (చ) అనుగఁగనంతముఁదటముదాం
ధగజంబులు పార్శ్వదెంచిరన్।సరములు సోఁకకుండఁగొని కఠారిపాణి
యై మీఁదజల్లుచున్।కరుణకు దేహముల్ మసియఁగావడిఁ బారుమదేభ
రాజితా। నరుగఁగనంతరాలు దమనంటఁగజికిరిన భద్రదంతులన్॥(క)
ఘనతుండంబుల నిడుకొని।యనిశంబు శిలోదకంబు లనివారిటదెసన్। గని
చల్లిన నవి వాయుఁడు। చనియేనుఁగులన్ జూచిమరియు సమ్మదమెసఁ
గన్॥ (గీ) తాను గరపబ్బులశిలోదకంబుఁ బట్టి।యెదుట ముందటనంటు
రాలంటుకొనఁగ। దడముకంతంత నాశిలోదకము జల్లి।ధరణి నటమీఁ
దవెను వెనరు దాఁటిచనగ॥ (సీ) భూమండలము ననభోమండలమునిం
డిసర్వదిక్కులుగప్పి సమధికముగ। యోజనోన్నతమును యోజనాయత
ముసై యుండు బిలంబులోనొక్క తరువు। గనియాకుజంబు మార్గంబని మె
క్కంగఁ దనకంతనొకకోఁతి తెరువుఁబొంది। నమ్మహీరుహశాఖ మం
దందనాటుచు నురుకుచుఁదిరుగుచు నుండనంత। సిక్కమాఁకలి పుట్టినం
ద్రాక్ష ఫలము। తానుభక్షింప నొకచిలుకతనువుఁ బొంద।మానిమీఁదనె
చిలుకమైమసరిమసరి। క్రమముమీఁఱఁగనొక తరుశాఖగదియ॥ (క) త
నకంత భ్రమరతనువై। ఘనపరిమళపుష్పగేణుకాంతామతితో। ననవర
తంబునుదిరుగుచు। చననటగగనమునసొక్క శైలముపొంతన్॥ (ఉ) శ్రీ
పరమేశ్వరార్చనము సేయుచునుండు మహానుభావునిన్।దాపసిఁజూచి
యేనడుగుదమ్ములమీఁద వసించునంతఁద । ధ్రూపనుమాన్చి దివ్యముగు
రూపముగా మునినాథుఁడిచ్చి ది। గ్వ్యాపితవర్తనల్ సుజనవంద్యుఁడు
దెచ్చిదయార్ద్రచిత్తుఁడై॥ యంత సాధకునింజూచి యాతపస్వి యిట్లని
యె॥ (గీ) సాధకోత్తమ యిదియె ఖేచరబిలంబు।మరియు ముందరపెను

—(*) ఖేచరబిలప్రశంస. (*)—

మంటమండుమూర్తి। నున్నపావకశిఖలుపై నురుకనీకు। యోగవాగాల
గతినుండుయోగివర్య॥ అనిన సంతోషాయత్తచిత్తుఁడై॥ (క) ఈతాప

నీచెప్పినక్రియ। నాకతపముగునగ్నిశిఖలయందు రుకునుఁ బ్రస్ఫురాగ్నియో
గవాగల। భాతిగా సిద్ధించుఁదనకుఁ బరమేశుకృపగా॥ (సీ) పడసిరిహా
సాగ్రిపరిమితంబయ్యును సర్వసిద్ధులునాకు సంభవించె। గమకింతుయో
గవాగలుమెట్టిదలచిన ఘువనంబునకుఁబోదుఁ బుణ్యచరిత। నాగలోకస్వ
ర్ణనలినంబు వీపించు భోగవతీనదిపుణ్యజలము। భాగిరథిని దెత్తు భవ్యో
దకంబులు కలువలుపుండరీకములు దెచ్చి।శర్వుసర్వేశుఁ బర్వత సార్వ
భౌము। నంబికాధీశు శ్రీమల్లికార్జునేశు । నభవుఁబూజింతు ననుచు
నాయతియు నరిగె॥ అసనఁ దపస్వింగాఁజూచి సాధకుం డిట్లనియె॥ (సీ)
ఒజ్జలశిష్యుల కుపదేశములు చెప్పు విధమునఁ జెప్పినవెఱవ నేను। చాలునీ
ధర లింగ శ్రీగిరి మహిమలు ఎన్నంగ నాపద్మజునకుఁ దరమె । మెట్టు
దు పులినైన మోహింగా రాకుండ భంజింతు కడకాలఁ బట్టియే
ను । దక్క నాగమనంబు తద్య మిట్టిది పెను దౌర్జన్య నేబిలమైన దో
చిపోదు । బిహ్వలము లేక మదింతు విఘ్నములను నీదుశివలాంఛనం
బులునిన్నుఁ జూచి యోడిలంఘింపఁ జాలకయుంటిఁగాక । చాలినన్నాగశ
క్యమె సంద్యమీంద్ర॥ అనుడుతపస్వి వితర్కించె॥ (క) మదివెఱఁగు
నొందియుయుక్తులు । వెదకుచు దనముకుర- మీదవేలిడి శిరముఁగా । గది
యించిదిన కళాసము వదలించుచుఁ జంకిసిడుచు వేగమెంచనుచుగా॥(వ)

—(*) భైరవబిలప్రశంస. (*)—

ఇవ్విధంబున వీనికిఁ జికిరింప రాదనుచుఁ దపోధనుం డదృశ్యుండైనఁజూ
చి సాధకుండును నతనిఁ గుటిలతపస్విగా నెఱింగిచన నంతకుమున్న భై
రవుండు బిలద్వారంబున నొకర- బెబ్బులి రూపుదాల్చి యుండె నంత॥
(సీ) జితదైత్యకరవాలజిహ్వా సాగగనిచ్చి యాయుతదనగహ్వరము దె
ఱచి । బ్రహ్మాండకపాలగ్రాసకబుద్ధిని భీకరాకృతి నేచిబిట్టులాడు। గం
డము పేంద్ర సంఘాతంబు లూటాడ నిశ్వాసపవనంబు నిండనిగుడ ।
ఘుట ఘుట ధ్వని శైల గుహలు చిల్లులు వోవ నింగినాకసకుద్రి
ఫంగ రొప్ప । నెడద కొనిచూచు కన్నుల నిప్పులురుల । బద్ధమా

త్సర్గవిద్రుమోపాక్రమాత్మ । భగ్ననిర్భరక్రమఘ్రికటవేళ । ఘూర్ణ
ఘోషహ్యాప్తి శార్దూలపుంగవుండు ॥ (చ) కరుల మదంబు కేసరినికా
యము కోపమశేషసృష్టికో । తరురవిషజాలముల్ శిఖిశిఖాతతి వేడిమి
వాయుతీవ్రముల్ । సురపురాజతీవ్రసయుఁ గ్రొక్కముగా నొకయాపు
దాల్చెని । భూరత్వినిచ్చి బెబ్బులి యా భయంకరదర్శనమహోగ్రమూ
ర్తియై ॥ (ఉ) పొంగుచు బుగ్గలింపుచునఘోరగతి దాఁటుచుమీఱి పా
ఱుచుఁ । మ్రోఁగుచు నావులింపుచును మూల్గుచు మీసము లొరగిం
చి తా । నంగము సాఁచి నిల్చుగాలికాగ్రము సుళ్ళిరుండ వాల మూఁ
చుఁచుఁ । ముంగల జిహ్వ సాఁగ నిడి మూతులు నాకుచు హత్తరింపు
చుఁ ॥ (వ) ఇవ్విధంబున భయంకరక్రియ దాల్చిన బెబ్బులిఁ జూచి సా
ధకుండిట్లనియె ॥ (సీ) పులిరక్కసునిగావు బొందుగాఁబోలు నాజ్వాల
వాతునే మున్నుసమసెనేని । యీబిలాంతరము నెట్లున్నవాఁడో కో
యుగ్రాత్మునకు నోడియున్నవాఁడో । తపసిచెప్పిన పులితానకో నొ
ప్పుడు దారుణనిష్ఠ్యూతదర్శరూపి । నీక్షింతు వ్యాఘ్రంబు శీఘ్రంబజం
తువుల్ గలవె నాముందఱ గదిసి నిలువ । దొలఁగకున్నను ముందఱఁ ద్రొ
క్కగిలిన । ద్రోవ యీకున్న మసలిన త్రొట్రుపడినఁ । జికెరగాఁగింక
యదియునాచేత మగుడి । చనఁగ వచ్చునెమదీయంతు సాహసమున ॥
(శా) దండింతుఁ దలకింతుచేత నడతుఁ ఘట్టింతు గారింతుమై । ఖండిం
తుఁ మడియింతుఁ గొట్టుదును ఘ్రాటింతు సాధింతును । ద్దండక్రోధసవిస్ఫు
లింగకణసందర్భప్రతాపోగ్రతా । ఖండాడంబరగర్వరేఖ యడఁతుఁ
గంభీరశౌర్యోన్నతిఁ ॥ (వ) అనుచు నుగ్రతపట్టు నమ్మాశ్రిలోఁ బర్వ
తాకారంబున నేల వ్రాలిన బెబ్బులిఁ జూచి సాధకుండు ॥ (గీ) బెదర
రక్కెంతయు నదరక భీతిలేక । యలుగ కదరక చింతింప కదరిపడక । యులు
కక నొడకతలఁగక యదరిపడక । తొలఁగిపోవక తలఁగక త్రొట్రుపడక ॥
(సీ) ఒకచేతఁ బులిమీసలొడిసి చయ్యనఁబట్టి యొకచేతఁబులి దౌడలో
నంచరించి । చరణంబు చరణంబుఁ బట్టకొన సవరించి ఘరను వెలకీల

సూకిదండినార్చిఁ। పులియు నదృశ్యమై పోయెఁ బోవుటఁగాంచు కలను మే
లొఁగనిచూచు కరణిసుండు। నంత తొల్లిటి యట్ల గురుగుహ ముంగటఁ
బ్రభవించె నంతలో భైరవుండు। విపులఘోషంబు గనుఁగొని వీని యెదు
ర। గెలువ కాదని బిలములో గల్లు మీరి। మారుకొని యుండు వహ్ని
యై మండుచుండు। బిలముమధ్యంబుఁ జొచ్చె నా సాధకుండు॥ క॥ ఇ
రికిట మగుచును। సరి మురి నొక్కొంత దూర మరుగఁగని। ట్లోర
కంబుగఁ గూడుండియు। నురుకున దనరాక దారి యరుగుచునుండన్॥
(క) అటముందర దావానల। చటులార్చిః ప్రభలు బిలము చయ్యనఁ నిం
డన్। నిటలాక్షుకంటి మంటలు। పటువగు రాత్రిసింహఁబట్టిన భంగిన్। (గీ)
జడిసి పోవక వీక్షించి సాధకుండు। వడిని దాఁటుచు వహ్నిలోఁ బడిన న
చ్చి। పలుక ప్రత్యక్షమై నిలిచి భైరవుండు। అభిమతార్థంబు సాధకున
డుగు మనుడు॥ (వ) సాధకుండు భైరవుం జూచి యిట్లనియె॥ (సీ) నీవి
చ్చు వరమేమి నేమి గోరెదిదేమి యీబాంధవ్యశీలనా కీశుఁడుండ। నసఘ
నీసారూప్యమని సలజ్జాశూన్యకడిబాగమున భయంకరపు రూపు। సాలో
క్యమనిననిచ్చులు రక్త శివసురాపానసంఘాత సమానులంబు। సామీ
ప్యమేని పిశాచోగ్రశ్లేతాళకాలభూతాదిసంకరతమంబు। నీవు బసఁగి
నవరము నేనిచ్చగించ। వాంఛతోడుత పదివేలవరములిచ్చు। నట్టి దయ
కాదె వక్రగుణంబు విషువు। వలదు వైషమ్యబుద్ధి యెవ్వారియందు॥ (క) ప
రహితవర్జితకంటక। తరువ్రలు ఫలవృక్షములకుఁ దానే వెలుగై। పరి
వేష్టించిన విధమున। గురుజనులకు నిట్టివక్రగుణములు దగునే॥ (క) పర
హితమును గైవల్యము। పరిమాణ్పినఁ బరహితంబు సమధికమైనన్। బ
రహితవతులై రంభో। ధరపవనసుధాకరాది ధార్మికు లెల్లన్॥
(క) పరపురుషార్థగుణంబున। దరువ్రలు పశువులును శిలలు తీర్థములు
వ్యర్థ। పరహితకారిత్వముగల। పురుషుఁడు త్రిభువనములందు పూ
జ్యుండనఘా॥ (వ) అనిచెప్పి భైరవులీడాఁగని సాధకుండు ముందట నొ
కకపుణ్యనదీప్రవాహంబుగని కృతస్నానుండై తత్తీర్థమాహాత్మ్యంబు

ను దివ్యాంగుండైన తనదేహకాంతి దిగంతవిశ్రాంతంబై వెలుంగుచున్న
దేహద్యుతిఁ గాంచి హర్షించి ॥ (సీ) కమనీయమాణిక్యఘనకవాటో
న్నతకలధౌతశివమయాగారమునను । మండితరమ్యహర్మ్యస్థలాగ్రము
నందుఁ గాంచనమయపీఠిఁ గాంచియతఁడు । తద్దివ్యలింగంబు దర్శిం
చి పూజించన పీఠి వ్రేయించి సాధకుండు । నిలువనంతటిలోన నీరజలో
చనయుందుబింబానన వేగుదెంచి । సాధకోత్తముఁడెస నిల్చి జలజము
ఖుఖుహావభావక్రియాదులనంగకళల । తరుణులాతని నైరావతస్థుఁ జే
సి॥ (వ) అని చెప్పి యాదివ్యవైభవంబున కధీశ్వరుం జేయ నూహించి॥ (ఉ)
కోకనదప్రసూననవకోమలకాంతిపికస్వరాంగనల్ । కోకిలకంఠమా
ధవసుఖోద్గమభాషలు కంబుకంధరుల్ । కోకసమానవృత్తకుచకుం
భలు మత్తగజేంద్రగామినుల్ । నాకచకోరలోచనలు నవ్యవిహార వి
లాసవిలాసవిభ్రమల్॥ (క) పంకజనయనలు కాంచన।కంకణమణిరవ
ము లెసఁగ కలశంబులతోఁ । బంకజముల నిడియుదకమలంకారముతో
డఁ దెచ్చిరి లలనలు వేడుకన్॥ (క) మంగళవాద్యరవంబులు । మంగలమొఱ
యఁగను ధీరమునసప్పి భుజిన్ । గంగాజలాభిషేకము।సంగతముగఁ జే
సివిభవసన్నాహముల౯॥ (గీ) మడుఁగువస్త్రంబులును గంధమాల్యము
లును పురుషునకునిచ్చి మాణిక్యభూషణములు । దొడిగిదివ్యాన్న పాన
పరితుష్టుఁ జేయ।బహుళవైభవశాలియై పరిఢవించు॥ (గీ) అమరకాం
తలతోడి సౌఖ్యామృతాబ్ధి ననియు సుఖియించు నాచంద్రతారకంబు।అంత
మీఁదట శాశ్వతంబైన ముక్తి।దివ్యసౌఖ్యానుభవములఁ దేజరిల్లు॥క॥మరి శ్రీ
గిరిసరిగలదను।నరునకు సిద్ధించు బ్రహ్మహత్యాదురితము ల్।ధరలోఁ బుణ్య
స్థలి శ్రీ।గిరి ప్రతి గలదె స్వర్గమర్త్యపాతాళముల౯॥ (శా) కాయం
బుఁ బెడఁబాసి ముక్తియుతుఁడౌ।కాశిస్థలి౯ మోక్షసం। పాయిత్వం
బు భజించు మానవుఁడు కేదారంబునన్ గోరినన్।కాయక్లేశము లే
మిఁ జెప్ప సుఖియై కాయంబుతో ముక్తిఁ బొం।దాయాసంబులు మా
ని శ్రీనగము శృంగాగ్రంబు వీక్షించినన్॥ (క) ఏగతి గలుగును యోగా।
భ్యాగతులై యూర్ధ్వరేఖ యమివరులకు న।ట్లాగతి మహిమము గల్గు

గను శ్రీగిరి వఠించు సకలజవుల కెల్లన్॥(సీ) ఏపర్వతంబున నెనసిన యవి సర్వలోకోపకారి వ్యౌషధములు। ఏగిరిపైఁ బ్రవహించి నదిన వంత లంబురాసులకుజన్మాంతరంబు। ఏ శృంగాద్రిపై సహింహితగంధశైలముల్ మందరకైలాసమహీధరములు। ఏమహీధ్రమున బంహిష్ఠకాష్టంబులు సంజీవనీయ స్తంభనములు।తృణములన్నియు దివ్యౌషధీగణము లు। సిద్ధవనమూలికలు దేవసిద్ధికళలు।అట్టి మహిమాస్పదములకు నాలయంబు।బహుళశృంగోన్నతంబు శ్రీపర్వతంబు॥(ఉ)వేలుపు పేటితో మిసిమి వెన్నెల గాయు విశాల జూటితో।శైలజ బోటితోఁ గమలసంభవు బాయు కరోటి కోటితో।మేలిమి పేటితోఁ గరము।మించిన కీర్తి రమా పధూటితో।నేలును శ్రీనగంబు గిరిజేశ్వరుఁడిష్టఫలప్రదాయియై॥(క)సారము శ్రీగిరి త్రిభువన। సారం బని శ్రుతులు చెప్పి చాటఁగ వాంస। క్షీరమివాంభసి గతియను।సారమె చెప్పను విశిష్టశబ్దార్థములున్॥ (వ) అనినఁ గృష్ణద్వైపాయనుండు ఆనందకందళితహృదయారవిందుండై దేవా తరువాతి కథావిధానం బెట్టి దని యడిగిన నమ్మునీంద్రునకు సనత్కుమారుఁ డిట్లనియె॥(క)సుజనఫలదా మరుద్రుమ।గజచర్మకటీపటీర కందర్పహరా।రజతగిరిశిఖరమందిర। భజవర శ్రీప్రమథసంగ పర్వతలింగా॥ మాలినీ॥అసురనగరజైత్రా యద్రికన్యాకళత్రా।భసితలసితగాత్రా భక్తహృత్పద్మమిత్రా। అసమజలధితూణా యబ్జవృత్రీశబాణా। ప్రసవవిశిఖభంగా పర్వతాధీశలింగా॥ (శా)భవ్యస్వర్గనదీలురజ్జలచరభ్రామ్యత్తరంగచ్ఛదా। నవ్యాంభఃకణధౌతహాటకకళానంభాజటాజూట సం। సేవ్యస్తోకసుధాకరా గిరిసుతాశ్లిష్టార్ధదేహా భవా। దివ్యశ్రీగిరిశృంగమంకర మహాదేవా జగన్నాయకా॥

గద్యము॥ఇది శ్రీమల్లికార్జునకృపాలబ్ధమేదురాష్ట భాషా
విశిష్ట శివయోగగుణవర్య శేషనాథార్య ప్రణీ
తంబయిన శ్రీపర్వతపురాణంబునందుఁ
బంచమాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ ర స్తు.

శ్రీమల్లికార్జునస్వామినేనమః.

శ్రీపర్వతపురాణము*షష్ఠమాశ్వాసము.

శ్రీశైలపుణ్యమహిమల। నాశైలతనూ జవినుచు నానందసుధా।రాశిరసకేళిఁ దేలుచు।సిశానునిఁ జూచి త్రిభువనేశ్వరి వలికెన్॥(క) శ్రీనగపుణ్యముధారస।మాని ముదంబందె మానసాంబుజము సమా।ధానంబు నవికసించెను। ఆఁవలి నీవలయు నీకథా ద్యంతంబున్॥(వ)అని యడిగిన

—(✿)నేళికాబిలవృత్తాంతము.(*)—

పార్వతీదేవికి నమ్మహాదేవుం డిట్లనియె దబ్బిలసాధనక్రమం బెట్టిదనిన శ్రీపర్వతలింగంబును షోడశోపచారంబులం బూజించి యనుజ్ఞాతుండై యరుగుదెంచి చలింపకాబిలాంగణంబున నిల్చి నిశ్చలచిత్తుండై॥(గీ) బావి విలసిల్లు తద్బిలప్రాంగణమున। వీరపుంగవుఁ డచట నిర్విఘ్నముగను।శంభు బూజింపుచును లక్ష జపము జేసి।యతఁడు నిశ్చలచిత్తుఁడై యధివసింప॥ క ॥ ఎడపకను భావిలోపల। వడి నుదకము దాఁవ భానువారమునందున్।కెడగూడి రుద్రసంఖ్యలు।వెడలున్ జెలి యపుడు దాను వేడుకయందున్। ఆచెలులు జలంబు స్రావం జూచిసాధకుండు॥క ॥ జలములు స్రావిన పిమ్మట।బిలమున కరుగంగఁ బాసి పిమ్మట వాలం।బలిమి కొని పట్టి యాతఁడు।చలనం బింతయును లేక చయ్యన నంతన్॥సీ॥ ధర నియువది యొకట ధనురంతరంబు లరుగంగ ముందట నతిశయిల్లు।కాంచనకుంభ సంఘటిత దీప్తులతోడ నభిరమ్యమగు హేమహర్మ్యమునను। భద్రాసనములైన భవలీలతోన్నత భద్రేభగామిని పద్మనయన। బలవధూమ్రుదుపాణి పరమకల్యాణిని సైకతశ్రోణిని శక్తిఁ గాంచి। మానసం

బునవిల్చి నమస్కరించి । భయము భక్తియు దీపింపఁ బ్రస్తుతించి
యంత ముందటఁ గాంతదవ్వరిగిలీర । పురుషపుంగవుఁ డాగెఁగాంచు
పురవరంబు॥ (క) హాటకగోపురములతో । హాటకమణిదీప్తపురము
నభిమత మందఁగన్।హాటకలింగము గుడిలోఁ।బాటలగంధులును జూచి ప్ర
మద మెలపఁగన్॥ (క) పలుకులును జిలుక పలుకులు। కలహంసికగతు
లు సతుల గమనస్థితులున్।కలువలును కన్నుఁగవలును।గలియకతోఁ జెలి
మిసేయు కాంతలఁగనియెన్॥ అంతట॥ (క) ఆకర్ణలోచనానవ ।
కోకనదప్రసవముఖులు కోకలనినదల్ । కోకకుచవిభ్రమంబుల।నాకవి
లాసినులు చేరి నరుగగనంతన్॥ (వ) ప్రియాలాపంబుల నతని సేమంబ
డిగియుచితాసనంబునఁ గూర్చుండి నియమంబున సాధకు జూచియిట్లు
నిపలుకునంత॥ (క) ఎవ్వెడ నుందువు నామం।బెయ్యది వృత్తాంతమ
నఘ యెఱిఁగింపుమనన్।నెయ్యముతో సాధకుఁడా।తొయ్యలులకు రాక
ముదముతో నెఱిఁగించెన్॥ (సీ) కంకణఝణఝణాత్కారంబు నూపు
రారావంబు మెఱయంగ రభసముననుఁ । బువ్వారుబోణులు పుణ్యోద
కంబుల నభిషేక మొనరించి యతులమైన । మణుఁగులు గట్టించి మంచి
పన్నీరును గొజ్జంగి పూనీరు కుంకుమంబు।పచ్చికస్తూరియుఁ బచ్చకర్పూ
రము మెదచిన గంధంబు మేన నలఁది । మసలి చుక్కలతో మారుమల
యు కాంతి । గలుగ కట్టాణి ముత్యాల కంఠమాలి।కలును నూతనమా
ణిక్యకంకణములు । పుష్పమాలికలపిఁడంచి పురుషుఁజూచి॥ (క) సా
ధకుని యూరుఁ బేరును।సాధకు తల్లియును దండ్రి సాధకుకులమున్।సా
ధనపత్రంబులచే । సాధనపత్రంబు కేల సతియిడినంతన్॥ (క) ఆయతి
వ పసిఁడికిన్నెర । సాయన మిచ్చినను గొనుచు సాధకుఁడు నవ। ప్రా
యబలవిక్రమక్రమ।నాయతమహిమమున దివిజుఁడై గవిఁడంచున్॥ (శా)
నీరేజాసనుఁ డెంతనేఁపఁరిజయోన్నిందుఁగ్రిండ వైవస్వతుం । డార్యాత్రిం
చరుఁడే బలాన్వితుఁడు తీవ్రాంశుండు తేజస్వి యే । శూరుండే యని
లుండు పాశధరుఁడున్ సుత్రాముఁడే భోగివి। స్వారప్రక్రియ నే?

నిగదాదండంబుచేఁ ద్రిప్పుచుక౯॥ (వ) ఇట్లు వీరాలాపంబులు వలుకుచు దేవతాస్వరూపంబు ప్రాదుర్భవించిన మహత్వంబున నహంకరింపుచుండునంత॥ (గీ) అతివ నవ్వుచు సాధకు నగ్రవీధి । నిలిచి పత్రంబు చదువుమని నిర్జరేంద్ర । యనుచు నిలిచిన దివిజవీరాగ్రగణ్యుఁ। డాత్మ లోపలఁ దెలియు వృత్తాంతమెల్ల॥ (క) వంతలఁ జనివచ్చినగతి । యింతియు సానియము దనకు నిచ్చిన గొనక । త్యంతమహత్వము గలుగుట । నంతయు భావించి నాత్మ నెఱుఁగుచు నంత౯॥ (వ) నిజయుపదేశజ్ఞానంబును రూపలావణ్యవిలాసంబులుం గల నిర్జరత్వంబు గలిగి నిరంతరసంతోషాయత్తచిత్తుండై॥ (క) ఈచందంబున సాధకుఁ। డాచంద్రుని కాంతి గలిగి యమరబలబలుండై। యాచంద్రముఖులు దానును। నాచంద్రార్కము సుఖించు నానందమున౯॥ (క) శ్రీశైలపుణ్యమహిమలు। నాశైలతనూజవినుచు నానందసుధా। రాసిరసకేళిఁ దేలుచు। నీశానుని జూచి త్రిభువనేశ్వరి వలికె౯॥ (క) శ్రీనగమునఁ గల పుణ్యస్థానంబుల పుణ్యశక్తి సాధనఫలసం। ధానములు తద్విశేషము। లానతిఁ గరుణింపవలయు నచలాధీశా॥ అనిన మహాదేవుండు కదళీవనమాహాత్మ్యంబు నిట్లని యానతిచ్చె॥ (సీ) శ్రీమల్లికార్జును సేవించి పూజించి యాదేవదేవు

—(*) కదళీవనప్రశంస. (*)—

ని యాజ్ఞపూని। శుక్లపర్వతమున శుద్ధాత్ముఁడై నిల్చి పంచోపచారప్రపంచరచన। సర్వలోకాధీశు శంభు నారాధించి కదళీవనంబు నీగతిన దెలిసి। యైరావతీనది నభిషిక్తుఁడై కల్పసరణి లక్షత్రయీజపము చేసి। మంత్రసంసిద్ధుఁడై భక్తిమార్గనియతి। నిత్యలింగార్చనక్రియానియతితోడ। సాధకోత్తముఁ డత్యంతసహజభక్తి। లీల నేతెంచి కను కదళీవనంబు॥ (సీ) కుందభూజములు ముకుందభూజంబులు చందనంబులు హరిచందనములు। రంభాదివనులు నారంభావనంబులు కుంభవృక్షంబు నికుంభతరులు। తాళవృక్షములు హింతాళవృక్షంబులు సాలభూజములు రసాలతరు

The Nellore Progressive Union

లు। కరవీరతరులు శ్రీకరవీరతరులును. ఫిల్వాంబుజములును. జిన్నైల్లమ్ములును। వర్ణభూరుహములు సువర్ణతరులు। కరజభూజంబులును బూతికరజములును। వనము గుంపును నధికపావనము సొంపు। లించవనశోభనము కదళీవనంబు॥ (సీ) మదనరంభాద్రజమహాళీకదంబాదిసహితమై దేవతాస్థలము వోలె। నమర మునీంద్రగాయత్రిజపానేకసహితమయ్యును బ్రహ్మసభయుం బోలె। వసుధ మాధవిరాజవరుణసుపర్ణాఖ్యవిరసమై హరిసభావేది వోలె। జటిలార్కహరిశివాశరభవబ్రహ్మసంచయముతై నీశ్వరస్థలము వోలె. కౌశికాగస్త్యచిత్రశిఖండవితతి। సముదయంబునం దాపసాశ్రమము వోలె। వనము గుంపును నధిక పావనము సొంపు। లించవనశోభనము కదళీవనంబు। (క) విటపపనసపల్లవచ్ఛద। పుటకళికాము కుళవికచపుష్పపరాగో। త్కటవ్యాముశలాటఫలరస। ఘుటిక ద్రుమము మునుపగాయకస్తుతి చెలంగన్॥ (శా) అత్యంతవ్రతులాశ్వకందఫలదుగ్ధాహారకుక్షింభరుల్। నిత్యారాధకులుంభవృత్తిరతుల్ నీవారముష్టింపచుల్। ప్రత్యేకప్రమథుల్ ప్రబోధితపరబ్రహ్మైకవాచయముల్। నిత్యాత్మల్ కదళీతపోధరవరుల్ షట్చక్రపారంగతుల్॥ (క) అతియుతయుదల్పోచిత। భిక్షాశననియమరతులు ప్రియభక్తివిరూ। పాక్షు భజియింతురట రు। దాక్షా మాకందకుందతరుభవనములన్॥ (క) ఉటజోపకంఠభూములు। వటువులతో వేదభావ్యవాక్యార్థంబుల్। విటపిశుకశారికలు విస్ఫుట వాచాపాధుర్యపదకశుద్ధి వరించున్॥ క॥ స్థాణున కొసంగి విరులా। ఘూర్ణించున్ తుమ్మెదలు శుకమ్ములును ఫల। శ్రేణిభుజియించుమానులు। ఏణాంకధరోపహార మిచ్చినపిదపన్॥ (క) కదలిశుకకోకిలంబులు। పదశుద్ధిం బరించుం బ్రణవపంచాక్షరముల్। కదలి తరువీధిలోనవ। కదళీచ్ఛాశాశ్రితార్యకణోత్పలముల్॥ (గీ) అట్టివనభూమిగని పశ్చిమాంతరమునం। బుడమి పొడగంటినొక మహాద్భుతబిలంబు। దశిరయొక యోజనము మేర దాటి చనంగ। వారి పూరితమగు సరోవరము గలదు॥ (క) తెలినీరును తలిరాంపను। పరిక్రొవ్విరి తేనె దోంగు పొ

త్రావుల్। చుళికింప కమ్మదెమ్మెర। లలరులపై తేటిదాటు లానినసరసిన్॥ (క) సిరసీకృతదురితహరా। త్యారసీయత్న్యన్నపాంత మరవరపాటీ।హ రసే మోమ్మృతప్లావన। సరసీతీరంబుఁజేరి సాధకుఁడంతన్॥ (సీ) అడ సరోవరపావనాంబుమధ్యంబున నఘమర్షణస్నాన మాచరించి । సక లాంగకములంద శాంభవమంత్రంబు నందుభస్మోద్ధూళనంబుఁజేసి।యా నదీతటమునం దావిర్భవించిన సీలలోహితునిసన్నిధినినిలిచి। స్నానగం ధాక్షతపత్రమాల్యంబులఁ బుష్పాక్షత్రఘస్సరు పూజఁజేసి। చంద్రకోటీ రునకుఁబ్రదక్షిణము వచ్చి।కృత్తివాసునిగని నమస్కృతులొనర్చి। పక్వఫ లములుదెచ్చి యర్పణముసేయఁ। గరళకంఠుఁడు కడుమెచ్చిగమనశక్తి॥ (క) పర్జన్యవంద్యాఁఘ్రినయను। దుర్జయపురదైత్యహరుచతుర్బాహు యుతున్। నిర్జితపుష్పశరాసను। సజ్జనరత్నాకరా విచక్షణుశంభున్॥ (వ) అనుగ్రహంబువడసి యరుగన్ముందట॥ (క) కోరినకోర్కుల నొ సఁగును।నీరజదళనయన మొగలిదేలికిని మహిమా। దారగుణరత్నభూషి త।కారుణ్యపయోధిసముఖమున కరుగుటయున్॥ ఆమొగలిసీశ్క్తియిట్ల నియె॥ (క) సాధకయిష్టార్థంబు । సాధింపఁగ వలసితెనిచయ్యానన న్నున్।సాధువిధిఁ బూజసేయుము। మాధుర్యాన్నములు దెమ్మ మత్ప్రి యకరముల్॥ (వ) అనివవినిసాధకుండు సంతోషాయత్తచిత్తుండై॥(క) ఫలములుముందటఁ బ్రోవుగ।నిలిపిన భుజియించిమొగలి దేవియునియుర। స్థలమునఁగౌఁగిలించితను। తలచినవన్నియును గామితములు ఫలించున్॥ (క) ముందటవిఘ్నము లెవ్వియుఁ।బొందవుగమనింపుమనిన భూయిష్ఠశి వా।నందముగ నిన్నుఁగాంచును। నందనవన మర్థయోజనంబున నతఁ డున్॥ (క) ఆరామ ఫలాదులనుప।హారం బొనరించునట్టి యానరునకు బృం।దారకసత్త్వమహత్త్వముచే। కూరును జిరకాలదేహశుద్ధియుఁ గ లుగున్॥ (క) అకాలనిదక్షిణంబున। నాకోధ్యాయంబుఁబోలినరమణీ లీశ। వ్యాకోరసత్రసత్ఫల। శ్రీకరమైయొప్పువనము సిద్ధాశ్రయమై॥ అవ్వ నంబు నందు॥ (సీ) ంతాళఫలము భక్షణము జేసినవాఁడు జంభాసు

సారాతి సదృశుఁ డగును । వాతాశకఫలభుక్తి వలన సంభవమగు సిద్ధీంద్రవిభవంబు సిద్ధి మహిమ । గంధవశ ఫలరసగ్రసనంబు గావింప గంధర్వులకునాది కర్తయగును। వన్యఫలంబు లెవ్వాఁడు భుజింప్రవ విద్యాధరాధీశవిభవ మందుఁ । గలుగు దాడిమఫల రసగ్రసనమునను। ప్రబలసత్వప్రతాపంబు భానుదీప్తి । చూతఫలభుక్తివలన సంశుద్ధుఁ డగును।తుహినకిరణునితోఁ దులదూఁగునతఁడు॥ (గీ) అందుహాటకతరుఫలంబనుభవింపఁ। గైటభారాతిసదృశవిక్రమము గలుగుఁ । జెందు కదళీఫలంబు భక్షించునతఁడు । విశ్వనాధునిసారూప్యవిభవమొందు॥ (సీ) అఁట గొంతదూర మందరుగంగమందర మహిమీఁద నొప్పు నామలకవనము। ఇంద్రనీలచ్ఛాయ నెకసక్కెమాడెడు పరిపక్వఫలకదంబములు గలిగి।అందులో నొకఫలంబనుభవించిన యట్టి ఘనునకునింద్రభోగములు గలిగి।నాసమీపమునబిల్వావనంబులుగల్గు ఫలముభుజించినఁ ద్రుమధుఁడగును।దత్సమీపంబు ఫలపూరితరువులందు । ఫలము సేవింపయక్షేంద్ర పదము గలుగు । మఱియునత్యంత పావనమహిమ నొప్పు।బహుళచిత్రాభిరామంబు ప్రథమకదళి॥ (క) ధరణీసుహావనసంజీవర। హరిణీనయనానుపాలనౌషధములన । ధ్ధరణీకృతసంజీవస। కరణీవివహాములుప్రథమకదళీవనముల్॥ ప్రథమకదళిం బ్రవేశించు విధంబెట్టిదనిన॥(గీ) జనులుపూర్వోక్తసరణిమ జ్జనమొనర్చి । గరళకంఠుని పూజించికల్పసరణి।శైవమంత్రంబు మూఁడులక్షలు జపించి । దివ్యసరసికి నటతూ

—(*)ప్రమథకదళీవన వృత్తాంతము.(*)—

ర్పు దెసకుఁ జనఁగ॥ (గీ) అంతముందట శక్తిసింహాసనంబు। దేజరిల్లును నెనిమిదిదిక్కులందు । ఖడ్గసంజీవనీఘుటికావశిత్వ। పాదుకామృతవజ్రసంప్రాప్తకళలు॥ (గీ) సాధకోత్తముఁడటఁజూచి సాహసమున।నందులోపలవలయు ద్రవ్యంబుగొనుచు । నంతటముందటఁ గొంత దవ్వరిగిచూడ।నతిశయిల్లును దేవతోద్యానవనము॥ (క) విమలస్వర్ణోద్యాన

లాద్యమణిగణమయూఖములసొంపులొ దులకింపఁగ। బ్రమథాధినాథుగిరి జారమణచతుర్ద్వారమందిరము శోభిల్లుఁగ॥ ఆమందిరంబునందు॥(క) హాటకలింగము గనకక।వాటద్వారములయందు వసియింతురుశా। ర్వా టోపతతులు వితరణ।పాటలవర్తనలు ద్వారపాలకముఖ్యుల్॥ (క)నా కేశదానవాదుల।చేకొనని పరాక్రమప్రసిద్ధోన్నతిచే।శ్రీకంఠు హేమగే హము।వాకిటనుండుదురు శౌర్యవైభవమతులై॥ (క) నిగమాగమార్థ వినతుని। నగజాధీశ్వరునిదక్షిణద్వారమునఁ । మగటిమినుండును భైర వుఁడగణితఫలవిక్రమక్రమారావములన్॥ అంతట॥ దక్షిణద్వారభూమి సాధకుఁడు నిలువ।నుగ్రరూపంబుతో భైరవుండు వలుకు। నెందువచ్చెద వోరోరి నీవిచట నిలువు । సురలకైననునీగుడి చేరఁగరాదు॥ (క)అన వుడువిని సాధకుఁడును। ననవరతధ్యాననిష్ఠ నచలితభక్తిన్। వినుతింపు చుండు భైరవుఁ।డనుకంపను ఖేచరత్వ మతనికి నొసఁగున్॥వ॥మఱియు నాసాధకుఁ డుత్తరద్వారంబున కరుగ నకఁడనన్న దేవాంగన యిట్లని యె॥క॥ అధముఁడ యిటు నిలువుమునీ।విధమెకఁడ శివునిభక్తి విధమె కఁడదు।ర్విధులకు మెచ్చఁడుశంభుఁడు । బుధులకు నీనగరిపొంతఁబో రాదు సుమీ॥శా॥ నారీరత్నము ప్రస్తుతింపవిని యానందంబు సంధిల్లఁ గా।హారంబిచ్చిన కంఠకోణమున నాహ్లాదంబుతోఁ దాల్ప ని।ట్లారీతిన్ బ లవంతుఁడై యతఁడు వాగీశత్వమున్ బొందిగం।భీరజ్ఞానకళాకలాపము లజృంభించున్ ప్రతాపోన్నతిన్॥అంతసాధకుండు పశ్చిమద్వారంబునకరు గునంత॥క॥ఆతతసప్తఫణామణి। జాతోన్నతకాంతియుతుఁడు సంపూ ర్ణబల।ఖ్యాతభయంకర దేహుఁడు।భూతేశ్వరు భటుఁడు భుజగపుంగ వుఁడుండున్॥(వ)ఆభుజగాధీశ్వరుండు సాధకుం జూచి గంభీరభాషణం బుల నిట్లనియె॥ (క) బలిచిల నెకఁడి కేగెదు । కరికరి యిటునిల్వ వట్టి గవరం బేలా । కలమాటలకును మెచ్చఁడు। గరకంఠుఁడు సహ జభక్తి గమలకుఁ దకఁడ॥ (గీ) అధమమానవ నామాటయధిగమిం పు । నవకయిటు నిలుమనియును నెచ్చటనై యుండి। ప్రణుతిఁ జేసిన నా

షఁగు నప్పాపకేందు౹౹ దివిజరూపంబు బలమున దృశ్యకర... మరియు పూర్వద్వారంబున౹౹ క ౹౹ మహాకరదనుజదమనుఁడు౹ ... ణమునిం ద్రనుతుఁడు కీర్తితశౌర్యా ౹ ఖర్వాత్మునేకదంతుఁడు ౹ ఉర్వీజన్మవరదుఁడుండు నుత్తమహిమ౹ దక్షుజేశంబున కరిగి సాధకుండు౹౹సీ౹౹ వామతనుని ప్రాగ్ద్వారపాలుని దివ్యమునివంద్య నేనుఁగు మొగము వేల్పు౹ గనుగొని వీరాగ్రగణ్యుండు సంతోషభరితుఁడై నిజభక్తిఁ బ్రస్తుతించి ౹ పత్రపుష్పంబుల వలనొప్పఁ బూజించి పక్వఫలంబు లర్పణము జేసి౹ సామజవదనుని సన్నుతి గావించు దేవాదిదేవు మందిరము సొచ్చి౹ దురితసంహారు నభవుఁ బ్రద్యోతమాన ౹ పరమసంతోషతను పరబ్రహ్మరూపు౹ హాటకేశ్వరదేవు నత్యంతభక్తి౹ గాంచి పూజించి వీరాగ్రగణ్యుఁడంత౹౹క౹౹ ఆదేవదేవు గుడిలోఁ౹ బాదుక సంజీవనీ ప్రపంచజవత్వా౹ పాదకఖడ్గామృతరస ౹ వాదవయస్తంభమూలవర్గము లుండున్౹౹ మఱియు౹౹ (క) వలసిన వస్తువు లెల్లను౹ దలఁచిన వన్నియును వచ్చి తనసన్నిధికై౹ నిలువఁ గల మూలికాదులు ౹ తలఁపనగోచరము ద్రవ్యతండము లుండున్౹౹ (వ) అధికతేజంబునం బ్రకాశింపుచున్న ద్రవ్యంబులు చూచి హాటకేశ్వరదేవు ననుగ్రహంబువడసి వలసినమూలికాద్రవ్యంబులు గైకొని యప్రతిమభావంబునఁ బ్రమథమహత్వంబు గలిగి విహరింపుచుండె నంత౹౹ క౹౹ నీరజమిత్రుని తేజము౹ నీరజసంభవుని నేర్పు నిజకరబలమున్౹ స్వారాజ్యవైభవంబును౹ సీరికిఁ గైకొను నవేల్పు శిరులున్ బొదలన్౹౹ సీ౹౹ ఇవ్విధంబున సాధకుఁడేగుదీర౹ నిట్టుల నిష్టార్థసిద్ధులు ఇచ్చునట్టి౹ యతివిచిత్రంబులై నయుద్యానవుణ్య౹ వనశతంబున నీమహత్వంబు గల్గు౹౹క౹౹ ఈ రీతినధిగమింపుచు౹ వీరాగ్రవరుండు గాంచు విశదంబునబ్బం౹ దారకదివిజసంయుత౹ ద్వారంబునఁ గలుగుబద్మవతిబిలమునఁగన్౹౹ సీ౹౹ సాదకుండు

—(✽) పద్మవతీబిలప్రశంస. (✽)—

చటులగ్నల్పోక్తి జపముఁ జేసి౹ మంత్రసిద్ధను ఘనధనుమూనవధూమి౹ వనదు

గఁగాంచసుశ్శృంఖలాసహితమైన। కాంతిఁజూపట్టు నాకభేరిఁగాంచినిలి
చి॥ (క) స్వర్ణమయదండమున భువి। ఘూర్ణిల్లఁగ భేరిబుగులుకొన
మ్రోయింపన్। కర్ణముల మ్రోఁతసోఁకసు। వర్ణశలాకలనుబోలు వారి
జనయనల్॥ ఉభయ భాగంబులంగొలువ పద్మవతీకాంత యేతెంచెనం
త॥ (క) మారుసతిచక్కఁదనమును। దోరణకట్టంగఁజాలు తొయ్యలిర
మ్యా। కారంబును లావణ్యము। చీరికిఁగైకొననివేల్పు చెలువలసొబగుల్॥
(సీ) మరువంపుదిమ్మయో మావిపూఁగొమ్మయో మత్తచకోరమో మద
నుశరమో। కందర్పదంతియో కల్ప పూబంతియో కనకంపుదీఁగయో
కాంతబాగు। పాలఁడియో పచ్చకప్పురపుస్థలాకయో కోమలమాకారు
కొమ్మయుంగ। రాజానురూపమో రత్నప్రదీపమో నెనయుంగనల్లన
యభినుతింపఁ। గనకకంకణఝుణఝుణత్కారములను। రత్నకీలితనూపు
రారావములను। దంతకాంతులు చెక్కుటద్దములదీప్త। లంతకంతకు
నొండొండనతిశయిల్ల॥ (క) ఎదురుకొని యతనిఁదమపురి। సదనంబున
కరుగుమనుచు సయ్యాటములన్। ముదితలుదోడ్కొని చనిమణి। పదపీఠి
కనుంచి దేవభామినియంతన్॥ (క) ఆతనియూరును బేరును। నాతనిచ
ల్లియునుదంష్ట్రి యభిధానము విని। ట్లాడతనిచే వ్రాయించిన। నాతాళి
తపత్రమతివ యంగుళి నిడుచున్॥ (క) ఆయతివ యమృతతుల్యర। సా
యనమిచ్చినను గొనుచు సాధకుఁడును సొ। ఖ్యాయత్తచిత్తుఁడై కొ
ని। ధీయుతసత్వమున దివ్యదేహముఁ బొందెన్॥ (వ) అంతఁ దనకు దే
వతాసత్వంబు సంభవించిన సత్వశౌర్యసామర్థ్యంబులు గలిగిన విజృం
భించె॥ (శా) పంకేజాసనముఖ్యులన్ దొరసిశుంభత్తేజుఁడై విక్రమా
లంకారప్రతిమప్రతాపమును నుల్లాసంబు సంధిల్లని। శ్శంకాలాపము
లాడుచున్ బలయశస్సామర్థ్యసమ్యక్క్రియా। హంకారంబునఁబొంది
యాతఁడు గదాహస్తాబ్జమున్ జిమ్ముచున్॥ (ఉ) ఎక్కడి పాశశాస
నుఁడు నెక్కడి వహ్నిపరేతరాజు వీఁ। డెక్కడి రాక్షసేశ్వరుఁడు
నెక్కడి పాశధరాధినాథుఁ డిం। కెక్కడి యక్షనాయకుఁడు సన్ని

జగంబులు చేయఁ బ్రోవఁగా । నికటముననే నీ కతఁడనిశ స్తుత్య ప్రహంకరింపుచుఁడు॥ (క) ఆలేమనగుచు నాతని। వ్రాలంకచ్చినను జెప్పి వచ్చిన విధముఁడు । జాలించి మెఱఁగి గర్వముఁ। జాలించి యపాంధ్రు విగుణశాంతి వహించుఁడు ॥ (వ) వినయవివేకజ్ఞాన సత్వశౌర్యంబులును రూపలావణ్యవిలాసంబులును నిజరత్వంబు గలుగుటకు అత్యంతసంతోషాయత్తచిత్తుండై॥ (క) ఆరాజముఖుల సంగడి। నారవిచంద్రాకమతులిట్టై శ్వర్యకళా। పారసుఖకేళి దేలుచు।వీరోత్తముఁ డుల్లసిల్లు విభవాన్వితుఁడై॥ (క) తొమ్మిదికదళీవనములు।తొమ్మిపి పురములును నదులు దొమ్మిది బిలముల్।తొమ్మిది యమృతపుబావులు । తొమ్మండ్రు పురాధిపతులు దోబఁలయు క్షుల్॥ (గీ) కదళి మొదలైన దివ్యలింగస్థలముల । గలిగి సురమును లచింతు రర్ధరాత్రి। సముయమందున వేదఘోషములు చెలఁగఁ । బరమవిశ్వాసతాత్పర్యభక్తితోడ॥ (క) సంకులఘనాఘనధ్వని।శంకాద్యంకరణశంకజర్ఝర భేరీ । ఝాంకృతులు చెలఁగ నమరులు । శంకరుఁ బూజింపుదురు నిశాసమయమునన్॥ (క) శ్రీగిరిపుణ్యమహాత్మ్యము।వాగీశునకైన శేషవాసులకును ను।ద్యోగించియు నశక్యమె । శ్రీగిరినాయకుఁడు ఎఱుఁగుశివుఁడే యెఱుఁగున్ ॥ (సీ) శ్రీగిరిపై జనశ్రేణుల లీలావిరాంబుల శ్వమేధాధ్వరములు । ఎవ్వఁడు గావించు నిత్యసల్లాపంబు మాహేశ్వరప్రోక్తమంత్ర మదియు । జనులు ఇచ్ఛాభోజనంబు చేయుట యంబికాధీశు సమర్పణములు । సిద్ధావి హారంబు నీలలోహితపదధ్యానధారణమున మానసియతి । యిందు వసించు లుబ్ధకు లమరవరులు। ఉదక మంతయుఁ బుణ్యగంగోదకంబు । సంతతంబును శ్రీగిరిజంతుహస్తి। వనరుహంబున సుందరుఁగై వల్యలక్ష్మి॥ (క) సిరిగిరి నలుగడలందును। బరఁగిన శిలలెల్ల లోకపావనమహిమ । స్ఫురణమున నరుఁడు గోరిన।సిరు లొసఁగఁ జాలునట్టి శివలింగంబుల్॥ (శా) పాటింపన్ దగుముజ్జగంబులఁ బురప్రత్యర్థిఝాటాటాటలీ । కోటీకోటరపావనామరధునీ ఘనాటోపాంతరంగావళీ । వ్యాటికాయిత వేణు

...కరసమ్యక్పుణ్యతో యేచ్ఛముల్ । చాటుత్వంబు వహించు శ్రీనగముపైఁ జంబర్ష్యగ్రశ్రేణికల్॥ (సీ) భూతదయాలీలభూమిఁ బ్రదక్షిణాశ్రయసంభృతంబగు ధర్మఫలము। కలుషేతరక్రియాగంగానదీస్నానములు రెండులక్షలు గల్గుఫలంబు । హేమనగము ననుబంధిష్ఠవర్తనసల్ప కోట్యఘమర్షణస్నానగుణితఫలము । సులభంబున నెగల్గు శుభపరంపరలు శ్రీధరణీధరేశు సందర్శనమున । సుచితభక్తిక్రియారతినార్కవేళ । శ్రీనగాధీశుని యతిబూజించునతఁడు । దుష్టజన్మాంతరార్జితదురితకర్మ । తతులఁ దొరఁగును వాంఛితార్థములు గలుగు ॥ (గీ) అతఁడు కేదారమున వింశతియుగలుగు। భక్తిఁ జరియించు గయను ముప్పదియుగములు। యుగము లెనిమిది కాశిలో నున్నఫలము। నొక్క దివసంబు శ్రీగిరి నున్నఁ గలుగు। (వ) పద్మప్రదక్షిణంబును రామప్రదక్షిణంబును నను రెండు తెఱంగు లీప్రదక్షిణంబు లాచరించిన వారికి సాలోక్య సామీప్య సారూప్య సాయుజ్యపదంబులు సంభవించు॥ (క) శ్రీపర్వతప్రదక్షిణ మోపిచరించిననుగోకుల లొసఁగును శంభుం। డాపంకేరుహగర్భ। శ్రీపతిసంక్రందనాదిసిద్ధిపదంబుల్॥ (మ) శిరసాక్రంబున పార్వతీశుం మదిఁ సేవించు పుణ్యాత్ముఁడె। గిరికన్యాత్రికళత్రికణప్రీతిలంబోదరో। త్కరహేరంబ కుమారభృంగిరిటినిష్టం పాదులకానందికే। శ్వరునిన్ జూచి ప్రియంబునన్ గనుఁగొనన్ సర్వేశ్వరుండున్నతిన్॥ (క) అహమనుజాదివిశంకట।బహుదోషవుసభావప్రపంచసమంచ। ద్గహనస్థలిదిగ్భ్రమగతి।విహరింపరు శ్రీనగప్రవేశధురీణుల్॥(క)సిరిశైలంబుననియతిన్।జరియించువిశిష్టపుణ్యచారిత్రులకున్।కరతలమున నిరుపాధిక। నిరుపమకైవల్యలక్ష్మి నెలకొనియుండున్॥రగడ॥శ్రీగిరివాయువు సోకిన చాలదని।శ్రీగిరిసన్నుతి చేసిన చాలునని।శ్రీగిరితీర్థశ్రేణిక గతియని।శ్రీగిరి పుణ్యవిశేషస్థితి యని। శ్రీగిరిఘనని శ్రేయసకరమని। శ్రీగిరి తాపసజనభాస్వరము।ప్రమథవల్లభోపాయన మిది యని।పరమధర్మపరిపాలన [illegible] గిరిశభక్తజనభోలన మిదియని।పరతత్త్వస్థిరధామ మనియిది [illegible] దారుణ

జన్మలతాలవిత్ర మని।బహుకర్మాంబుధిపటు పవిత్ర మని।భక్తజనులకు
హాపరసాధన మని।ముక్తికాములకు ముఖదపక్షాణ మని। అనుపమభక్తిసమ
పక్షాణ మిది యని।పరశువేదికిని భవనస్థల మని।చింతామణుల విచిత్రస్థ
లి మని।సంజీవనులకు జన్మదేశ మని। సురమునివరులకు సుఖనివేశ మని।
సకలామరులకు సన్నిధాన మని।లాలితభక్తికళావిధాన మని।తలఁచు జ
నుల సంతానకతరు వని।ప్రణుతాధ్వగులకును బారుజాత మని। సేవకత
తులకుఁ జింతామణి యని కామితార్థులకుఁ గామధేను వని। తరశో
కాంబుధి తారక మిది యని।కరణయశోధనకారణ మిది యని।రచితకలు
షకదక్షుశోషక మిది యని।మలహరుసేవకమంతనమిది యని।శివభక్తవ్ర
జచింతన మిది యని।మోహావల్లికామోచనమిదియని। బహువిధకల్మష
పావన మిది యని। భక్తావనవరభాగధేయ మని।గిరిశభక్తులకు గిరికల
శం బని।సకలాఘాంబుదచయసమీర మని। గురుతరపాతకకుజకుఠారమ
ని।అతులితశివధర్మావతార మని సకలమునీశ్వరజనవిహార మని। భావము
లో నిది భక్తిఁ దలంచిన।సజ్జనపాదపజలదము శ్రీగిరి।ఘనపురాతనగాత్రి
మణి శ్రీగిరి।సకలామరరత్నామణి శ్రీగిరి। సేవకమందరసేవధి శ్రీగిరి।శోభిత
పుణ్యయశోనిధి శ్రీగిరి। కారణజగదుపకారము శ్రీగిరి।ముఖ్యపుణ్యఫలమూ
లము శ్రీగిరి।మాహేశ్వరజనమాన్యము శ్రీగిరి। శ్రీగిరిఁ దలఁచు విశేషజ్ఞు
లకును।సప్తజన్మదోషము దొలఁగు నని।చాలను బలుకును సకలశ్రుతులు
ను।ఇది శ్రీగిరిపతిహితసన్నిధి యని।యిది పఠియించిన నిహపరసుఖమని॥
అని స్తుతియించి యిట్లనియె॥(గీ) ఎన్ని దానంబులవనిపై నెన్నఁ బడును।
నెన్ని ధర్మంబు లవనిపై నెన్నఁ బడును । అవియు వేదోక్తముగఁజే
యు నట్టి ఫలము।సంభవించును నీకథాశ్రవణమునను॥అనుచు॥ (గీ)వలిన
సంభవసుతుఁడు సనత్కుమారుఁ।ననుమతింపఁగను బరాశరాత్మజుండు।
సకలమునులను సంతోషజలధిఁదేల్చి। యుత్సవంబున వర్ణింపుచుండిరం
త॥(క)గీర్వాణశైలకార్ముక। అర్వాచీనస్వరూపయజ్ఞభవాండా।
పార్శ్వభరితహిమవ।త్పర్వతపుత్రీనిశాంగ పర్వతలింగా॥

మా లి నీ.

సుజనసురసహిజా శుద్ధలింగానుతేజా నిజకుశలసమాజా నిర్జితశ్రీతనూజా।వ్యజనభవవిభంగా వేదరంగత్తరంగా।జననిపుణగంగా పర్వతాధీశలింగా॥స్రగ్ధర॥ జంభాదిటుర్ంభజాంభోజంభముఖదివిజస్వాంతనాళీకపద్మా । శుంభత్తుర్ంభీనసేంద్రస్ఫుటకటకరసచ్ఛోభనాంఘ్రిప్రవరద్వా।గంభీరాంభోధికన్యాఘనకుచయుగళీకాంతిమద్వ్యాణగుప్తా। దంభావష్టంభమోహాతరవిభవమనస్థానకశ్రీగిరీశా॥

గద్యము॥ఇదిశ్రీమల్లికార్జునకృపాలబ్ధమేదురాష్ట్రభాషా
విశిష్ట శివయోగిగుణవర్య శేషనాధార్య ప్రణీ
తంబయిన శ్రీపర్వతపురాణంబునందుఁ
సర్వంబును షష్ఠమాశ్వాసము
సంపూర్ణము.
శ్రీభ్రమరాంబా మల్లేశ్వరార్పణ మస్తు.